ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

23-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 236 పేజీలు: 12 వెల: 6.50



'గిన్నిస్'లోకి చిరంజీవి

ప్రదానం చేసిన గిన్నిస్ ప్రతినిధులు, బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్

2లో



## శ్రీలంక కొత్త అధ్యక్షునిగా అనూర కుమార దిసనాయకే

### మార్క్సిస్టునేతకే మొగ్గుచూపించిన లంకేయులు

**కొలంబో, సెప్టెంబరు 22:** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠకు తెరపడింది. దేశ తొమ్మిదో అధ్యక్షుడుగా ఎన్పీపీనేత మార్క్సిస్టునేత అనురకుమార దిస్సనాయకే విజయం సాధించారు. తొలివిడత ఓటింగ్‌లో విజయానికిఅవసరమైన 50శాతానికి పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాలేదు. దీనితో గెలుపును నిర్ధారించే రెండోరౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఈ లెక్కింపులో మార్క్సిస్టునేత అనురకుమార దిస్సనాయకే తొలినుంచీ ఆధిక్యంలోకి రావడంతో చివరకు ఆయనే విజేతగా నిలిచారు.దిస్సనాయకేకు 56శాతం ఓట్లురాగా ఆయన ప్రత్యర్థులు సాజిత్‌ప్రేమదాస, ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేలకు 19శాతం చొప్పున ఓట్లు వచ్చాయి. రెండో విడత మొదటి రౌండ్‌లో నేషనల్ పీపుల్స్ పవర్ అభ్యర్థి అనుర కుమార దిస్సనాయకే ఏకంగా 39.52శాతం ఓట్లుసాధించారు. విపక్షనేత సాజిత్‌ప్రేమదాస 34.28శాతం ఓట్లతో రెండోస్థానంలో ఉన్నారు. దిస్సనాయకే, ప్రేమదాసలు అత్యధికశాతం ఓట్లను సాధించినట్లు ఎన్నికల కమిషన్ ఛైర్మన్ ఆర్ ఎంఎల్ రత్నాయకే తెలిపారు. అయినా కూడా విజయానికి అవసరమైన 50శాతానికిపైగా ఓట్లను ఎవరూసాధించలేదని అన్నారు. అందుకే రెండోప్రాధాన్య ఓట్లను లెక్కించి ఇద్దరు అభ్యర్థుల ఓట్లకు జోడించి అత్యధిక మెజార్టీ వచ్చినవారిని విజేతగా ప్రకటిస్తామన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా ఓటర్లు ప్రాధాన్యక్రమంలో ముగ్గురు అభ్యర్థులకు ఓటువేసారు. తొలి ప్రాధాన్య ఓట్లలో 50శాతానికి పైగా ఓట్లు సాధించినవారు విజేతగా నిలుస్తారు. గెలుపుకోసం అవసరమైన 50శాతం ఓట్లు ఎవరికీ రాకుంటే రెండుమూడోప్రాధాన్యత ఓట్లను లెక్కించడం ద్వారా విజేతను నిర్ణయిస్తారు. శ్రీలంక ఎన్నికల్లో రెండో ప్రాధాన్యతా ఓట్లు లెక్కించేపరిణామాలు ఎప్పుడూ రాలేదు.

తిరుమల కల్తీ నెయ్యి

# ఎవరినీ వదలం

### స్వార్థ రాజకీయాలకు దేవుడిని వాడుకుంటారా?

### దోషులపై కఠిన చర్యలు తప్పవు: సిఎం చంద్రబాబు

### లడ్డూ కల్తీపై సిఎంకు ప్రాథమిక నివేదిక అందించిన టిటిడి ఇఒ శ్యామలరావు

### సంప్రోక్షణకు మరిన్ని సంప్రదింపులు అవసరం!



ఆదివారం టిటిడి ఇఒ శ్యామలరావు,అధికారులతో సిఎం చంద్రబాబు సమావేశం

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారాన్ని వేంకటేశ్వరస్వామి వారే తనతో ప్రజలకు చెప్పించారని ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.దేవుడిని కుడా స్వార్థ ,ధన,రాజకీయాలకు వాడుకోవాలనే దిశలో జగన్ ఆలోచించడం సిగ్గుచేటు అన్నారు.తిరుమల ప్రసాదంపై టిటిడి కార్యనిర్వాహణాధికారి,ఇతర అధికారులు ఇతరులతో తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం చంద్రబాబు సమీక్షించారు. లడ్డూ తయారీలో కల్తీపదార్థాల వాడకంపై ఈవో శ్యామల రావు చంద్రబాబుకు ప్రాథమికనివేదిక అందించారు. నెయ్యిలో కల్తీని గుర్తించినట్లు తెలిపారు. ఆలయ సంప్రోక్షణపై వచ్చిన పలుసూచనలను ఇఒ ముఖ్య మంత్రికి వివరించారు. నెయ్యి కల్తీపై మరింత లోతైన విచారణ జరగాల్సి ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఈ తప్పు చేసినవారు చరిత్రహీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తామని హెచ్చరించారు.

ప్రపంచవ్యాప్తంగా హిందువుల గుండె మండిపోతోందని ఇంత పెద్ద అపచారం జరిగిన నేపథ్యంలో సంప్రోక్షణగురించి జీయర్లు, కంచి పీఠాధిపతులు, ఇతర ధర్మాచార్యులు, పండితులతో మాట్లాడతామనివెల్లడించారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో రాముడి విగ్రహం తల తీసేసినా, ఆలయాలపై దాడిచేసిన పట్టించుకునే దిక్కు లేదని మండిపడ్డారు. జగన్ తప్పులు, పాపాలు చేసి మళ్లీ సిగ్గ లేకుండా బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. ఏం చేసినా జరిగిపోతుందని జగన్ అనుకుంటే కుదరదని హెచ్చరించారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతను పరీక్షిస్తామని, సంప్రోక్షణలు నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల శ్రీవారి ప్రసాదంలో వాడే నెయ్యి నాణ్యతపై ఎన్‌డిడిబి నివేదిక ఇస్తే దాని గురించి సమాధానం చెప్పకుండా బుకాయిస్తున్నారు. నాణ్యమైన ఆవు నెయ్యి వీళ్లకు రూ320 కి ఎవరిస్తారు? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలోనూ రివర్స్ టెండర్లా? పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రం విషయంలో తీసుకునే నిర్ణయాల్లో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా! తప్పుచేసింది కాకా డైవర్షన్ పాలిటిక్స్ అనిమాట్లాడతారా? అసలు తిరుమలలో ల్యాబ్ లేకుండా పరీక్ష ఎలా చేయించారు? జగన్ వచ్చాకే తిరుమలలో భక్తి, భయం రెండూ పోయాయి. అని మండిపడ్డారు. ప్రభుత్వం మారగానే ప్రక్షాళన చేయాలని టిటిడి కొత్త ఇఒకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకుంటున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలువురు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో >>2



అమెరికాలోని విల్మింగ్టన్‌లో 'క్వాడ్' శిఖరాగ్ర సదస్సు సందర్భంగా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్, జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదా

# చైనా దూకుడుకు కళ్లెం వేయాలి

### 'క్వాడ్' సదస్సులో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ

### బంగ్లాదేశ్, ఉక్రెయిన్ పరిస్థితులపై ఆందోళన

### గర్భాశయ కేన్సర్ నిర్మూలనకు ఉమ్మడిపోరు

**న్యూయార్క్, సెప్టెంబరు 22:** నాలుగుదేశాల కూటమి 'క్వాడ్' సమావేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కీలక వ్యాఖ్యలుచేసారు. చైనా దూకుడుగా ప్రవర్తిస్తూనే ఉందని, ఇలా దూకుడు చూపిస్తూ ఇండోపసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక, సాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాల్లో చైనా మనందరినీ పరీక్షిస్తోందని, అయితే ఈసందర్భంలో దేశాలమధ్య పోటీకి దౌత్యం అవసరమని మేం నమ్ముతున్నామని జోబైడెన్‌అన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సైతం ఆదేశ ప్రయో >>2

# శివయ్యకు వాసనలేని నెయ్యి!

- ముక్కంటి ఎదుటనే కంట్రాక్టర్ల మాయాజాలం
- పొగచూరుతున్న స్వామి, అమ్మవార్ల గర్భగుడులు
- అధికారుల చేతివాటం.. పాలకుల ఉదాశీనత
- శ్రీకాళహస్తిలోనూ తిరుమల తరహా కల్తీ!



**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సరఫరా చేస్తున్న ప్రసాదం తయారి,స్వామి అమ్మవార్లుతోపాటు పరివారదేవతలకు వెలిగిస్తున్న 'నెయ్యిలో నాణ్యత శాతం ఎంత? కాంట్రాక్టర్లు మాయాజాలంతో శివయ్యకు శఠగోపం వేస్తుండగా కాంట్రాక్టర్లకు పూర్తి స్థాయిలో అధికారులు సహకరిస్తున్నారు. పాలకుల ఉదాసీనతలో ఆంతర్యమేమిటనేది చర్చనీయాంశంగా మారింది. ఆలయంలో అటెండర్ నుంచి అధికారి వరకు కనీసం పది శాతం మామూళ్లు అందించాలన్నది జగమెరిగిన సత్యం. గతంలో టిటిడి లడ్డుల తయారికి వాడుతున్న నెయ్యి అంశం వివాదాస్పదంగా మారింది. కల్తీ నెయ్యి అంటూ విచారణకు ఉద్యమాలు సాగుతున్నాయి.

అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించుటకు ల్యాబ్ లేదు.ఏటా రూ.200కోట్ల ఆదాయాలు వస్తున్న ఆలయానికి విధివిధానాలు లేవు. సరకుల కొనుగోళ్లకు సంబంధించి పర్యవేక్షణ లేదు. టెండర్లు వేసుకున్నామా? సర్దుకున్నామా? అనే దిశగానే సాగుతుంది. సరకులు వచ్చినపుడు టెండర్లో ఏం పొందుపరచారు? ఏం సరకులు వస్తున్నాయి? నాణ్యత ఏమిటి? అనేది పరిశీలించడానికి విజిలెన్స్ విభాగం లేదు.

**శ్రీకాళహస్తి సరకుల్లో నాణ్యత ప్రశ్నార్థకం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సేవలు, పూజలు, అభిషేకాలు, ప్రసాదాలు, నిత్యాన్నదాన పథకానికి వాడే సరకులను టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. అయితే టెండర్లలో కాంట్రాక్టర్లు పది సంవత్సరాల క్రితమే తమ పలుకుబడిని ఉపయోగించి నిబంధనల ముసుగులో కొందరికే అర్హత సాధించుకోగా వారు సరఫరా చేసే సరకుల్లో తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారు. శ్రీకాళహస్తికి సరకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ టెండర్ షేడ్యూల్‌లో మూడురకాల నేతిని పొందు >>2



ప్రమాదంలో దెబ్బతిన్న లారీ

## కారు, లారీ ఢీ: నలుగురు మృతి

### పుట్టినరోజునే మృత్యు ఒడిలోకి

### బుక్కరాయసముద్రంవద్ద దుర్ఘటన

**బుక్కరాయసముద్రం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** నలుగురు స్నేహితులు కులాలు వేరైయినా,మతాలు వేరైయినా స్నేహం అనే మూడు అక్షరాలతో అంతా కలసిమెలసి జీవిస్తున్నారు. మృత్యువు పుట్టినరోజు రూపంలో వచ్చి నలుగురు స్నేహితులను ఒకేసారి కబళించింది. ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు అములుకున్నాయి....వివరాల్లోకి వెళితే అనంతపురం నగరంలోని స్టాలిన్‌నగర్, ఏఎస్‌నగర్‌కు చెందిన ఓబులసెట్టి పవన్(24), దాసరి శ్రీనివాసులు(24), చాకలి పవన్ కుమార్ (22), షేక్ ముస్తాక్(20) మిత్రులు. వీరిలో ముస్తాక్ పుట్టినరోజు కావడంతో మిత్రులంతా అనంతపురంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంతా కలిశారు.అక్కడ >>2

# తప్పు చేసిన వారిని జగన్ సమర్థిస్తారా?

### తిరుమల లడ్డూ కల్తీకి నిరసనగా ప్రాయశ్చిత్త దీక్ష ఆరంభించిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ పాలనలో ఆలయాలు ధ్వంసమయ్యాయని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. హిందు భక్తుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందన్నారు.ఉద్దేశపూర్వకంగానే కొందరు నేతలు మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసారన్నారు.అటువంటి వారిని క్షమించవద్దన్నారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనను నిరసిస్తూ ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష ప్రారంభించారు. 11 రోజుల పాటు ఆయన దీక్ష కొనసాగించనున్నారు. అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. దీక్ష చేపట్టి అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.

గత ప్రభుత్వంలో రథాలు తగులబెట్టారని ఆలయాలను అపవిత్రం చేశారని విమర్శించారు. రాముడి విగ్రహంలో తలతొలగిస్తే ఆనాడు పోరాడామన్నారు. ఏమతమైనా మనోభావాలు దెబ్బతినకూడదన్నరు. ప్రసాదాల కల్తీ నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామని పవన్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా జగన్ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 నుంచి సంస్కరణల పేరుతో వైఎస్సార్సీ చాలామార్పులు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో స్వామివారి పూజా విధానాలను మార్చేశారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో >>2



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్





ఆదివారం హైదరాబాద్‌లో ప్రముఖ నటుడు చిరంజీవికి గిన్నిస్ అవార్డు ప్రదానం చేస్తున్న గిన్నెస్ ప్రతినిధి, బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్

# 'గిన్నెస్'లోకి చిరంజీవి

### అవార్డును ప్రదానం చేసిన బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్

### డాన్స్‌పై ఉన్న అమితాసక్తే గిన్నిస్ రికార్డు తీసుకొచ్చింది: చిరంజీవి

### అభినందించిన 2 రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** 156 చిత్రాలు... 537 పాటలు... 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను వినోదంతో అలరించిన ప్రముఖ నటుడు చిరంజీవి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు,బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్ అవార్డును ఆదివారం సాయంత్రం ఓ ఫంక్షన్‌లో ఆయనకు ప్రదానం చేశారు. తన డాన్స్ ప్రస్థానాన్ని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. గిన్నిస్ బుక్ రికార్డు నేను ఊహించనిది, దానికి కారకులైన నా దర్శక, నిర్మాతలు, అభిమానులకు ధన్యవాదాలు. డ్యాన్స్ పైఉన్న ఆసక్తే నాకు ఈఅవార్డు అందించిందనిపిస్తోంది. అప్పట్లో నాకు నటనపై కంటే డ్యాన్స్ పైనే ఇష్టం ఎక్కువ ఉండేది. రేడియోలో పాటలు వింటూ డ్యాన్స్ చేస్తూ అందరినీ అలరించే వాడిని, తొలి సినిమా రోజుల్లో... సావిత్రి, నరసింహారాజు, రోజా రమణి లాంటి వారు నన్ను ప్రోత్సహించే వారు. ఓసారి డ్యాన్స్ చేస్తుండగా కాలు జారి కిందపడిపోయాను. వారంతాఅయ్యో అంటుంటే నేను సమయ స్ఫూర్తితో దాన్ని నాగిని డ్యాన్స్‌గా మార్చేశా.. ఎప్పుడూ రాని ప్రశంసలువచ్చాయి' అని పేర్కొన్నారు. అది చూసిన ఓ కో డైరెక్టర్,దర్శకుడు క్రాంతి కుమార్‌కు 'ప్రాణం ఖరీదు' సినిమా సమయంలో నా డ్యాన్స్ గురించి చెప్పారు. దీంతో ఆ చిత్రంలో నాకోసం ప్రత్యేకంగా డ్యూయెట్ క్రియేట్ చేశారు. నా డాన్స్‌కోసం ప్రేక్షకులు థియేటర్లకు వస్తున్నా రంటూ అప్పటి దర్శక,నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్ లింగమూర్తి నన్ను రికమెండ్ చేసేవారు. నన్ను ఎంపిక చేసుకున్న దర్శక నిర్మాతలు,సంగీత దర్శకులు, కొరియోగ్రాఫర్లు నాసాంగ్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారనితెలిపారు. పాటలసంఖ్య విషయంలో నిర్మాత అశ్వనీ దత్‌తో నావెప్పుడూ గొడవే... ఆరు పాటలు దాల్సిందే అనేవారు. అంతే... పాటలను బలవంతంగా పెట్టేవారు. కానీ, అవే నావిజయంలో కీలకపాత్ర పోషించాయన్నారు. అమీర్‌ఖాన్ మాట్లాడుతూ చిరంజీవి నేను పెద్ద అభిమానిని. ఈ వేడుకకు రావాలని నన్ను పిలిచినప్పుడు... విజ్ఞప్తి చేయడమెందుకు ఆర్డర్ వేయండి అని అన్నాను. ప్రతి పాటను ఆస్వాదించి,డ్యాన్స్ చేస్తుంటారాయన అని కొనియాడారు. కార్యక్రమంలో చిరంజీవితో సినిమాలు రూపొందించినదర్శకులు రాఘవేంద్ర రావు, బి.గోపాల్, కోదండరామిరెడ్డి, గుణశేఖర్, బాబీ,నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, సురేష్‌బాబు, జెమిని కిరణ్, మైత్రి రవిశంకర్, తమ్మారెడ్డి భరద్వాజ, కెఎస్ రామారావు తదిత రులు పాల్గొన్నారు.

**తెలుగువారికి గర్వకారణం : చంద్రబాబు**

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న చిరంజీవికి ఏపి సిఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమకు చిరంజీవి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ పురస్కారం ఆయనకు దక్కడం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు.

**తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు**

అవార్డు అందుకున్న ప్రముఖ సినీనటుడు చిరంజీవికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. చిరంజీవికి గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కడం తెలుగు వారు గర్వించదగ్గ విషయమన్నారు.

# ఎవరినీ వదలం

>> పెట్టారు. ప్రసాదాల ముడిసరకు కొనుగోలు కోసం కొత్త టెండర్లు పిలిచారు అని చంద్రబాబు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితిలో భక్తుల మనోభావాల్ని కాపాడాలి. దేవాలయం మీద గౌరవం పెంచాలి. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలి. అదే మా ముందున్న లక్ష్యం, ఇందుకోసం ఏం చేయాలి, ఎలా చేయాలి అనేది ఆలోచిస్తున్నా అని చంద్రబాబు తెలిపారు. గతంలో తిరుమల లడ్డూ ఇంట్లో ఉంటే పరిమళం ఘుమఘుమలాడేది. శ్రీవారి లడ్డూ తయారు చేయాలని ఎందరో ప్రయత్నించారు. కానీ ఎవరి వల్లా కాలేదు. తిరుమల లడ్డూ, వడ, పొంగల్ ఇలా దేన్నీ రెప్లికేట్ చేయలేకపోయారు. ఆ రుచి, అందుకోసం వాడే పదార్థాలు వేరు. ఇటీవల నేను అయోధ్య వెళ్లాను. అక్కడ వేంకటేశ్వరస్వామి దేవాలయం కట్టారు. వాళ్ళు తిరుమల తరహా లడ్డూ ప్రసాదం తయారుచేయడానికి ఇక్కడి నుంచి మనుషుల్ని తీసుకెళ్లినా చేయలేకపోయారు. అంతటి విశిష్టత ఉన్న తిరుమల లడ్డూ నాణ్యతను గత ప్రభుత్వంలో దెబ్బతీశారు. మరిన్ని సంప్రదింపులు జరిగాక సంప్రోక్షణ చేస్తామని చంద్రబాబు సూచించారు. అలాగే ఏ మతానికి చెందిన ప్రార్థనా మందిరాల్లోనైనా కచ్చితంగా అదే మతానికి చెందిన సిబ్బంది ఉండేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. తిరుమల సెట్‌ను ఇంట్లో వేయించుకొన్న జగన్‌ను ఏమనాలి? ఆయనసతీమణి గుడికి రారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో సతీసమేతంగా ఎప్పుడైనా శ్రీవారి శేషవస్త్రాలు సమర్పించారా? తిరుమలలో అసలు వీళ్లు ఏ సంప్రదాయాలు పాటించారు? సుబ్బారెడ్డి వందసార్లు మాల వేసుకొని ఆయన భార్య బైబిల్ పట్టుకు తిరుగుతున్నారు? ఆయనకు జగన్ సర్టిఫికెటా? అని చంద్రబాబు మండిపడ్డారు. నేనే వెంకటేశ్వరస్వామి భక్తుడ్ని. ఆయన్ను తలుచుకొనే ఏ పనైనా చేస్తాను. చిన్నప్పుడు కాలినడకన వెళ్లి ఒక పొద్దు ఉండేవాళ్లం. నా చిన్నప్పుడు మా ఇంటి నుంచి తిరుమల కనిపించేది. అలాంటి ఆలయం విషయంలో నేను తప్పు మాట్లాడను. మనం నిమిత్తమాత్రులం. ఆ ఏడుకొండలవాడే నాతో వాస్తవాలు చెప్పించారని అనుకుంటున్నా అని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏడుకొండలు కాదు రెండు కొండలు అన్నప్పుడు దాన్ని వ్యతిరేకించి పోరాడానని గుర్తుచేశారు. తిరుమల పవిత్రత కాపాడతామన్నారు. ఈ ప్రాంతంలో దుర్మార్గులు, అరాచకాలను అడ్డుకుంటామన్నారు.

# కళ్లెం వేయాలి

>> జనాలను దూకుడుగా కొనసాగించేందుకు ఇతర దేశాలతో దౌత్యపరమైన విధానాలు అమలు చేయాలని యోచిస్తున్నారని విన్నానని, ముఖ్యంగా చైనాలో దేశీయ ఆర్థిక సవాళ్లపై జిన్‌పింగ్ దృష్టిసారించారని, చైనాలో అల్లకల్లోలం తగ్గించేందుకు దృష్టిసారించినట్లు తెలుస్తోందని అన్నారు. దక్షిణచైనా సముద్రం, తూర్పు చైనా సముద్రంలోనైనా ఆధిపత్యం ప్రదర్శించేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మొత్తం దక్షిణచైనా సముద్రంపై తమదే సార్వభౌమాధికారం అని చైనా వాదిస్తున్న సంగతి తెలిసిందే. చైనా వైఖరిపై వియత్నాం, మలేసియా, బ్రూనై, ఫిలిప్పీన్స్ ఇతర ఆగ్నేయాసియా దేశాలు తీవ్రంగావ్యతిరేకిస్తున్నాయి. క్వాడ్ సదస్సులో క్యాన్సర్ మూన్‌షాట్‌పైఒప్పందం కుదిరిందని చారు. కేన్సర్‌పై పోరాటానికి ప్రపంచ నేతలంతా మద్దతు తెలిపారు. ప్రధానిమోదీ మాట్లాడుతూ గర్భాశయ కేన్సర్‌పై పోరాడేందుకు భారత్ అమలు చేసిన కార్యక్రమాలు వివరించారు. ఈ కేన్సర్‌కు సొంతంగా వ్యాక్సిన్‌ను తయారుచేసిందని, దీని సాయంతో దీనికోసం కొత్తచికిత్స ప్రోటోకాల్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని అన్నారు. కేన్సర్ సంరక్షణలో నివారణకు సహకారం అవసరమని, కేన్సర్ భారాన్ని తగ్గించేందుకు స్క్రీనింగ్, రోగనిర్ధారణ, చికిత్సకు సమగ్ర విధానం అవసరం అవుతుందని, ఈప్రోగ్రాం మీను భారత దేశంలో భారీ స్థాయిలో అమలు చేయటంటుందోంది. భారత్‌ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్యబీమాపథకం అమలుచేస్తోందన్నారు. ఆయుష్మాన్‌భారత్‌లో ఆరోగ్య కేంద్రాలను అందించేందుకు వీలుగా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేసామన్నారు. శ్వేతసౌధం హోదాతో కేన్సర్ ప్రయాణంలో పురోగతి ఉద్యమాన్ని ఉపయోగించుకున్నారు. వన్ ఎర్త్ వన్ హెల్త్ స్ఫూర్తితో క్వాడ్‌మూన్ షాట్ ఇనిషియేటివ్‌కింద నమూనా కిట్లు వ్యాక్సిన్ల కోసం 7.5 మిలియన్ డాలర్లు మోదీ ప్రకటించారు. దీనితోపాటు ఇండో పసిఫిక్ దేశాలకు గావి, క్వాడ్ కార్యక్రమంకింద భారత్‌నుంచి 40 మిలియన్ డోసులుఅందిస్తున్నట్లు తెలిపారు. క్వాడ్‌పని చేస్తోంది కేవలం దేశాలకోసం కాదని, ప్రజల సంక్షేమం కోసమన్నారు. రేడియోథెరపీ చికిత్స, సామర్థ్యం పెంపొందించడంలోకూడా భారత్ సహకరిస్తుందని ప్రధాని అన్నారు. అమెరికా ఇప్పటికే చర్యలుప్రారంభించిందని, 95 కంటే ఎక్కువ కొత్త విధానాలు ప్రకటించినట్లు బైడెన్ చెప్పారు.

# జగన్ సమర్థిస్తారా?

>>రూ.10 వేలు వసూలు చేశారు. దీనికి బిల్లు మాత్రం రూ.500కే ఇచ్చారు. రాజకీయ లబ్ధి కోసమే వైఎస్సార్సీ నాయకులు విమర్శిస్తున్నారు.

తిరుమల శ్రీవారిలడ్డూను మహాప్రసాదంగా భావిస్తాం. మహా ప్రసాదాన్ని కూడా కల్తీ చేస్తారా? ఆవేదన కలుగుతోంది. ఈ స్థాయిలో కల్తీ జరుగుతోందని ఊహించలేదు. ఇదంతాజరుగుతుంటే సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఏం చేశారు? తప్పులు చేసినవారిని జగన్ ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్షపడాల్సిందే. ఏ మతంపై దాడి జరిగినా ఇలాగేస్పందిస్తాం. పరస్పర విశ్వాసాలను గౌరవించుకోవడం చాలా అవసరం. క్యాబినెట్ భేటీ, అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాలి అని పవన్ కల్యాణ్ అన్నారు.



ఆదివారం డి. సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన టిటిడి ఇఒ శ్యామలరావు

# డి.సిఎం పవన్ కల్యాణ్‌తో టిటిడి ఇఒ శ్యామలరావు భేటీ

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో ఈ రోజు మధ్యాహ్నం క్యాంపుకార్యాలయంలో సమావేశమైన టిటిడి ఇఒ జె.శ్యామలరావు, గత పాలక మండలి హయాంలో తిరుమల పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన అంశంపై వివరాలు తెలియజేశారు.మత విశ్వాసాలను దెబ్బతీసే రీతిలో తిరుమల, తిరుపతి దేవస్థానంలో జరిగిన అక్రమాలు,అనుచిత వ్యవహారాలను సహించవద్దన్నారు.లడ్డూ కల్తీ వ్యవహారాలను బాధ్యులెవ్వరైనా వదిలిపెట్టవద్దన్నారు. ఈ భేటీకి ముందు ఉప ముఖ్యమంత్రిని టిటిడి ఇఒ శ్యామలరావు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

# శ్రీవారి ఆలయంలో నేడు శాంతి యాగం

### పవిత్రోత్సవాలతో ఇప్పటికే తొలగిన దోషాలు: ఇఒ శ్యామలరావు

**తిరుమల,సెప్టెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల నెయ్యి జంతువుల కొవ్వు నూనెతో కల్తీ అయ్యిందని భక్తుల్లో ఆందోళన, అపోహలు నెలకొన్నాయని, అవి తొలగిపోయేలా ఆగమశాస్త్రంమేరకు సోమవారం ఉదయం ఒకరోజుమహాశాంతి యాగం ఆలయంలో నిర్వహిస్తున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఈ యాగం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆలయంలోపల బంగారుబావి పక్కనున్న యాగ శాలలో యాగాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యాగం చేయాలని ఆగమసలహామండలి నిర్ణయించిందన్నారు. ఆదివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసంలో కలసిన టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి రాత్రి తిరుపతికి చేరుకుని పద్మావతివిశ్రాంతి గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు,సూచనలు, తిరుమల ఆలయ పవిత్రత, భక్తులకు మెరుగైన సదుపాయాలు అంశాలపై, లడ్డూనెయ్యికల్తీ తదుపరి చర్యలపై ఇఒ వెల్లడించారు. నేడు ఉదయం యాగంలో 8మంది అర్చకులు ,ముగ్గురు ఆగమసలహాదారులు పాల్గొంటున్నారన్నారు.

ఇప్పటికే ఆలయంలో ఆగస్టు 15నుండి 17వతేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించామని, ఈ ఉత్సవాలతో ఆలయంలో దోషాలు తొలగిపోయాయన్నారు. శ్రీవారి ఆలయంలోని క్రిష్ణస్వామికి కూడా పవిత్రసమర్పణ చేశామన్నారు. పవిత్రోత్సవాలవల్ల దోషంకూడా తొలగిపోయిందన్నారు. అయితే భక్తుల్లో అపోహాలు ఉండటంతో ఆగమసలహాదారులతో చర్చించామని, ఒకరోజు యాగం నిర్వహించాలని నిర్ణయించుకున్నామన్నారు. శ్రీవారి ఆలయంలోపల బంగారుబావి పక్కనున్న యాగశాలలో హోమం నిర్వహిస్తున్నట్లు ఇఒ తెలిపారు. ఆలయంలోని అన్ని ప్రాంతాల్లో పంచగవ్యప్రోక్షణ చేస్తామన్నారు. ప్రస్తుతం లడ్డూకోసం వినియోగిస్తున్న నెయ్యిని ఎప్పటికప్పుడు ఎన్‌ఏబిఎల్ ల్యాబ్‌కు పంపి పరీక్షిస్తున్నామన్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న నెయ్యి నాణ్యమైనదని ఎన్‌డిడిబి ల్యాబ్ రిపోర్టు ఇచ్చిందన్నారు. మూడునెలలకు ముందు 18 మందితో సెన్సరీ ప్యానల్ ఏర్పాటుచేశామని వారుకూడా మూడునెలల నుండి వాడుతున్న నెయ్యి నాణ్యమైనదని నిర్ధారించారన్నారు. ఇదిలా ఉండగా నెయ్యి కల్తీపై ఐటి అధికారితో సిట్ ఏర్పాటుచేస్తామని సిఎం తెలిపారన్నారు. భక్తులకు ప్రస్తుతం రుచికరంగా, నాణ్యత లడ్డూలను అందిస్తున్నామని ఇఒ తెలిపారు.

# నేడు కోర్టుకు విద్యాసాగర్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** ముంబయి సినీనటి కాదంబరి జత్వాని కేసులో కీలక నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను ఆదివారం పోలీసులు డ్రెహాడూన్‌నుండి విజయవాడకు తీసుకువచ్చినట్లు సమాచారం. ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి తనను,తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసారని జత్వాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కుక్కల విద్యాసాగర్ తదితరులపై ఛీటింగ్, ఫోర్జరీ, కుట్ర, అసభ్య ప్రవర్తన తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసిన విషయం విదితమే.కుక్కల విద్యాసాగర్ అరెస్ట్ కాబడిన నేపథ్యంలో లోతుగా విచారించాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు రావడంతో ఆ దిశగా పోలీసులు విచారణలో నిమగ్నమయినట్లు తెలియవచ్చింది. అనంతరం ఈయనను సోమవారం విజయవాడ కోర్టులో హాజరుపర్చనున్నారు.

# శివయ్యకు వాసనలేని నెయ్యి!

>> పరిచారు. అందులో ఓ ప్రైవేటు కంపెనీకి సంబంధించిన నేతిని కిలో రూ.573లకు సరఫరా చేస్తామంటూ పొందుపరచారు. ఈ మేరకు దేవస్థానం ఆమోదించింది. సుమారు 15 సంవత్సరాలుగా ఒకే కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్సీ నేతతో కాంట్రాక్టర్ చేతులు కలిపి తన ఇష్టారాజ్యంగా సరఫరా చేసారు. ప్రస్తుతం అధికారపార్టీ నాయకులతో ఆ కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చర్చ జరుగుతుంది.

**లోపభూయిష్ట టెండర్లు: అనుభవం లేని అధికారులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సరకులను సరఫరా చేసే కాంట్రాక్టర్ సమర్పించే టెండర్లు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. అయితే ఇక్కడ అనుభవం లేని అధికారులు 'కాంట్రాక్టర్ నజరానాలకు' జీహుజూర్ అంటూ ఆమోదం తెలపటం దేవాదాయశాఖ నుంచి అనుమతి పొందుతున్నారు. దేవాదాయశాఖ కార్యాలయంలో ముందుగానే కాంట్రాక్టర్ వారికి సమర్పించాల్సిన ముడుపులు చెల్లిస్తుంటారు కాబట్టి వీరి ఫైళ్లు వెనక్కురావు. అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు నేతిని సరఫరా చేయటానికి కాంట్రాక్టర్ పొందుపరచిన నేతి కంపెనీలు ఎక్కడ ఉన్నాయి? అనే పరిశీలన చేయటం లేదు. టెండర్లో మూడు కంపెనీల పేర్లను పొందుపరచగా కాంట్రాక్టర్ ఒకేరకం కంపెనీ సరకులను అందిస్తున్నారు.శ్రీకాళహస్తి దేవస్థానంకు నెయ్యిని సరఫరా చేస్తున్న కంపెనీ ప్రధాన శాఖ ఉత్తర భారత దేశంలో ఉన్నట్లు సమాచారం ఈ పేరుతో ఆంధ్ర ప్రదేశ్‌లోనూ, తెలంగాణలో కొందరు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్న కంపెనీశ్రీకాళహస్తీశ్వరాలయానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో నెల్లూరుజిల్లా పెళ్లకూరు మండలంలోని పునబాక గ్రామంలో ఉంది.ఈ కంపెనీలేబుల్‌తో సరఫరా చేస్తున్న కంపెనీకి ఫ్యాబ్ లేదు. బ్యాచ్ నెంబర్, కోడ్ నెంబర్ లేదు. ఇన్సు రెన్సు కోడ్ లేదు.ఇలాంటి కంపెనీ నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారులు గుడ్డిగా కొనుగోలు చేస్తున్నారు.

**నాణ్యత లేని నెయ్యి అని గగ్గోలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కంట్రాక్టర్ అందిస్తున్న నెయ్యి నాసిరకం అని స్వామి అమ్మవార్ల గర్భగుడిలో దీపాలు వెలిగిస్తున్న పూజారులు కూడా పొగ వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఆముదం,మంచినూనెను వినియోగిస్తుంటే గర్భగుడులు మసిబారిపోతున్నాయని నేతి దీపాలనే ఉపయోగించటానికి నిర్ణయించారు. ఒక నెలకు కనీసం 500 డబ్బాలు (ఏడు టన్నుల) నెయ్యిని వాడుతున్నారు. ఉత్సవాల సమయంలో మరో వంద డబ్బాలు అదనంగా వాడతారు. ప్రస్తుతం టిటిడి కర్నాటకకు సంబంధించిన నందిని నెయ్యిని కిలో రూ.475లకు కొనుగోలు చేయనున్నట్లు సమాచారం.అయితే కర్నాటక భక్తులు శ్రీకాళహస్తికి అత్యధికంగా వస్తున్నారు.వారితో ఎందుకు కాంటాక్టు కావటం లేదనేది చర్చనీయాంశంగా మారింది.వందలకు వందల డబ్బాల నేతిని శివయ్య సన్నిధిలో వాడుతున్నారు.కానీ ఆ నేతిలో వాసన ఉండదు. కారణం నెయ్యిలో డాల్డా కల్తి ఉండాలి! లేదా మైదా కల్తి ఉండాలని పరిశీలకు చెబుతున్నారు. నెయ్యిలో తేమ శాతం అధికంగా ఉండటంతో కరగటం లేదనే ఆరోపణలున్నాయి. దానికి కారణం పౌడర్ మిక్స్ చేస్తారని చర్చించుకుంటున్నారు. నేడు శ్రీకాళహస్తి కొనుగోలు చేస్తున్న కంపెనీ టిటిడికి కూడా టెండర్లు 8 సార్లు దాఖలు చేయగా వారు తిరస్కరించినట్లు సమాచారం.మరి శ్రీకాళహస్తి దేవస్థానం ఎలా తీసుకుంటుందనేది చర్చనీయాంశం. ఇందులో కాంట్రాక్టర్ల మాయాజాలం ఏమిటి? అధికారుల వాటా ఎంత? అనేది శివయ్యకే ఎరుక.కాంట్రాక్టర్ పొందుపరచిన రేటును చెల్లిస్తూ ఎందుకు నాసిరకం ఎలాంటి సమాచారం లేని నేతిని కొనుగోలు చేస్తున్నారు? అనేది సవాలక్ష ప్రశ్నలు.మరి ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు? శివయ్యా! నీ భక్తులను నీవే కాపాడుకో!!

# నలుగురు మృతి

>> ఓ రెస్టారెంట్లో బర్త్‌డే పార్టీ చేసుకొని భోజనం చేశారు. అర్ధరాత్రి సమయంలో మరో స్నేహితుడు ఇన్నోవా కారు తీసుకొని పవన్ నానమ్మ గ్రామం అయిన నార్పలకు అనంతపురం నుండి బయలుదేరారు,బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రేకులకుంట గ్రామం దాటగానే నార్పల వైపు నుండి అనంతపురం వస్తున్న లారీ వేగంగా ఢీ కొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు యువకులకు బలమైయిన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు.లారీ డ్రైవరుకు రెండు కాళ్ళు విరిగాయి,మృతి చెందిన యువకుల అవయవాలు సంఘటన స్థలంలో చెల్లాచెదురుగా పడిపోయినాయి, విషయం తెలుసుకున్న బుక్కరాయసముద్రం సిఐ కరుణాకర్ సంఘటన స్థలానికి చేరుకొని యువకుల మృతదేహాలను పోస్టుమార్టరు నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి మ.1.51
రోహిణి రా.10.06
వర్జ్యం : మ.2.25-3.57,
(2) తె.3.39-5.14
దు.మ.12.33-1.21, (2)మ.2.58-3.46
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** శాస్త్ర సాంకేతిక విషయంలో ఆసక్తి చూపుతారు. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**వృషభం :** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. సమీప బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మిథునం:** సంఘంలో గౌరవంపొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** ఆరోగ్యం మెరుగు పడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం:** కాంట్రాక్టులు చేపట్టే వీలుంది. ప్రముఖులనుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**కన్య :** పారిశ్రామిక, సాంకేతిక, కళారంగాల వారికి యోగదాయకమైన కాలం.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుతుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** పనుల్లో ఆటంకాలు ఎదురైనా అధి గమిస్తారు. విద్యార్థులు, నిరుద్యోగులు యత్నాల్లో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయం అందుకొంటారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. రాజకీయ రంగాలవారికి పదవియోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 22/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 746946
2nd Prize Rs.7000/- 17406
3rd Prize Rs.3500/-
00770 01344 16669 24850 25399
26894 35826 71252 79739 90028
4th Prize Rs.200/-
0178 0870 2107 2507 3284
5569 6239 8617 9295 9366
5th Prize Rs.100/-
0808 1053 3021 3183 3290
6592 7680 7908 9440 9590
6th Prize Rs.50/-
0168 2668 3997 5214 6580 8429
0265 2779 4304 5385 6666 8443
0399 2849 4468 5468 6690 8547
0519 2899 4473 5488 6826 8578
0563 2944 4496 5638 6857 8605
0730 3339 4503 5674 6914 8762
1036 3436 4592 5772 6968 8836
1222 3510 4594 5950 7625 8956
1244 3518 4724 5962 7628 8974
1245 3534 4788 5972 7632 8978
1250 3537 4898 5981 7642 9049
1469 3540 4928 6049 7669 9145
1570 3543 5048 6078 7989 9470
1594 3600 5049 6147 7998 9794
1777 3613 5051 6196 8062 9963
2065 3981 5085 6320 8165
2068 3985 5206 6449 8344

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 135479
2nd Prize Rs.7000/- 51587
3rd Prize Rs.3500/-
02200 09776 13655 33861 42934
50949 59186 62590 64186 85592
4th Prize Rs.200/-
1162 1683 1968 2993 4513
5515 5620 6794 8970 9154
5th Prize Rs.100/-
0092 0510 0565 1382 3151
5228 7235 7556 8494 8920
6th Prize Rs.50/-
0135 1741 3915 5704 7273 9072
0201 2250 4056 5709 7491 9090
0371 2337 4073 5793 7755 9201
0464 2616 4119 5930 8025 9236
0471 2640 4438 5970 8076 9362
0508 2681 4481 6114 8151 9460
0696 2850 4488 6257 8231 9519
0747 2909 4593 6290 8293 9600
0842 3057 4828 6342 8575 9604
0942 3161 4859 6700 8663 9615
0959 3311 5055 6713 8689 9690
1219 3327 5085 6753 8772 9704
1392 3600 5122 6891 8837 9749
1455 3608 5164 6928 8840 9819
1609 3685 5421 6944 8994 9846
1665 3740 5520 6962 9055
1695 3834 5657 7272 9061

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 711264
2nd Prize Rs.7000/- 51309
3rd Prize Rs.3500/-
13325 20699 37187 43745 58413
61505 78780 87779 98528 99292
4th Prize Rs.200/-
0151 1351 2603 2613 3830
6594 7133 8925 8977 9137
5th Prize Rs.100/-
1527 2032 3554 4629 4704
5361 8015 8673 8850 9937
6th Prize Rs.50/-
0185 1726 3044 4650 6231 8573
0203 1839 3361 4760 6330 8763
0227 1846 3382 4841 6647 8915
0336 1855 3411 4939 6710 9065
0362 1955 3492 5118 6732 9116
0637 2236 3539 5171 6936 9173
0833 2248 3577 5300 6964 9237
0845 2264 3604 5687 7164 9679
0897 2381 4058 5736 7291 9686
0947 2507 4208 5754 7385 9790
1195 2546 4313 5818 7550 9793
1320 2627 4371 5846 7635 9841
1396 2645 4372 5872 7657 9860
1519 2756 4400 5884 7687 9873
1568 2761 4586 5988 7797 9876
1573 2862 4616 6158 7976
1580 2980 4631 6175 8178

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 566478
2nd Prize Rs.7000/- 74248
3rd Prize Rs.3500/-
11921 13259 22287 23753 40276
49443 55995 74903 84298 93907
4th Prize Rs.200/-
0210 1579 3433 3533 3744
5720 6692 8265 9553 9606
5th Prize Rs.100/-
0179 2670 4530 4599 5075
6564 6894 7267 7661 8850
6th Prize Rs.50/-
0079 1896 4180 5542 7263 8410
0113 1908 4208 5780 7332 8429
0191 2088 4225 5984 7377 8872
0374 2244 4247 6081 7521 8899
0495 2333 4358 6111 7616 9127
0558 2508 4374 6159 7670 9182
0724 2871 4585 6230 7805 9288
0908 2962 4617 6482 7899 9486
0970 3042 4625 6533 7970 9488
1019 3108 4631 6680 8023 9638
1208 3241 4692 6831 8033 9779
1231 3246 4758 6864 8074 9784
1374 3574 4952 6923 8177 9906
1412 3647 5025 6973 8219 9965
1418 3766 5248 7071 8263 9985
1616 3829 5345 7189 8355
1707 3984 5503 7213 8397

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 683744
2nd Prize Rs.7000/- 41181
3rd Prize Rs.3500/-
09197 15381 18249 19235 34972
43163 52176 70515 80112 95394
4th Prize Rs.200/-
1166 2948 3496 3569 5758
5975 6457 7234 7969 8561
5th Prize Rs.100/-
0389 1658 1726 1912 2052
3638 4286 6796 8365 8902
6th Prize Rs.50/-
0011 1510 3239 4592 6287 8383
0068 1517 3285 4605 6307 8501
0174 1754 3291 4681 6312 8606
0211 1824 3710 4716 6394 8648
0509 2300 3712 4872 6429 8748
0578 2334 3715 4931 6476 8968
0762 2407 4015 5123 6621 9331
0851 2433 4026 5182 6897 9425
0859 2497 4117 5315 7188 9477
0878 2512 4128 5361 7215 9600
0907 2702 4157 5586 7326 9627
1003 2881 4173 5588 7995 9688
1068 2910 4247 5613 8077 9821
1199 2923 4281 5702 8078 9826
1332 3013 4424 5785 8175 9923
1380 3046 4441 6067 8200
1405 3232 4545 6146 8317

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 269857
2nd Prize Rs.7000/- 36252
3rd Prize Rs.3500/-
10717 18413 21146 32069 39492
66274 77781 81285 86272 86868
4th Prize Rs.200/-
1665 1983 2661 4240 4254
6145 8097 9276 9349 9351
5th Prize Rs.100/-
1243 2152 2154 3608 3747
4271 4805 5152 5755 8007
6th Prize Rs.50/-
0081 1446 3125 4916 6569 8409
0086 1521 3216 4918 6585 8462
0252 1554 3361 4919 6704 8489
0286 1563 3514 5001 7079 8779
0419 1655 3626 5018 7090 8796
0498 1974 3842 5435 7147 8882
0622 2005 3945 5509 7148 8974
0635 2121 4106 5723 7181 9034
0764 2149 4308 5762 7436 9049
0815 2256 4440 5878 7544 9246
0927 2257 4501 5934 7696 9429
0966 2294 4503 5986 7761 9742
1029 2323 4521 6080 7909 9820
1088 2521 4623 6160 8032 9950
1272 2547 4769 6197 8049 9955
1280 2563 4832 6220 8093
1376 2751 4895 6565 8321

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 457533
2nd Prize Rs.7000/- 83399
3rd Prize Rs.3500/-
13288 13388 34500 49283 69207
70467 70889 81216 84054 92724
4th Prize Rs.200/-
0142 0431 3885 5022 5112
5175 7027 7755 8315 9657
5th Prize Rs.100/-
0289 0576 2775 3854 4207
5820 6707 7227 8184 8462
6th Prize Rs.50/-
0003 1907 3501 4817 6900 8596
0045 1995 3534 4922 6936 8651
0072 2275 3598 4953 6940 8924
0481 2318 3636 5048 7050 9261
0634 2370 3638 5057 7068 9267
0696 2509 3732 5097 7098 9434
0725 2579 3822 5118 7161 9549
0837 2727 3957 5254 7323 9685
1061 2897 4059 5260 7386 9702
1150 2919 4085 5406 7486 9772
1282 2928 4301 5453 7627 9826
1292 2933 4561 5541 7714 9846
1573 3237 4575 5678 7720 9904
1705 3341 4577 5873 7764 9940
1738 3365 4632 6030 8076 9950
1757 3397 4639 6359 8217
1877 3473 4760 6697 8304

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 869940
2nd Prize Rs.7000/- 82716
3rd Prize Rs.3500/-
03876 16849 47639 54243 58901
81573 82304 85586 85835 91568
4th Prize Rs.200/-
0689 1390 1543 1800 1825
4507 5841 7675 8071 9830
5th Prize Rs.100/-
0925 1589 2341 2494 4074
4209 5775 6898 9145 9316
6th Prize Rs.50/-
0006 1477 3738 5450 7556 8726
0069 1566 3835 5755 7633 8950
0119 1637 3884 5764 7772 9008
0120 1811 4019 5911 7917 9180
0232 1817 4020 6145 7985 9234
0233 2035 4024 6180 7993 9239
0450 2163 4383 6186 8121 9275
0497 2230 4407 6255 8144 9284
0516 2366 4800 6587 8461 9363
0603 2377 4801 6595 8478 9400
0742 2509 4836 6647 8502 9434
0808 2661 4954 6780 8542 9695
0838 3336 5075 6827 8554 9720
0865 3497 5141 7169 8556 9824
0953 3529 5199 7233 8600 9963
1212 3598 5297 7324 8605
1282 3608 5375 7431 8689

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 132645
2nd Prize Rs.7000/- 10495
3rd Prize Rs.3500/-
07721 19884 24480 53084 54342
56156 72958 86775 91021 92371
4th Prize Rs.200/-
0204 2292 2697 2844 2862
3171 3847 5065 5397 8351
5th Prize Rs.100/-
0286 1178 1259 1295 7111
7608 8977 9393 9613 9669
6th Prize Rs.50/-
0089 1543 3471 4844 6469 8736
0120 1589 3474 4913 6698 8807
0137 1678 3521 5334 7086 8905
0187 1710 3538 5367 7157 8964
0249 1759 3955 5411 7437 9004
0296 1918 4078 5420 7614 9030
0353 2102 4146 5794 7737 9242
0559 2109 4155 5880 7763 9319
0572 2130 4249 5981 7787 9436
0587 2217 4344 5991 7927 9524
0820 2442 4433 5994 7987 9802
0922 2611 4465 6062 8045 9827
1060 2848 4505 6218 8046 9922
1219 3036 4556 6247 8159 9935
1271 3160 4638 6280 8259 9961
1389 3237 4700 6295 8464
1534 3297 4730 6376 8695

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 475308
2nd Prize Rs.7000/- 18389
3rd Prize Rs.3500/-
10231 11979 28476 31216 55851
59640 74715 74824 80111 98334
4th Prize Rs.200/-
1314 1851 2740 2783 4848
6179 6808 6881 7168 8501
5th Prize Rs.100/-
2345 2611 2923 4064 4644
5101 6537 7740 9112 9379
6th Prize Rs.50/-
0137 1019 2877 4194 6067 7803
0201 1155 2937 4387 6092 7864
0202 1261 3027 4482 6108 7940
0290 1517 3155 4541 6151 8071
0350 1597 3177 4587 6482 8177
0468 1637 3192 4718 6544 8250
0471 1679 3313 4902 6551 8413
0592 1730 3328 5143 6618 8828
0815 1811 3331 5188 6788 8914
0821 1886 3512 5192 7052 8978
0845 1903 3620 5218 7371 9092
0854 2200 3833 5266 7452 9389
0892 2338 3918 5442 7491 9491
0929 2346 3978 5525 7530 9712
0939 2498 4034 5882 7686 9831
0952 2674 4111 5946 7713
1013 2840 4136 6049 7757

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 697933
2nd Prize Rs.7000/- 42515
3rd Prize Rs.3500/-
18288 18768 29404 31952 53229
53465 64364 64867 75630 86625
4th Prize Rs.200/-
0116 1789 2679 3349 3608
3838 4744 7015 7599 8400
5th Prize Rs.100/-
0959 1616 3366 5974 6243
7221 7693 8805 9445 9720
6th Prize Rs.50/-
0015 1651 3363 5689 7463 8596
0019 1653 3436 5902 7480 8707
0114 1794 3478 5984 7484 8920
0149 1881 3740 6224 7524 9119
0194 1889 3876 6343 7567 9152
0321 2010 4019 6428 7572 9170
0668 2015 4290 6503 7650 9205
0733 2283 4432 6904 7685 9246
0943 2368 4460 6911 7759 9558
1010 2391 4604 6995 7816 9628
1136 2506 4622 7143 7879 9684
1168 2535 4683 7146 7882 9704
1191 2617 4839 7308 7897 9783
1211 2642 5040 7316 8039 9787
1300 2747 5113 7333 8395 9959
1506 2761 5125 7364 8455
1626 3049 5656 7409 8524

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 863768
2nd Prize Rs.7000/- 85137
3rd Prize Rs.3500/-
17596 39293 41427 52497 63329
74261 74751 85528 96497 96692
4th Prize Rs.200/-
1270 1609 3821 4671 5013
5608 7109 7545 7878 9351
5th Prize Rs.100/-
0384 0908 1886 2121 6404
7050 7278 8730 9171 9517
6th Prize Rs.50/-
0066 2358 3751 5122 7023 8611
0068 2383 3765 5147 7118 8681
0304 2400 3910 5183 7120 8682
0400 2529 4019 5185 7132 8877
0495 2581 4070 5246 7166 8986
0621 2709 4245 5291 7500 9248
0810 2726 4252 5455 7540 9260
0841 2815 4256 5477 7544 9285
0943 2907 4277 5622 7570 9371
1496 3036 4347 5883 7575 9410
1740 3048 4605 6178 7632 9511
1771 3250 4858 6259 7746 9608
1779 3257 4892 6730 7917 9651
1894 3371 4978 6831 8075 9664
1905 3498 5032 6853 8133 9878
1996 3577 5074 6867 8221
2222 3627 5115 6979 8280

# అప్పుడలా..ఇప్పుడిలా!

## ముదురు పాకానపడిన 'లడ్డూ గోల'

### లడ్డూల నాణ్యత మారిందని కొన్నేళ్లుగా ఎన్నోసార్లు భక్తుల నుంచి ఫిర్యాదులు

### 'డయల్ యువర్ ఇఒ'లో చెప్పినా కనిపించని స్పందన



**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఒకరో..ఇద్దరో...ఏ నలుగురైదుగురు భక్తులే కాదు..అసంఖ్యాక మంది భక్తులు కొన్ని వందలసార్లు గత ఐదేళ్ళలో తిరుమల దేవుని లడ్డూ నాణ్యత లేదని, రుచితగ్గిందని చేసిన ఫిర్యాదులు అప్పట్లోనూ దుమారం రేపాయి. లడ్డూలు గట్టిగా ఉన్నాయని,పంచిపెట్టేందుకు చూసినా తునగడం లేదని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతినెలా మొదటి శుక్రవారం జరిగే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలోనూ దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు లడ్డూనాణ్యతపై పెదవిరిచారు. లడ్డూల నాణ్యత పెంచాలని, నెయ్యి వాసన లేకపోయిందని, పంచదార ,కలకండ పలుకులు తప్ప కుంకుమపువ్వు, జీడిపప్పు, ఎండుద్రాక్ష,పచ్చకర్పూరం మిశ్రమం అస్సలు కనిపించడంలేదని ఫిర్యాదు చేసిన సందర్భాలు కోకొల్లలు. దీనిపై అప్పట్లోనే టిటిడి అధికారులు ఆ సమయానికి ఏదో ఒక సమాధానం చెప్పి చేతులు దులుపేసుకున్నారు. అయితే లడ్డూపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో మరీ ఏకంగా టిటిడి ఉన్నతాధికారులు పట్టుబట్టి ఆలయ డిప్యూటీ ఇఒ సమక్షంలో పోటు అధికారితో కలసి వైష్ణవబ్రాహ్మణులతో వైభవోత్సవ మండపంలో మీడియాకు వివరణతో కూడిన తప్పులు వెల్లడించారు. లడ్డూనాణ్యతపై గత ఏడాది "2023 డిసెంబర్ 9వతేదీ" తిరుమలలో పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులతో దిట్టంప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నామని, కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో సేవలందిస్తూ లడ్డూల తయారీ జరుగుతోందని పలికించారు. తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం లక్షమందిపైగా భక్తులు వస్తున్నారని, వీరికి అవసరమైన మేరకు రోజువారీగా 3.50లక్షల లడ్డూలు తయారు చేస్తున్నామన్నారు. లడ్డూల తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వైష్ణవ బ్రాహ్మణులు వివరించారు. అధికారులుకూడా లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆరోజు పలికారు. పోటులో వైష్ణవ బ్రాహ్మణులు కొన్ని తరాలుగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పడం కొసమెరుపు.లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గేప్రసక్తే లేదని వారిద్వారా స్పష్టం చేశారు. అయితే లడ్డూలకు వినియోగించే ముడి సరుకులైన పదార్థాలు నెయ్యిగానీ, జీడిపప్పు, ఎండుద్రాక్ష,కుంకుమపువ్వు నాసిరకం,నాణ్యత లేదని తెలిస్తే అప్పట్లో కల్తీనెయ్యి విషయం పోటుకార్మికులు లేవనెత్తకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. నిజంగా దేవుని లడ్డూలను దిట్టం ప్రకారమే తయారుచేస్తున్నారని భావించినా ..నెయ్యి నాణ్యత లేకపోవడం వల్లే ఇలా రుచికరంగా లేదని, లడ్డూలు నాణ్యత లేదని పోటు కార్మికులు ప్రస్తుత టిటిడి ఇఒ శ్యామలరావుకు విన్నవించడం ఎంతవరకు సమంజసమనేది ఏడుకొండలవాడికే ఎరుక. దేశ నలుమూలల నుండేగాక ప్రపంచవ్యాప్తంగా వున్న హిందూ భక్తులు ఏడాదిలో ఒకటో,రెండు సార్లు ఇష్టదైవమ్ తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. క్షణకాల స్వామిదర్శనం తరువాత పవిత్రంగా లడ్డూప్రసాదాలను భావించి తమతో బాటు కోరినన్ని తీసుకెళతారు. వాటిని భక్తితో తమ బంధువులకు, స్నేహితులకు పంచిపెడతారు. భక్తులు అంతటి పవిత్రంగా భావించే లడ్డూల నాణ్యతపై గత ఐదేళ్లలో పెద్దసంఖ్యలో భక్తుల నుండి ఫిర్యాదులు వస్తూనే ఉన్నా అప్పటి టిటిడి ధర్మకర్తలమండలిగానీ, అప్పటి టిటిడి ఉన్నతాధికారులుగానీ ఎందుకు పోటులో పరిస్థితిని అధ్యయనం చేయలేకపోవడం, లడ్డూలను పరీక్షించలేకపోయారనేది ఇప్పుడు భక్తుల్లోనే అనుమానాలు . సహజంగానే టిటిడికి సంబంధించి లేదా తిరుమల ఆలయంలో చిన్న పొరబాటు జరిగినా, లోపాలు తలెత్తినా వెంటనే ధర్మకర్తలమండలిగానీ, టిటిడి విజిలెన్స్ విభాగం రంగప్రవేశం చేసి ఆరా తీస్తుంది. సమగ్రనివేదిక రూపొందిస్తుంది. అలాంటిది గత ఐదేళ్ళలో లడ్డూల నాణ్యత తీసికట్టుగా మారిందని, రుచిగా లేవని ఫిర్యాదులు వచ్చినా స్పందించిన అధికారులే లేకపోవడం విశేషం. పైగా ఆపద మొక్కులవాడు, ఏడుకొండల వెంకటేశ్వరస్వామి పవిత్రత స్వామివారి లడ్డూ ప్రసాదాలను అంతేపవిత్రంగా భావిస్తామని ఊకదంపుడు ప్రకటనలతోనే సరిపెట్టేశారు. మరీ అప్పటినుండే లడ్డూల నాణ్యత లేదనే భక్తుల ఫిర్యాదులపై స్పందించి ఉంటే కల్తీ బాగోతం వెలుగు చూసేదేమో?.ఇవన్నీ ఇప్పుడు పలు అనుమానాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి.

# తిరుమల సమాచారం

## నందిని 'నెయ్యి'ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్‌లాక్ రక్షణ

### టిటిడి కీలకనిర్ణయం



**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి లడ్డూలకు వినియోగించే నెయ్యి కల్తీదుమారం దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన నేపథ్యంలో లడ్డూలకోసం కర్నాటక నుండి వచ్చే నందిని నెయ్యి ట్యాంకర్లకు సాంకేతిక రక్షణ కల్పించనున్నారు. తిరుమలకు పంపే నెయ్యి ట్యాంకర్ల భద్రతపై అటు కెఎంఎఫ్ ఇటు టిటిడి దృష్టి పెట్టింది. తిరుమలకు వచ్చే నెయ్యి ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ విధానం ఏర్పాటుచేసి, నెయ్యి కల్తీకి ఎలాంటి అవకాశం లేకుండా చూడనున్నారు. ఎలక్ట్రిక్ లాకుల్ని కేవలం ఆలయ అధికారులు మాత్రమే తెరిచే వీలుకలుగుతుంది. తిరుమల లడ్డూల వివాదం నేపథ్యంలో నందిని నెయ్యి నాణ్యత,భద్రతప్రమణాలకు ప్రాధాన్యతనిచ్చింది. నెయ్యి కల్తీకి ఎలాంటి తావులేకుండా చూసేందుకు అటు కెఎంఎఫ్ ఇటు టిటిడి చర్యలు చేపట్టింది. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే.



## వెంకన్న సేవలో 108 విద్యాసాగర తీర్థస్వామి

**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఉడిపి క్రిష్ణపురమఠంపీఠాధిపతి 108 విద్యాసాగర తీర్థస్వామిశిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ,పారుపత్తేదార్ బాల, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం, డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జగన్ పాపాలు బయటపడుతున్నందునే ఆపార్టీని వీడుతున్న నేతలు: మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** ప్రతినిధి ప్రజలు ఐదేళ్ళ అధికారం ఇచ్చినపాపానికి జగన్ వ్యవస్థలన్నింటితో పాటు దేవాలయాల ప్రతిష్టను నాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. తిరుమల ఆలయానికి ఘోర అపచారం చేసి, దేశ ప్రజల మనోభావాలు,విశ్వాసాన్ని జగన్ దెబ్బతీశారని దుయ్యబట్టారు. తప్పు చేసిన ఏ ఒక్కరూ చట్టం నుండి తప్పించుకోలేరనానరు. కల్తీ నెయ్యి వివాదంలో సంబంధం ఉన్న వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని హెచ్చరించారు. జగన్,ఆయన పార్టీపై విశ్వాసం లేకనే నాయకులు వైకాపాను వీడుతున్నారని విమర్శించారు. ఐదేళ్ళు ప్రజలను ఏ మాత్రం మెప్పించేలా పాలన జరగలేదని, ఇది వైకాంగ్రెస్ పార్టీ నేతలకు అర్థం అయ్యిందన్నారు.

## రూ.10వేల టిక్కెట్ల దోపిడీపై విచారణ జరపాలి: దేవినేని ఉమ

సిబిఐ,ఈడి కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమిస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని టిడిపి సీనియర్ నేత,మాజీ మంత్రి దేవినేని ఉమా ధ్వజమెత్తారు. తిరుమల తిరుపతి లడ్డూ విశషయంలో జరిగిన అవకతవకలు వైకాపా అధినేత జగన్‌ను దహించబోతున్నాయని హెచ్చరించారు. జగన్, సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి,బొత్సల తీరుపై మండిపడ్డారు. జగన్ నామాన్ని స్మరిస్తూ తిరుమల స్వామి వారి సన్నిధిలో వైవీ సుబ్బారెడ్డి కుటుంబం స్తోత్రాలు పాడారని దుయ్యబట్టారు. రివర్స్ టెండరింగ్ డ్రామాలతో పోలవరం ప్రాజెక్టును ఏ విధంగా ధ్వంసం చేయాలని చూశారో, అదే తరహాలో తిరుమల లడ్డూలో కూడ చూశారని ఆక్షేపించారు. రూ.10వేల టిక్కెట్లు పెట్టి ఆడిట్ లేకుండా ఎన్ని రూ.వందల కోట్లు దోపిడీచేశారో అన్నింటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాయలసీమవాసినని చెప్పుకునేందుకు జగన్‌కు నైతిక హక్కు లేదు

### ఐదేళ్ల వైఎస్సార్సీ లోపాలు శాపాలై కూర్చున్నాయి: మంత్రి నిమ్మల

### మా ప్రాంతానికి కూడా సాగునీరు ఇవ్వండి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



కృష్ణా జలాలకు పూజలు చేస్తున్న మంత్రి నిమ్మల, ఎమ్మెల్యే జయసూర్య

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** రాయలసీమలో పుట్టానని ప్రగల్భాలు పలికే వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి రాయలసీమ పేరు ఎత్తే నైతిక హక్కు లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో చేసిన లోపాలు నేడు శాపాలై కూర్చున్నాయని, తెదేపా హయాంలోనే రాయలసీమకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మల్యాల హంద్రీనీవా ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హంద్రినీవా ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు. రాయలసీమను మళ్లీ రతనాల సీమగా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాయలసీమలోని ప్రాజెక్టులను సందర్శిస్తున్నా మన్నారు. మల్యాల హంద్రీనీవా ఎత్తిపోతల పథకం నుంచి నిర్దేశించిన నీటి పంపింగ్‌లో వైసీపీ నిర్వాకంతో అందులో సగం నీరు కూడా పంపింగ్ చేయలేకపోతున్నామన్నారు. 2014-19 తెదేపా హయాంలో మొత్తం బడ్జెట్ రూ.7లక్షల కోట్లు ఉంటే, అందులో రూ.72వేల కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించామని, వైసీపీ హయాంలో రూ.12లక్షల కోట్ల బడ్జెట్‌లో వారు ఇరిగేషన్‌కు కేటాయించింది రూ.49వేల కోట్లు మాత్రమే అన్నారు. అందులో ఖర్చు పెట్టింది కేవలం రూ.31 వేల కోట్లు మాత్రమే అన్నారు. అందులో కూడా సగం వారి అవినీతికే సరిపోయిందని ఆరోపించారు.

**మా ప్రాంతానికి కూడా నీరివ్వండి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య :** నందికొట్కూరు నియోజకవర్గంలో వర్షాధారంపై ఆధారపడిన రైతాంగం ఎక్కువగా ఉందని, రాయలసీమ ప్రాంతంలోని దూర ప్రాంతాలకు ఇక్కడి నుంచి నీరు తీసుకెళ్లడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఇక్కడి రైతాంగానికి కూడా సాగు, తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మంత్రిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాకు తాగునీరు అందించే అలగనూరు రిజర్వాయర్‌ను కూడా వైసీపీ పట్టించుకోకపోవడంతో నీరు లేక రిజర్వాయర్ వెలవెలబోతుందని, వెంటనే రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టాలని, మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేసి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పలు వినతి పత్రాలను మంత్రికిఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



తిరుమల బ్రహ్మోత్సవాలకి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందించిన టీటీడీ ఇఒ,పండితులు

## తిరుమల బ్రహ్మోత్సవాలకు సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో 4వ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను టీటీడీ ఆహ్వానించింది. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వచ్చిన దేవస్థానం ఈవో జె.శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనం ఇచ్చి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అధికారులకు, పండితులకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## అన్న క్యాంటీన్లకు పసుపు రంగు వేయకుండా అడ్డుకోండి

### హైకోర్టులో పిల్ దాఖలు చేసిన నలమూరు చంద్ర శేఖర్‌రెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్‌లకు, ప్రభుత్వ భవనాలకు తెలుగుదేశం పార్టీ జెండా రంగు వేయకుండా నిలువరించాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు నలమూరు చంద్రశేఖర్‌రెడ్డిఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. సీఎం చంద్రబాబు మంత్రి పొంగూరు నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను పునః ప్రారంభిస్తోంది. తెదేపా జెండా రంగులైన పసుపు, ఎరుపును క్యాంటీన్లకు వేస్తున్నారు. గ్రామ వార్డు సచివాలయాలకూ ఆ రంగులు అద్దుతున్నారు. ఇది చట్ట నిబంధనలకు విరుద్ధం. ఏడాదిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్ విడుదలైతే ఆ రంగులను తొలగించాల్సి వస్తుంది. ఫలితంగా ప్రజాధనం దుబారా అవుతుంది. దీన్ని పరిగణనలోకి తీసుకొని జెండా రంగులు వేయకుండా నిలువరించండి అని చంద్రశేఖర్‌రెడ్డి పిల్‌లో కోరారు.

## అపరిష్కృతంగా ఉన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలి

### అనంతపురం రైల్వే సమస్యలపై డిఆర్‌ఎంను కలిసిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



డిఆర్‌ఎం విజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న అనంతపురం ఎంపి లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు జి.అంబికా లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు డిఆర్‌ఎం విజయ్‌కుమార్‌ను కోరారు. ఆదివారం వారు గుంతకల్లు డిఆర్‌ఎం, సీనియర్ డిసిఎం మనోజ్‌లను కలిసి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పరిస్కారానికి నోచుకోని అనేక రైల్వే సమస్యలతోపాటు, గుంతకల్లులో ధర్మవరం గేట్, కసాపురం వెళ్లే మార్గంలోని సత్యనారాయణ పేట వంతెన, బళ్లారి గేట్ అండర్ పాస్, వంతెన నిర్మాణాలకు సంబంధించి, వివిధ అభివృద్ధి పనులపై వారు డిఆర్‌ఎం విజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అనంతపురం జిల్లా వాసులు ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ, కర్ణాటక రాజధాని బెంగళూరులకు వెళ్లే రైలు సర్వీసులకు ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కరోన మహమ్మారి నేపథ్యంలో రద్దు చేసిన మరికొన్ని రైలు సర్వీసులను ఇంత వరకు పునరుద్ధరించ లేదని, ఆయా రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. మౌలిక సదుపాయాల కల్పన, రైలు సర్వీసులు తదితర అంశాలపై వారు డిఆర్‌ఎంతో సుధీర్ఘ చర్చలు జరిపారు. స్థానిక సమస్యలపై సిపిఐ ప్రతినిధి బృందం ఎంపిను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను బట్టి సమస్యలను పరిష్కరించేందుకు తమ శాయాశక్తులా కృషి చేస్తామన్నారు. రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ కార్యదర్శి యస్. విజయ్‌కుమార్, ఆయా బ్రాంచిల కార్యదర్శిలతో కార్మిక సమస్యలపై చర్చించారు. ఎంపి పర్యటనలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కూటమి నాయకులు నారాయణ స్వామి, బండారు ఆనంద్, గుజరీ మహ్మద్ ఖాజా, అంజీ, డాక్టర్ బి.ఎస్.కృష్ణారెడ్డి,తలారి మస్తానప్ప, పూల రమణ,వనగొంది విజయ లక్ష్మి, కొల్మి రామాంజినేయులు, మహేష్, గుర్రం సూర్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొన్న కారు

# ముగ్గురు మృతి

**చిల్లకూరు(చిత్తూరు జిల్లా), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఆగి ఉన్న కంటైనర్ ఇన్నోవా కారు ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందారు. నెల్లూరు పట్టణం వనంతోపు ప్రాంతానికి చెందిన కొందరు తమ కుటుంబాలతో కలిసి అరుణాచలం వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తూ ఉండగా జాతీయ రహదారిపై చిల్లకూరు సమీపంలో రోడ్డు పక్కన ఆపి ఉన్న కంటైనర్‌ను వెనక నుండి ఢికొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఘటన స్థలంలోనే ముగ్గురు మరణించడం, వీరిలో ఇద్దరు పురుషులు, ఎనిమిదేళ్ల బాలిక కూడా ఉండడం ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. మరో 30 నిమిషాల్లో తమ ఇళ్లకు చేరుకుంటారు అనగా రోడ్డు ప్రమాదంలో మృత్యువు ముగ్గురిని కబళించింది. తీవ్రంగా గాయపడిన గోనెల లక్ష్మి, గోనెల మాధవి, వడ్లపూడి కళ్యాణ, వడ్లపూడి జస్వంత్, పచ్చి పులుసు సుధీర్ కుమార్, వాయుగుండ్ల సునీల్ కుమార్‌లను నెల్లూరు ప్రాంతీయ వైద్య శాలకి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దగ్గరలోని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి సహాయకచర్యలు చేపట్టారు. చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దోపిడి దొంగల బీభత్సం

## ఒంటిమిట్ట ఏటీఎంలో రూ.36లక్షలు చోరీ

## గ్యాస్ డీలర్ ఇంట్లో 70లక్షలు దోపిడి

## రాజంపేటలో రూ.17లక్షలు లూటీ

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. తెల్లవారుజామున కడప-చెన్నై జాతీయ రహదారిలో పోలీస్ స్టేషన్ ప్రక్కనే ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను దోచుకున్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రాజంపేటలో ఓ టీచర్ ఇంట్లో రూ.17లక్షలు దోచుకున్నారు. జిల్లా కేంద్రమైన కడపలో కూడ మరో ఏటీఎంను దోచుకునే ప్రయత్నం చేసి సైరన్ మోగడంతో దోపిడి దొంగలు పరారయ్యారు. అలాగే పులివెందులలో ఓ గ్యాస్ డీలర్ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి సుమారు రూ.70లక్షలు విలువ చేసే బంగారంను దోచుకున్నారు. కడప జిల్లాలో దోపిడి దొంగల స్వైర విహారం పోలీసులకు సవాల్‌గా మారింది. జిల్లా కేంద్రమైన కడపలో తెల్లవారుజామున 3గంటల సమయంలో కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో ఉన్న ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఉన్న ఏటీఎంను దోచుకునేందుకు దోపిడి దొంగలు ప్రయత్నించారు. అక్కడ సైరన్ మోగడంతో దోపిడి దొంగలు పరారయ్యారు. అక్కడి నుంచి నేరుగా కడప-చెన్నై జాతీయ రహదారిలోని ఒంటిమిట్ట పోలీస్‌స్టేషన్ ప్రహరి గోడ పక్కనే ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను గ్యాస్ కట్టర్‌లతో కట్ చేసి రూ.36 లక్షలు దోచుకువెళ్లారు. వెంటనే జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఒంటిమిట్టకు క్లూస్ టీం బయలుదేరి వచ్చింది. ముసుగులు ధరించిన దోపిడి దొంగలు ఒంటిమిట్ట ఏటీఎంలో ప్రవేశించి అందులో ఉన్న 36.11లక్షల నగదును దోచుకువెళ్లారు. అలాగే పులివెందులలో విజయ హోమ్స్‌లో నివాసం ఉంటున్న హెచ్‌పీ గ్యాస్ డీలర్ ఇంట్లో సుమారు 70లక్షలు విలువ చేసే బంగారు దోచుకువెళ్లారు. వెంటనే పులివెందుల డీఎస్పీ, సీఐలు సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంను రప్పించారు. ఇంటి యజమాని బెంగుళూరులో ఉండటంతో అతను వస్తే కానీ ఎంత సొమ్ము పోయింది తెలుస్తుందని పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. రెవన్యూ డివిజన్ కేంద్రమైన రాజంపేట పట్టణం కృష్ణానగర్‌లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయురాలుఇంద్రావతి ఇంట్లో తెల్లవారుజామున దోపిడి దొంగలు పడ్డారు. డూప్లెక్స్ ఇల్లు కావడంతో పైన భార్యభర్తలు నిద్రిస్తున్నారు. సుమారు 20తులాల బంగారు, రెండు లక్షలు పైబడి నగదు దొంగలు దోచుకువెళ్లినట్లు బాధితురాలు ఇంద్రావతి పేర్కొన్నారు. వెంటనే పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాలతో క్లూస్ టీం వచ్చింది. కృష్ణానగర్‌లో క్లూస్ టీం పరిశీలించింది.



ఒంటిమిట్టలో పోలీస్ స్టేషన్ ప్రక్కనే దోపిడి దొంగలు దోచుకున్న ఎస్‌బిఐ ఏటీఎం ఇదే, పులివెందులలో 70లక్షలు దోపిడి జరిగిన ఇంటిలో విచారిస్తున్న పోలీస్ అధికారులు

## జగన్ ఇంటివద్ద బీజేవైఎం ఆందోళన, ఉద్రిక్తత



జగన్ ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న బీజేవైఎం కార్యకర్తలు

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా తాడేపల్లిలో వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్ ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.ప్రదర్శనగా జగన్ ఇంటి వైపుకు వచ్చిన బీజేవైఎం ఆధ్వర్యంలో యువకులు అక్కడ ఆందోళన చేపట్టారు. గేట్లు తోసుకుని లోపలకు వెళ్ళేందుకు ప్రయత్నించారు.జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యిని వినియోగించిన వ్యవహారంపై జగన్‌ను కుడా దోషిగా నిర్ధారించాలని నినాదాలు చేసారు.వారిని జగన్ భద్రతా సిబ్బంది,అక్కడ ఉన్న వారు నియంత్రించేందుకు ప్రయత్నించగా వాగ్వాదం తోపులాట చోటు చేసుకుంది.సవాళ్ళు,ప్రతి సవాళ్ళు చోటు చేసుకున్నాయి.జగన్ ఇంటి గేటు బయట కొందరు బిజెవైఎం కార్యకర్తలు బయటకు చేరారు.

ఈ ఆందోళన నేపథ్యంలో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అక్కడ గుమిగూడుతున్న క్రమంలో పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను అరెస్ట్‌చేసి తాడేపల్లి పీఎస్‌కు తరలించారు.

23-9Pg6exHMNWJQE.qxd:23-9Pg6exHMNWJQE.qxd 1/1/02 7:49 AM Page 1






క్రికెట్ పోటీలు ప్రారంభించి వేదికపై ప్రసంగిస్తున్న కెనరాబ్యాంక్ విజయవాడ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి

## కెనరా ప్రీమియర్‌లీగ్ 2.0 క్రీడా పోటీలు


**విజయవాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** కెనరా బ్యాంక్ ఉద్యోగుల కోసం కెనరా ప్రీమియర్ లీగ్ 2.0 క్రీడా పోటీలను నిర్వహించారు.

నాగార్జునా యూనివర్శిటీ వద్ద నేషనల్‌వైడ్ క్రికెట్ (పురు షులకు), క్రికెట్‌డాక్టర్స్ స్పోర్ట్స్ అకాడమిలోనూ, బ్యాడ్మింటన్ (మహిళలకు) పోటీలు విజయవాడ బెంజ్‌సర్కిల్ వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలను కెనరాబ్యాంక్ విజయవాడ సర్కిల్ జన రల్ మేనేజర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ ప్రైమరీ లీగ్‌పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రవ్యా ప్తంగా వున్న కెనరాబ్యాంక్ ఉద్యోగులు క్రికెట్‌కు ఏడు టీంలు, సుమారు105 మంది ఆటగాళ్లు, అలాగే బ్యాట్మింటన్ పోటీలో పాల్గొనేందుకు 28 మంది మెంబర్స్‌తో ఏడు టీంలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వేదిక వద్ద హెల్త్ క్యాంప్ మరి యు డాక్టర్స్ కన్సల్టేషన్ కూడా బ్యాంకు నేతృత్వంలో నిర్వహించారు.



## 26 నుంచి జుంలేషాపీర్‌వల్లి గంధోత్సవం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ఈ నెల 26 నుంచి జుంలేపీర్‌షావలి అల్లాహ్ దర్గాలో గం ధోత్సవాలు మూడు రోజుల పాటు జరగ నున్నాయి. గంధోత్సవానికి ఏర్పాట్లును నిర్వా హకులు పూర్తిచేశారు. ఈ నెల 26 దర్గా వద్ద జెండా ప్రతిష్ట, 27న సాయంత్రం గంధో త్స వాన్ని పురవీధుల్లో మెరవణి కార్యక్రామన్ని నిర్వహిస్తారు.ఇక్కడ ఉరుసు మహోత్సవాన్ని నిర్వహించుటకు ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారు. ఈ కమిటిలో దాదాపు 80శాతం మంది హిందువులే. ఇక ఈ ఆలయానికి రెగ్యూలర్‌గా సినీ నటులు సుమన్, గజల్ శ్రీనివాస్,ప్రము ఖులు హాజరౌతారు. కమిటి పగ్గాలను దర్గా ముజావర్ సయ్యద్ అహ్మద్ వారి సొదరులు పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘానికి చెందిన ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్గనైజర్స్‌గా గుమళ్ళ రాజేశ్వరరావులకు అప్పగించటం ఇక్కడ మత సామరస్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు.



## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి లోకేష్

**మంగళగిరి,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి తన మానవత్వాన్ని చాటు కున్నారు.ప్రకాశం జిల్లా పుల్లల చెరువుకు చెందిన వేముల నాగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడ్డారు.తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్ళారు.బిసి సామాజికవర్గానికి చెందిన నాగరాజు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే.ఏం చేయాలో పాలుపోని కుటుంబ సభ్యులు వైద్యానికి సాయం అందించి తమ కుమారుడికి ప్రాణాపాయం నుంచి తప్పించాలని ట్విట్టర్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు.వెంటనే స్పందించిన మంత్రి లోకేష్..సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.7లక్షల సాయం అందించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచారు.మంత్రి సాయంతో నాగరాజు ప్రాణా పాయ స్థితి నుండి బయటపడ్డాడని,కోమా నుంచి కోలుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలి పారు.ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని మంత్రి భరోసా ఇచ్చారు.



## మేము తప్పుచేసుంటే భగవంతుడు శిక్షిస్తాడు

### తిరుపతిలో టిటిడి మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** హిందు పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని, వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేయడంలో ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోని టిటిడి ధర్మకర్తలమండళ్ళు ఎంతగానో కృషి చేశాయని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి తెలిపారు. అలాంటిది భక్తుల విశ్వాసం దెబ్బతీసేలా స్వామివారి లడ్డూలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, లడ్డూ తయారీలో జం తువుల కొవ్వుతో కల్తీనెయ్యి వినియోగించామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోపించడం బాధాకరమన్నారు. నిజంగా తాము అంతటి పాపానికి ఒడిగట్టిఉంటే ,తప్పుచేసి ఉంటే రక్తం కక్కుకుని చావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నానని సంచలనవ్యాఖ్యలు చేశారు. స్వామివారిమీద అబద్దాలు చెప్పి చంద్రబాబు ఘోరమైన అపచారం చేశాడని, దానికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని భూమన అన్నారు. గతంలో మీ ప్రభుత్వంలో అతితక్కువ ధరకే నెయ్యి సరఫరా ఎలా జరిగిందనేది నిజం కాదా అని ప్రశ్నించారు. గతంలో మీ ప్రభుత్వంలో 14సార్లు నెయ్యిట్యాంకర్లు వెనక్కుపంపింది వాస్తవం కాదా అన్నారు. టిడిపి ప్రభుత్వంలో అప్పటి ఆరోగ్యఅధికారి డాక్టర్ శర్మిష్ట నాణ్యతలేని ట్యాంకర్లు వెనక్కు పంపిస్తామని, తిరుమల ల్యాబ్‌లో మూడు టెస్టులు నిర్వహిస్తాం అని చెప్పలేదా?అని గుర్తుచేశారు. వందరోజుల పాలనలో ఇచ్చిన హామీలు విస్మరించి, మనసు కలుషితం అయ్యింది, తప్పుచేశారు..ప్రాయశ్చిత్తం చేసు కోండి చంద్రబాబూ అంటూ కరుణాకర్‌రెడ్డి సూ చించారు. మా పాలనలో ఎలాంటి ఆరోపణ లకైనా విచారణకు మేము సిద్దంఅని భూమన తెలిపారు. కాగా తిరుమలలోని ల్యాబ్‌లో దేవుని నైవేద్యప్రసాదాలు, నెయ్యి పరీక్షించడం జరు గుతుందని, ఆ తరువాతే స్వామివారికి విని యోగిస్తారని తెలిపారు.

## పూర్తి సామరనసామర్ధ్యంతో హంద్రీనీవా పని చేసే విధంగా చర్యలు

### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

### జీడిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి

**అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో:** పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ వద్దనున్న పంప్ హౌస్‌ను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాయలసీమలో ఇరిగేషన్ వ్యవస్థ అంతా నిర్వీర్యమై 20 సంవత్సరాల వెనక్కి వెళ్లిన పరిస్థితి ఉందన్నారు. దానికి ఉదాహరణగా మంద్రీనీవాని మనం చూస్తున్నామని, ఆ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 3,850 క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో హంద్రీనీవా ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టి, దీనికి ముచ్చుమర్రిని సమాంతరంగా నిర్మాణం చేసి రాయలసీమలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి హంద్రీనీవా ద్వారా తాగు, సాగునీరు అందించాలనే ఆలోచనతో పని చేశారన్నారు.

### పెట్టుబడిదారులు ప్రభుత్వంతో చర్చించేందుకు

# కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తాం

### విజయవాడలో నిర్వహించిన సిఐఐ సమావేశంలో మంత్రి లోకేష్




**మంగళగిరి,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** పెట్టుబడిదా రులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత వ్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్‌ఫోరం ఏర్పాటుచేయనున్నట్లు విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజ యవాడలోని ఓ హోటల్లో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొ న్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.పెట్టుబడిదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజుల్లో జీవో ఇవ్వడం జరగుతుంది. ప్రభుత్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలి.ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు,ఒప్పందాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు వస్తాయన్నారు.

**వైకాపా నిర్ణయాల వల్ల దేశానికే చెడ్డపేరు:** గత ప్రభుత్వంలో తీసుకున్న పిపిఏల రద్దునిర్ణయం వల్ల కేవలం రాష్ట్రమే కాకుండా దేశం కూడా నష్ట పోయింది. రాబోయే రోజుల్లో అది జరగ కూడదు.రెన్యూవబుల్ ఎనర్జీలో గతంలో ఇతర దేశాల నుంచి పెట్టుబడులు పెట్టారు.వైకాపీ ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం వల్ల దేశానికే చెడ్డ పేరు వచ్చింది.అది జరగకూడదని కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తాం,.మేం లీడ్ చేసేందుకు సిద్దంగా ఉన్నాం.కేంద్రంతో కూడా కలసికట్టుగా చర్చించి అవసరమైతే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**20లక్షల ఉద్యోగాల కల్పనే మాలక్ష్యం :** రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. 20లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం,దానికి కావాల్సిన రాయితీలు ఇవ్వడంతోపాటు మౌలిక సౌకర్యాలు,ఎకోసిస్టమ్ ఏర్పాటుచేస్తామన్నారు. సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు కూడా దీనికి సానుకూలంగా స్పందించారు.గతంలో ఏపిలో పెట్టుబడులు పెట్టినవారికి రావాల్సిన రాయితీలు,వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేస్తామని వారికి హామీ ఇచ్చామని చెప్పారు.

**నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం:** రాష్ట్రాభివృద్ధిలో సిఐఐ కీలకపాత్ర పోషించాలని సమావేశంలో మంత్రి లోకేష్ కోరారు.విశాఖను ఐటి హబ్‌గా రూపొందించడంతోపాటు డేటా సెంటర్,ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటుచేస్తామన్నారు. నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని, ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు.ఏపిలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులకు వివరించారు.ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.

# దులీప్ ట్రోఫీ విజేత ఇండియా ఏ

### రన్నర్స్‌గా ఇండియా సీ
### రిక్కీ భుయ్ అజేయ సెంచరీ
### సాయి సుదర్శన్ సెంచరి వృధా
### ముగిసిన దులీప్ ట్రోఫీ
### దులీప్ ట్రోఫి విజేత జట్టుకు ట్రోఫి అందజేసిన ఏసిఏ కార్యదర్శి సానా సతీష్ బాబు



**అనంతపుర్ం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** దులీప్ ట్రోఫీని ఇండియా ఏ జట్టు కైవసం చేసు కుంది.టోర్నిలో ఇండియా ఏ జట్టు 12 పా యింట్లతో అగ్రస్థానంలో నిలచి టోర్ని విన్నర్స్‌గా నిలచింది.9 పాయింట్లతో ఇండియా సి జట్టు రన్నర్స్‌గా నిలచింది.అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో చివరి రౌండ్ పోటీలు ఆదివారం ముగిసాయి.ఇండియా ఏ జట్టు 132 పరుగులతో ఇండియా సీ జట్టు పై,ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో ఇండియా బీ జట్టుపై విజయం సాధించాయి.ఇండియా బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ బ్యాట్స్‌మెన్ ఆజేయ శతకం చేసిన రిక్కి భుయ్ 56,119,అర్థ సెంచరీ,సెంచరీ చేసి ప్లేయర్ అప్ ద మ్యాచ్‌గా నిలచారు.ఇండియా ఏ తో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారుడు సాయి సుదర్శన్ సెంచరి సాధించాడు.ఇండియా సీ తో జరిగిన మ్యాచ్‌లో ఏ జట్టు క్రీడాకిరుడు శాశ్వత్ రావత్ 124,53 సెంచరి,అర్థ సెంచరీ సాధించి ప్లేయర్ అప్ ద మ్యాచ్‌గా నిలచారు.ఇండియా సీ జట్టు క్రీడాకా రుడు అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ అప్ ద సీరిస్‌గా (16,వికెట్లు,41 పరుగులు) నిలిచాడు. టోర్ని విజేత ఇండియా ఏ జట్టుకు ఏసీఏ కార్య దర్శి సానా సతిస్ బాబు విన్నర్స్ కప్‌ను అందజేశారు. రన్నర్స్‌కు మంత్రి పయ్యావుల కేశవ్ కప్‌ను అం దజేశారు,స్టైకర్ ఆప్ ద సిరిస్‌కు మంత్రి పయ్యా వుల కేశవ్,ప్లేయర్ ఆప్ ద మ్యాచ్‌కు సంభందించి ఏ గ్రౌండ్‌లో ఆర్డీటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్,బి గ్రౌండ్‌లో ఏసీఏ అతిధి ఆర్.వి.ఎస్. కె.రంగారావ్,క్రీడాకారులకు చెక్‌లను అందజేశారు.

**రిక్కీ భుయ్ అజేయ శతకం ఇండియా డీ భారీ విజయం:** ఇండియా బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు భారి విజయం సాధిం చింది.ఓవర్‌నైట్ స్కోర్ 244/5తో ప్రారంభించిన ఇండియా డీ జట్టు 305 పరుగులకు అలౌట్ అయ్యింది.తెలుగు తేజం రిక్కి భుయ్ అజేయ శతకం సాధించాడు.టోర్నిలో రిక్కి భుయ్ రెండవ సెంచరీ ఇది.124 బంతులు ఎదురుక్కోని రిక్కి భుయ్ 15 ఫోర్లు,3 సిక్సర్ల సహాయంతో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు.దీంలో ఇండియా డీ జట్టు మొదటి ఇన్నింగ్స్ అధిక్యాన్ని కలుపుకోని ఇండియా బీ జట్టు ముందు 373 లక్ష్యాన్ని ఉంచింది.

**అర్షదీప్,థాకరే దాటికి బీ జట్టు 115 పరుగులకు అలౌట్:** 373 భారి పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన ఇండియా బీ జట్టు,ఇండియా డీ జట్టు బౌలర్లు అర్షదిప్ సింగ్,అదిత్య థాకరే దాటికి విలవిలలాడింది.వీరిద్దకు నిప్పులు చెరిగె బౌలింగ్ తో బీ జట్టు పై విరుచుకు పడ్డారు.అర్షదీప్ సింగ్ 11.2 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి 6 వికెట్లు, అదిత్య థాకరే 11 ఓవర్లలో 59 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగోట్టారు.దీంతో ఇండియా బీ జట్టు 22.2 ఓవర్లలో కువలం 115 పరుగులకు అలౌట్ అయ్యింది.ఇండియా డీ జట్టు 257 భారి పరు గుల తేడాతో బీ జట్టుపై గెలుపోందింది.

**సాయి సుదర్శన్ సెంచరి వృధా ఇండియా ఏ జట్టు విజయం:** ఇండియా ఏ తో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారులు సాయి సుదర్శన్ సెంచరీ వృధా అయింది.ఓవర్‌నైట్ స్కోర్ 270/6తో ప్రారంభించిన ఇండియా ఏ జట్టు మరో 16 పరుగులు జోడించి డిక్లేర్డ్ చేసింది.దీంలో ఇం డియా సీ జట్టు ముందు 350 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.భారి పరుగుల ఛేధనలో ఇండియా ఏ జట్టు బౌలర్ల దాటికి సీ జట్టు క్రీడాకారులు నిల వలేకపోయారు.81.5 ఓవర్లలో 217 పరుగులకు అలౌట్ అయ్యింది ఇండియా సీ జట్టు.అ జట్టులో సాయి సుదర్శన్ ఒంటరీ పోరాటం చేశాడు.206 బంతుల్లో 11 ఫోర్ల సహాయంతో సాయి సుదర్శన్ 111 పరుగులు చేశాడు.కోప్టెన్ రుతురాజ్ గైక్వార్డ్ 44(5ఫోర్లు), వైశాక్ 17,ఇషాన్ కిషాన్ 17 మి నహ మిగవారు రెండకెల స్కోర్ కూడా దాటలేక పోయారు. ఇండియాఏ జట్టు బౌలర్లు ప్రసిద్ధి క్రిష్ణ 3,తనుష్‌కోటియన్ 3,అఖిబ్ ఖాన్,శ్యామ్స్ ములానీ 2వికెట్లు తీసుకున్నారు.దీంతో ఇండియా ఏజట్టు132పరుగులతో విజయం సాధించింది.

# పోరాట యోధుడు సీతారాం ఏచూరి: మంత్రి పార్ధసారధి

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదివారం విజయవాడలోని మాకినేని బసవపు న్నయ్య విజ్ఞాన కేంద్రం లో సీపీఎం దివంగత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచారం పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అంబటి రాంబాబు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘ వులు, పార్లమెంటు సభ్యులు ఎంఏ బేబీ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.సభలో కాంగ్రెస్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సీతారం ఏచూరి దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల వ్యాప్తికి చేసిన పోరాటం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చేసిన కృషిని ఈ సందర్బంగా మంత్రి పార్దసారధితో సహా అన్ని పార్టీల నేతలు గుర్తుచేసుకున్నారు. సంస్మరణ సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ దేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోవడంబాదాకరమని తాడిత పీడిత ప్రజల బాగుకోసం సీతారం ఏచూరి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనతో నేరుగా అనుబంధం లేకపోయినా ఆయన గొప్ప తనం గురించి చాలా విన్నానని తెలిపారు. ఇంతి గొప్పవ్యక్తి అయిన సీతారం ఏచూరి తెలుగువారు కావడం మనందరికి గర్వకారణమన్నారు. .జేఎన్ యూలో విద్యార్థి సంఘ నేతగా పనిచేయడంతో పాటు కమ్యూనిజం బలోపేతానికి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు పోరాటం చేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన చూపిన తెగువను గుర్తుచేసుకోవాల్సినఅవసరముందన్నారు. ఆయన ఎక్కడ ఉన్నప్పటకి తెలుగుజాతి తెలుగు నేలకు ఆత్మబంధువుగా ఉన్నారనిర రాష్ట్ర అభివృద్ధి కృషిచేశారన్నారు.

రాష్ట్ర విభజన అనివార్యమైన తర్వాత కూడా పార్లమెంట్‌నలో లేదా అవకాశం వచ్చిన ప్రతిచోటా తెలుగు రాష్ట్రాలు కలిసి ఉం డాల్సిన వాటి గురించి తన గళాన్ని బలంగా విని పించారన్నారు. అత్యంత పెద్దదైన భారత దేశానికి జమిలి ఎన్నికల విధానంపై ఈ సభలో సీపీఎం పోలిట్ బ్యూరో నేత రాఘవులు మాట్లాడారు. ఇటువంటి స్వార్ధపూరిత ప్రధాని మోడీ ఆలో చనలను, పెట్టుబడిదారీ,స్వార్ధ రాజకీ యాలను సీతారాం ఏచూరి ఖండించారన్నారు. అధ్యక్షత తరహా పాలన కోసమే, ఒకే దేశం ఒకే ఎన్నిక అనే వాదనన్నారు.ప్రజాస్వామ్య రక్షణ కోసం సీతారాం ఏచూరి పోరాడారు.

ఇటువంటి సమయంలో ఆయన మరణం విచారకరమన్నారు. టీటీడీలో లడ్డూ కల్తీ వ్యవహారంపై విచారణతో పాటు మొత్తం అక్కడి పాలనా వ్యవస్థ ప్రక్షాళన జరగాలన్నారు.




సీపీఎం దివంగత నేత సీతారాం ఏచూరికి నివాళిని అర్పిస్తున్న మంత్రి కొలసు పార్ధసారధితో సహా మాజీ మంత్రి అంబటి,ఎంపీ బేబీ,సీపీఎం నేతలు బివి రాఘువులు,వి.శ్రీనివాసరావు,సీపీఐ నేత కె.రామకృష్ణ తదితరులు

# 50 లక్షల విలువైన 400 మొబైల్ ఫోన్‌ల రికవరీ : విజయవాడ సిపి

### కమాండ్ కంట్రోల్ రూంలను పరిశీలించిన సిపి

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్ రికవరీ డ్రైవ్‌లో భాగంగా రికవరీ చేసిన సుమారు రూ.50 లక్షల విలువైన 400 సెల్‌ఫోన్లను ఆదివారం కమాండ్ కంట్రోల్ రూంలో పోలీస్ కమీషనర్ రాజశేఖర బాబు తన చేతుల మీదుగా ఫిర్యాదుదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమిళనాడు,తెలంగాణ,కేరళ ఇతర రాష్ట్రాల నుండి ఈ సెల్‌ఫోన్‌లను రికవరీ చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 18వేల మందికి సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పించామన్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ చాట్‌బాట్ పోర్టర్ల ద్వారా ప్రజల వద్ద నుండి దొంగిలించబడిన,పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరుగతోం దన్నారు. ఫిర్యాదుదారుడు తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నప్పుడు,పోలీసులకు ఫిర్యాదు చేస్తే, పోలీసులు ఐఎంఇఐ నెంబర్లు,అడ్రస్ ప్రూఫ్‌లను సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తారని తెలిపారు. అనంతరం ఫిర్యాదుదారులకు ఒక ఎకనాలెడ్జ్ మెంట్ నెంబరును ఇస్తారని, టెలికం సర్వీస్ ప్రొవైడర్ వారు ఈ ఇఎంఐఇ నెంబర్లను బ్లాక్ చేసి ప్రస్తుతం ఆ ఫోన్‌ను ఎవరు వాడుతున్నారో వారి వివరాలను పోలీసులకు అందిస్తారని తెలిపారు. ఇలా రికవరీ అయిన మొబైల్ ఫోన్లను తిరిగి ఐఎంఇఐ నెంబర్‌ను అన్‌బ్లాక్ చేసి ఫిర్యాదు దారులకు అందచేస్తారని పేర్కొన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అద్భుతమైన టెక్నాలజీని తయారుచేసారని, ఛాట్‌బాట్ ద్వారా కొన్ని ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. సైబర్ క్రైం సిటిజన్ యాప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అనేక కార్యక్రమాలను చేపట్టామని, ఇప్పటి వరకు 18వేల మంది వరకు సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పించామని, మరో రెండు,మూడు నెలల్లో నాలుగు లక్షల మంది సైబర్ సిటిజన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.క్యూ ఆర్ కోడ్ ద్వారా ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చని అందరూ ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోమన్నారు. 1930ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు పోలీసు వేషధారణలో కాల్ చేసి కొంతమంది పోలీసులమని బెదిరిస్తూ మీ ఫోన్‌ను హ్యాక్ చేసి డబ్బులు కాజేస్తారని,అలాంటి వాటిని నమ్మవద్దని,ఒకరు అలాగే 1.7 కోట్ల నగదును పోగొట్టుకున్నారన్నారు. 1930కి కాల్ చేస్తే ఆయా అకౌంట్‌లను ఫ్రీజ్ చేయడం జరుగుతుందన్నారు. మీరు వెళ్ళి మరో 10 మందికి సైబర్ సిటిజన్ యాప్‌పై అవగాహన కల్పించాలని,బీ సైబర్ సిటిజన్ క్యాంపెన్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కాలంలో మొబైల్ మన జీవితంలో చాలా ముఖ్యమని,మొబైల్ రికవరీ మీకు స్వాంతన కల్గిస్తుందన్నారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లా సైబర్ క్రైం పోలీసులు 1785 సెల్ ఫోన్లను రికవరీ చేసి ప్రజలకు అందచేశారన్నారు. కాబట్టి ప్రజలు సిఇఐఆర్,ఛాట్‌బాట్ పోర్టల్ల సేవలను వినియో గించుకొని తాము పోగొట్టు కున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందాలన్నారు. అనంతరం ఆయన కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూంలను పరిశీలించారు. సిపి కెమేరాల పని తీరును,ట్రాఫిక్ కంజెక్షన్ కోసం ఏర్పాటు చేసే ప్రత్యేకమైన సిసి కెమేరాలను పరిశీలించి,దీనిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటే ప్రయాణీకులు తక్కువ టైంలో గమ్యాలకు చేరుకుంటారనే విషయమై అధికారులకు తగు సూచనలిచ్చారు. డయల్ 100,112 కాల్స్‌లకు త్వరితగతిన స్పందించి అతి తక్కువ సమయంలో కాల్స్ చేసిన వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసు కుంటూ న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డిసిపి గౌతమి పాలి,ఏడిసిపి జి.రామకృష్ణ, ఎం.రాజా రావు,సైబర్ క్రైం అధికారులు పాల్గొన్నారు.




ఫోన్‌ను భాధితునికి అందిస్తున్న సిపి రాజశేఖరబాబు


# పాక్‌కు కంటగింపుగా కాశ్మీర్ ప్రజాస్వామ్యం



## పూంఛ్ సెక్టార్ ఎన్నికల ప్రచారంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**పూంఛ్,(జమ్ముకాశ్మీర్), సెప్టెంబరు 22:** జమ్ము కాశ్మీర్ లో అధికరణం రద్దు తర్వాతప్రజాస్వామ్యం వేళ్లానుకుంటున్నదని, మొదటి విడత పోలింగ్‌శాతమే ఇందుకు నిదర్శనమని అన్నారు. అయితే పాకిస్థాన్‌కు మాత్రం ఎంతోబాధగా ఉందని, జమ్ముకాశ్మీర్‌లోప్రజాసామ్యం పటిష్టం కావడం పాకిస్తాన్‌కు మింగుడుపడటం లేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సీనియర్ బిజెపి నాయకుడు కేంద్ర మంత్రి అయిన రాజ్‌నాథ్ రెండో విడత ఎన్నికల ప్రచారానికిగాను జమ్ముకాశ్మీర్‌లో విస్తృతంగా ప్రచారంచేసారు. రాష్ట్రంలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, పిడిపిలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని 370వ అధికరణం పునరుద్ధరిస్తామని చెపుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయని, ఇకపై ఏ శక్తి కూడా అధికరణాన్ని పునరుద్ధరించలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేసారు. పాకిస్థాన్‌కు అనుకూల వాదాన్ని ఈ పార్టీలు వీడాలని, ఆయన హితవు చెప్పారు. మొదటి విడతలోనే 61శాతానికిపైగా పోలింగ్‌జరిగిందని, 30 ఏళ్లలో ఎన్నడూ ఈ రికార్డు నమోదుకాలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా 58శాతం నమోదయి రికార్డుబ్రేక్ చేసిందన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రజలు ప్రజాస్వామ్య పతాకాన్ని ఎగురవేస్తున్నారని అన్నారు. బిజెపి అభ్యర్థి చౌదరి అబ్దుల్‌ఘనికి మద్దతుగా రాజ్‌నాథ్ ప్రచారంచేసారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై మాటాడుతూ నేషనల్‌కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు పాక్ ధోరణితోనే ఉన్నాయని చేసిన వ్యాఖ్యలు గుర్తుచేసారు. జమ్ముకాశ్మీర్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోడానికి వారికెవరు అధికారం ఇచ్చారని ఆయన మండిపడ్డారు. జమ్ముకాశ్మీర్‌లో ఉన్న ఈ మూడు పార్టీలు పాకిస్థాన్‌కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయా అని ప్రశ్నించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ప్రజలు అసహనంతో ఉన్నారని, అభద్రతాభావంతో ఉన్నారని, వారంతా కూడా భారత్‌లో చేరాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. జమ్ము కాశ్మీర్ లోని మార్పులను వారుచూస్తున్నారని వారి అభివృద్ధికోసం భారత్‌లోనే చేరడం మంచిదని వారు బలంగా కోరుకుంటున్నారన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ పౌరులందరూ భారత పౌరులేనని భావిస్తామన్నారు. పాకిస్థాన్ సరైన బాట లో వెళితే భారత్ మంచి సంబంధాలే కొనసాగిం చేదని, వాజ్‌పేయి చెప్పిన మాటలు ఎన్నటికీ మరువలేమన్నారు. 370వ అధికరణంపై పిడిపి, ఎన్సీ, కాంగ్రెస్‌లు ఎంతో దుమారం తెస్తున్నా యని, పునరుద్ధరణ అనేది ముగిసిన శకం అని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో గడచిన 35 ఏళ్లుగా ఉగ్రవాదానికి బలైన వారిలో 80శాతం మంది ముస్లింలే ఉన్నారని ఆయన ఆందోలన వ్యక్తంచేసారు. ఎన్సీ కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే మళ్లీ ఉగ్రవాదం పెరుగుతుందని, ప్రజల ప్రాణాలు పోగొట్టుకుంటారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రానున్న పదేళ్లలోనే జమ్ముకాశ్మీర్ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో మరింత శాంతి భద్రతలు నెలకొనాలంటే బిజెపినే గెలిపించాలని రక్షణ మంత్రి విజ్ఞప్తిచేసారు.

# 370 అధికరణం పునరుద్ధరణ ఎవరితరం కాదు..



## కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్‌షా

**శ్రీనగర్, సెప్టెంబరు 22:** జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తొలివిడత పోలింగ్‌పూర్తికాగా రెండోవిడత ఎన్నికలకోసం నేతల ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్, నేషనల్‌కాన్ఫరెన్స్, పిడిపిసహా ఇతర అన్ని పార్టీలు విశ్వప్రయత్నాలుచేస్తున్నాయి. రాజౌరి జిల్లా నౌషేరాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగసభలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన రాజ్యాంగ అధికరణం 370ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలకనిర్ణయం ప్రకటించిందని, కానీ అధికారం వచ్చాక ఆ ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామని ఫరూక్ అబ్దుల్లా చెఉతున్నారని, ఏశక్తి కూడా దాన్ని తిరిగి తీసుకురాలేదని ఇపుడు ఈ ప్రాంతంలో బంకర్ల అవసరం లేదని, ఎందుకంటే కాల్పులుజరిపే సాహసం ఎవ్వరూ చేయలేరని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో కేవలం మన దేశ త్రివర్ణపతాకం మాత్రమే ఎగురు తుందని అమిత్‌షా అన్నారు. కొందరు పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని బలంగా కోరుకుం టున్నారని కానీ ఉగ్రవాదం అంతమయ్యేవరకూ వారితో ఎలాంటిచర్చలు జరిపేదిలేదన్నారు. దేశంపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను జైలు నుంచి విడుదచేయాలని వారు కోరుకుం టున్నారని, కానీ మోడి సర్కార్ అలా ఎన్నిటికీ చేయదని, భారతప్రజలపై రాళ్లురువ్విన వారికి జైలునుంచి విముక్తి ఉండదని షా అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 370 అధికరణం రద్దుచేసిన తర్వాత మొదటి సారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మూడువిడతలుగాజరిగే రెండో విడత ఎన్నిక ఈనెల 25న జరుగుతుంది. ఏడు జిల్లాల పరిధిలో తొలిదశ కింద 24 నియోజకవర్గాలకు ఇటీవల జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

మొత్తం 61శాతం పోలింగ్ నమోద యింది. దీనిపై అమిత్‌షా హర్షం వ్యక్తంచేసారు. తర్వాతజరిగే రెండు విడతల్లో కూడా పోలింగ్ శాతం ఇదే తీరులో నమోదవుతుందని అన్నారు. కాగా అక్టోబరు 4న లెక్కింపు పూర్తయి విజేతల ఫలితాలు వెల్లడిస్తారు.

# త్వరలో మరిన్ని తీవ్ర పరిణామాలు

## హెజ్బుల్లాకు ఇజ్రాయెల్ పిఎం హెచ్చరిక



**జెరూసలేం, సెప్టెంబరు 22:** ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాను ఊహించని రీతిలో దెబ్బకొట్టామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందేశాన్ని హెజ్‌బొల్లా ఇప్పటికీ అర్థకం చేసుకోకపోతే.. త్వరలో అర్థం చేసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఉత్తర ఇజ్రాయెల్‌లో దాడులు జరుపుతున్న హెజ్‌బొల్లాపై.. నెతన్యాహు సైన్యం కూడా దీటుగా ప్రతిస్పందిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో యుద్ధ విమానాలతో తీవ్ర దాడులు చేసింది. శనివారం ఒక్కరోజే 290 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది. ఈ క్రమంలో ఏకంగా 16 మంది అగ్రశ్రేణి కమాండర్లను హెజ్‌బొల్లా కోల్పోయింది. ఇలా ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య ఆదివారం కూడా బీకర దాడులు కొనసాగాయి. మొత్తంగా ఇజ్రాయెల్ దాడుల్లో 39 మంది చనిపోగా, 3 వేల మంది గాయాలపాలైనట్లు అంచనా.

### మీడియా సంస్థకు ఇజ్రాయెల్ సైనికుల హెచ్చరిక

**టెల్‌అవీవ్ :** గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వెస్ట్‌బ్యాంక్ రమల్లాలోని ఖతార్ బ్రాడ్‌కాస్టర్ అల్ జజీరా ఆఫీసులో ఇజ్రాయెల్ సైనికులు ఆదివారం సోదాలు చేశారు. ఒక్కసారిగా ముసుగులు ధరించిన ఇజ్రాయెల్ సైనికులు అల్ జజీరా భవనంలోకి ప్రవేశించారు. సిబ్బంది ఆఫీసులో ఉన్న కెమెరాలు తీసుకొని త్వరగా అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఛానెల్ ఆఫీసును మూసివేయాలని అల్ జజీరా నెట్‌వర్క్ వెస్ట్ బ్యాంక్ బ్యూరో చీఫ్ వాలిద్ అల్ ఒమారీను ఆదేశించారు. ఛానెల్ ప్రసారాలను 45 రోజుల్లో పూర్తిగా నిలిపివేయాలని సైనికులు చెప్పగా.. ఆయన లైవ్‌లోనే చదివినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇక జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆరోపిస్తూ అల్ జజీరా కార్యకలాపాలను ఇజ్రాయెల్‌లో ప్రసారాలు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. మే నెలలో అల్ జజీరా.. తన కార్యా లయంగా ఉపయోగించుకుంటున్న జెరూసలేం హోటల్‌పై ఇజ్రాయెల్ దాడి చేసిన తర్వాత ఆదివారం ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బలవంతంగా 45రోజుల్లో ప్రసారాలు పూర్తిగా నిలిపివేయాలని నిషేధం విధించడాన్ని అల్ జజీరా తీవ్రంగా ఖండించింది. ఇది మానవ హక్కులు, సమాచారాన్ని పొందే ప్రాథమిక హక్కును ఉల్లంఘించే నేరపూరిత చర్య అని అభివర్ణించింది. గాజా స్ట్రిప్‌లో ఇజ్రా యెల్ మీడియాపై కొనసాగిస్తున్న అణచివేత అం తర్జాతీయ, మానవతా చట్టాలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది.

# క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో బైడెన్ తడబాటు



**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** అమెరికా వేదికగా క్వాడ్ శిఖరాగ్ర సదస్సు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి తడబట్టారు. ఇండో–పసిఫిక్ భాగస్వామ్యానికి సంబంధించి నిర్వహించిన సమావేశంలో క్వాడ్ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని అడిగారు. ఇక, అమెరికా అధ్యక్షుడు బెడెన్ ఇప్పటికే పలుమార్లు తడబడ్డారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో నిలిచిన సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడ్డారు. అనంతరం నాటో కూటమి దేశా వార్షిక సదస్సు సమయంలో మరోసారి తడబడ్డారు. నాటో కూటమి సభ్యదేశాల ప్రతినిధులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని పరిచయం చేసే సమయంలో జెలెన్‌స్కీని ఆహ్వానిస్తూ.. 'అధ్యక్షుడు పుతిన్' అని సంబోధించారు. నాటో సదస్సు తర్వాత విలేకరులతో మాట్లాడుతూ 'ఉపాధ్యక్షుడు ట్రంప్' అని పేర్కొన్నారు. దీంతో ఆయన మానసిక స్థితి సరిగా లేదంటూ సోషల్ మీడియా వేదికగా పలువురు విమర్శలు గుప్పించారు. ఈ తడబాటు కారణంగా 81 యేళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని, అధ్యక్ష బరిలోంచి వైదొలగాలని సొంత పార్టీ నేతలే డిమాండ్లు చేశారు. దీంతో ఆయన అధ్యక్ష అభ్యర్థిగా వైదొలిగి ఉపాధ్యక్షురాలు కమలాహారిస్‌కు మద్దతు పలికారు.

# భూటాన్ పారో ఎయిర్‌పోర్టు అత్యంత ప్రమాదకరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ప్రపంచంలోనే అత్యంతప్రమాదకరమైన ఎయిర్‌పోర్టుల్లో భూటాన్‌లోని పారో ఎయిర్‌పోర్టు చేరింది ఇక్కడ చుట్టూ 18వేల అడుగుల ఎత్తున హిమాలయ పర్వతాలుంటాయి. ఈ విమానాశ్రయంలో ల్యాండింగ్ పైలట్లకు పెనుసవాల్ వంటిది. ప్రపంచవ్యాప్తంగా కేవలం 50 మంది ప ఇలట్లు మాత్రమే ఈ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావడానికి అర్హత పొందారు. రన్‌వేపొడవు కూడా కేవలం 7431 అడుగులు మాత్రమే. చిన్న విమానాలకు మాత్రమే ల్యాండింగ్ సాధ్యం. దీనికి రాడార్ గైడెన్స్ లేకుండా నడపడానికి తగిన శిక్షణ కూడా పొందిన పైలెట్లు అవసరం. ఒక చిన్న తప్పు కూడా విమానప్రమాదానికి కారణమవుతుంది. సాధారణగా పారో ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్‌కు అర్హత పొందిన పైలెట్లు కేటగిరి సికిందకు వస్తారు. వీరిని ఏవియేషన్ రంగంలో డేర్‌డెవిల్స్ అని పిలుస్తారు. భూటాన్‌లో 97శాతం పర్వతాలతోనే ఉంటుంది. పారో ఎయిర్‌పోర్టు సముద్రమట్టానికి 7382 అడుగుల ఎత్తున ఉంటుంది. వాతావరణ మార్పులు, గాలి సాంద్రతలో తేడాల కారణంగా మధ్యాహ్నం వేళ ఇక్కడ విమాన ప్రయాణాలను పైలెట్లు సాధ్యమైనంతవరకూ వాయిదా వేస్తారు. వర్షాకాలంలో గోల్ఫ్‌బాల్ సైజు వడగళ్లు ఇక్కడ పడుతుంటాయి. రాడార్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయక రాత్రివేళ విమానాలుఅనుమతించరు. దీన్ని మేం ఏరియా ట్రైనింగ్‌గా వ్యవహరిస్తామని స్థానిక డ్రూక్ ఎయిర్ పైలట్ చిమి దోర్జీ వెల్లడించారు.



# అలబామాలో కాల్పులు నలుగురు మృతి

**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** అమెరికాలో తుపాకీ సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతుననది. ప్రతి నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కాల్పులు జరగడం అమాయక పౌరులు మృతిచెందడం గాయాల పాలు కావడమో సర్వసాధారణ అంశంగా మారింది. తాజాగా అమెరికాలో కాల్పులు చోటుచేసుకోగా నలుగురు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అందిన వివరాల ప్రకారం అమెరికాలోని అలబామా రాష్ట్రంలో ఒబార్ వెలుపల కాల్పులు చోటుచేసుకున్నాయన్నారు. ఈ కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మృతిచెందగా పలువురు తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించారు. బాధితులను స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. శనివారం రాత్రి 11గంటల సమయంలో ఈకాల్పులు జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకూ ఎవరినీ అరెస్టుచేయలేదన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇరాన్ బొగ్గు గనిలో పేలుడు.. గాల్లో కలిసిన 30 మంది ప్రాణాలు



**టెహరాన్, సెప్టెంబరు 22:** ఇరాన్‌లోని బొగ్గు గనిలో శనివారం రాత్రి జరిగిన భారీ పేలుడులో కనీసం 30 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇరాన్ వార్తా సంస్థ ఐఆర్‌ఎన్‌ఎ వెల్లడించింది. తబాసలోని బొగ్గు గనిలోని మిథేన్ గ్యాస్‌లీక్ కారణంగా ఈ ప్రమా దం జరిగినట్లు చెబుతున్నారు. ఘటనాస్థలం టెహ్రాన్‌కు 540 మైళ్ల దూరంలో ఉంది. పేలుడు జరిగే సమయానికి గని సొరంగ మార్గంలో సుమారు 69 మంది కార్మికులు ఉన్నట్లు సమా చారం. వీరిలో 24 మంది శిథిలాల మధ్యలో చిక్కుకుపోగా మరో 28 మంది ప్రమాదం నుం చి సురక్షితంగా బయటపడ్డారు. వీరిలో కొందరికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఈ ఘటనపై స్పందించారు. బాధితులకు అవసరమైన సాయం తక్షణమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఇరాన్‌లో గనుల్లో భారీ ప్రమాదాలు చోటుచేసుకోవడం ఇదే తొలిసారి కాదు. 2013లో 11 మంది, 2009లో 20 మంది గనుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇక 2017లో జరిగిన పేలుడులో ఏకంగా 42 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రైల్వేట్రాక్‌పై సిలిండర్లు, కొత్త తరహా కుట్రల జోరు!



**కాన్పూర్, సెప్టెంబరు 22:** రైలుపట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను అమర్చిన సంఘటన ఆదివారం యుపిలోని కాన్పూర్‌లో చోటుచేసుకుంది. ప్రేమ్‌పూర్ రైల్వేస్టేషన్‌సమీపంలో ఢిల్లీ హౌరా రైలుపై దీనిని గుర్తించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వేపోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. పట్టాలపై ప్రమాదాన్ని గుర్తించే సమయానికి లూప్‌లైన్‌లో కాన్పూర్‌నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఒక గూడ్స్‌రైలు వెళుతోంది. ఒక ఎక్స్‌ప్రెస్‌రైలుకు దారి ఇచ్చే క్రమంలో ఆపాల్సి వచ్చింది. అప్పుడు లోకోపైలట్ సిలిండర్‌ను గమనించి తక్షణమే అధికారులకు సమాచారం అందించడంతో పెనుప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో రైలు పట్టాలపై పది డిటొనేటర్లను బుధవారం గుర్తించారు సగ్పట రైల్వే స్టేషన్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. జమ్ముకాశ్మీర్‌నుంచి కర్ణాటకకు ఈ మార్గంలో సైనికులను తరలిస్తున్న రైలు కింద ఇవి బయటపడ్డాయి. ఒకటిపేలడంతో పైలట్‌కు అనుమానం వచ్చి రైలును ఆపేసి అధికారులకు సమాచారం అందించారు. వారు పట్టాలపై పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. రైళ్లను పట్టాలు తప్పించి ప్రమాదాలకు గురిచేసే కుట్రపూరిత యత్నాలు ఇటీవలే పెరిగాయని కేంద్రం వెల్లడించింది. ఆగస్టునుంచి ఈ తరహాలో 18 ఘటనలు వెలుగులోకి వచ్చాయని రైల్వేశాఖకూడా వెల్లడించింది. కొందరు దుండగులు పట్టాలపై ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇను పన రాడ్లు, సిమెంట్ ఇటు కలను పెట్టి రైలుకు ప్రమాదం తలపెట్టే దుశ్చర్యలకు పాల్పడు తున్నారని తెలిపింది. గత ఏడాది జూన్‌నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారతరైల్వే నివేదిక వెల్లడించింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్, తర్వాత పంజాబ్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈకుట్రలు బయటపడ్డాయి. ట్రాక్‌పై ఉంచిన ఒక వస్తువు కారణంగా కాన్పూర్ షమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ లో 20 బోగీలు పట్టాలు తప్పాయి. అయితే ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఆదివారం మరోసారి కాన్పూర్ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోను ఈ ఘట నలు జరిగాయి. ప్రయాగ్‌రాజ్‌నుంచి భివానికి వెళుతున్న కాళింది ఎక్స్‌ప్రెస్ కాన్పూర్ సమీపంలో పట్టాలపై ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఢీకొట్టింది. నాడు ట్రాక్‌పై ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించిన లోకోపైలట్ వెంటనే అత్యవసరబ్రేకులు వేసాడు. అయినా కూడా రైలు సిలిండర్‌ను ఢీకొనడంతో పట్టాలకు కొంత దూరంలో ఎగిరిపడింది. అయితే రైలుకు ప్రమాదం జరగలేదు. లోకోపైలట్, రైల్వేగార్డు పోలీసులకు ఫిర్యాదులు చేసారు. పట్టాల సమీపంలో ధ్వంసమైన సిలిండర్‌తోపాటు ఒక పెట్రోలు బాటిల్, అగ్గిపెట్ట, నాలుగుగ్రాముల పేలుడుపదార్థాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అజ్మీర్ సమీపంలోని పట్టాలపై సిమెంట్ బ్లాక్స్‌ను అధికారులు గుర్తించడంతో ప్రమాదం తప్పింది. ఈ కుట్రలు ఎంతో కాలం సాగవని ఇటీవల కేంద్రమంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఇప్పటికే వీటిపై దర్యాప్తును తీవ్రం చేసామని పేర్కొన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని సంప్రదించకుండా నీటివిడుదల వల్లే వరదలు!

## ప్రధాని నరేంద్ర మోడీకి రాసిన రెండో లేఖలో పేర్కొన్న సిఎం మమత



**కోల్‌కత్తా, సెప్టెంబరు 22:** రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్రమోడీకి రెండో లేఖ రాసారు. రాష్ట్రంలో 50 లక్షలమంది ప్రజలు వరదల బారినపడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరుచేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతిలేకుండా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ రిజర్వాయర్లనుంచి నీటిని విడుదలచేయడంతో అనేక జిల్లాలు నీటమునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలిలేఖపై కేంద్ర జలశక్తిమంత్రి సిఆర్‌పాటిల్ స్పందిస్తూ డివిసి రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతిదశలోను రాష్ట్ర అధికారులకు తగిన సమాచారంఇచ్చామని అన్నారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ డివిసి డ్యామ్‌లనుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్‌కమిటీ అనుమతి సహకారంతో జరుగుతుంది. బెంగాల్‌ప్రభుత్వ ప్రతినిధులతోకూడా సంప్రదించాలి. అయితఏఊ అలా జరగలేదు. అన్ని కీలకనిర్ణయాలను కేంద్ర జలకమిషన్ ప్రతినిధులు, జలశక్తిమంత్రిత్వశాఖ కేంద్రం ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారనిఆరోపించారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి నోటీసులు లేకుండా నీటిని విడుదలచేసారని మమత తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు. ఇక రిజార్వ యర్ల నుంచి నీటిని తొమ్మిది గంటలపాటు ఏకధాటిగా విడుదలచేయడానికి ముందు స్వల్ప వ్యవధిలో సమాచారం ఇచ్చారన్నారు. ఆ కొద్దిసేపటిలో అత్యవసర సహాయక చర్యలు తీసుకోవడం సాధ్యం కావడంలేదన్నారు.

వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ

## ప్రజల ఆకాంక్షలు అందుకునేలా ప్రజాపాలన

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పనిచేసే ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టు పట్టిన వ్యవస్థలను గాడిలోకి పెట్టే అనుభవమున్న నాయకత్వం కావాలని కూటమికి చరిత్ర ఎరుగని విజయాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో ఆదివారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం 16,347పోస్టులలో మోగా డీఎస్సీన రూ.4 వేలకు పెన్షన్ పెంపు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు వేల మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ప్రారంభం వంటి ప్రజోపయోగ పథకాల దస్త్రాలపై అధికారం చేపట్టిన రోజే సంతకం పెట్టామని వివరించారు. భీమిలి నియోజకవర్గంలో 4అన్నా క్యాంటీన్ల ద్వారా రోజుకి 2వేల మందికి ఆకలి తీరుస్తున్నామన్నారు. దీపావళి నుంచి మహిళలకు 3ఉచిత సిలండర్లు ఇవ్వనున్నామని చెప్పారు. వాలంటీర్ల జోక్యం లేకుండా 60లక్షల పెన్షన్లు ఒక రోజులో అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పవిత్రమైన ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా చేశారని జగన్మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు సింహాచలం లో కూడా 945కేజీల కల్తీ నెయ్యి సీజ్ చేశామని ఇకమంచి నాణ్యమైన సరకులు వాడేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆలయాలకు పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. అనంతరం ఎండాడ చెరువు సందర్శించి అభివృద్ధికి తీసుకు వస్తామని చెప్పారు. అనంతరం ఎండాడ చెరువు సందర్శించి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో సమీక్షించారు. కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, చెట్టుపల్లి గోపీ, ఎన్ అప్పారావు, ఎస్.శ్రీనివాస్ జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## 3000 మందికి స్వీట్ బాక్స్‌ల పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం ఉదయం బీచ్ రోడ్డు వైఎంసీఏ వద్ద సూర్య పవర్ ట్రీ పీపుల్ సోలార్ సంస్థ అధినేత ఎమ్ చంద్రబోస్ ఆధ్వర్యంలో 3వేల మందికి స్వీట్ బాక్స్‌లు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి రామకృష్ణబాబు మాట్లాడుతూ పేద బడుగు బలహీర వర్గాల అభ్యున్నతి కొరకే ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని సకాలంలో పెన్షన్‌లు అన్నా కాంటిన్‌లు దీపావళికి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలెండర్లు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాగకుమారి, జోన్ మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి, కేంబూరి ధనలక్ష్మి, పీతల అవినాస్ అఖిల , మూర్తి యాదవ్, అత్యధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

### కంబాలకొండ ట్రెక్కింగ్ పార్క్‌లో

## విశాఖ పోర్టు అథారిటీ స్వచ్ఛతా హీ సేవ

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

జాతీయ స్థాయి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి అనుగుణంగా విశాఖ పోర్టు అథారిటీ ఆదివారం కంబాలకొం ట్రెక్కింగ్ మార్గంలో శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పోర్ట్ సిబ్బంది క్రీడా విభాగం, వివిధ క్రీడా పాఠశాలల విద్యార్థులు జిల్లా అటవీశాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ట్రెక్కింగ్ తో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం ట్రెక్కింగ్ మార్గం పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమం తో ముగిసింది. క్రీడా పాఠశాలల విద్యార్థులు పోర్టు , అటవీశాఖల సిబ్బంది కలిసి చెత్త తొలగించారు ఈకార్యక్రమంలో ఆహుతులంతా ఉత్సాహంగా చురుకుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారికి కృషి కి గుర్తింపుగా విశాఖ పోర్టు అథారిటీ విభాగాధిపతులు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించడంలో పబ్లిక్ ప్రదేశాలను శుభ్రంగా ఉంచాల్సిన అవసరంపై అవగాహన కల్పించడంలో పోర్టు యొక్క నిబద్ధతను తెలియజేసేలా ఉంది. ఈకార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టీ. వేణుగోపాల్, సిఎంఈ హరికృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొని ప్రోత్సహించారు. స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించడంలో వివిధ విభాగాలు సమాజాల మధ్య సహకారం ప్రాముఖ్యత కు ఈ కార్యక్రమం అద్దపట్టిందన్నారు.

## ప్రాణం ఉన్నంత వరకు పార్టీతోనే వుంటా

అనకాపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం కెకోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కల దేముడుబాబు పరిస్థితి దయనీయంగా ఉంది. పార్టీ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని కార్యకర్త ఆయన. గత ప్రభుత్వంలో కొంతమంది ద్వారా ఎన్నో ఇబ్బందులను సైతం ఎదుర్కొన్నా ఏనాడు పార్టీ జెండాను విడిచిపెట్టని కార్యకర్త పరిస్థితి చూస్తే ఈరోజు కన్నీటి పర్యంతం కాక తప్పడం లేదు. గత ప్రభుత్వంలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని ప్రాణాల మీదకు తెచ్చుకున్న కార్యకర్త ఒకానోక సమయంలో చావుకు దగ్గరగా వెళ్ళి ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నారు. రెండు కాళ్ళు పడిపోయి ఆకస్మికంగా తన ఒక కంటి చూపును కోల్పోయి అన్ని పోగోట్టుకొని దుర్భర స్థితిలో వున్నారు. అంతటి దయనీయ నడవలేని పరిస్థితిలో కూడా గత ఎన్నికలలో పార్టీ మీద అభిమానంతో ఎత్తుకొని తీసుకొని వెళ్లమని చెప్పి పార్టీకి ఓటు వేసిన కార్యకర్తను పలకరించే నాయకుడే కరువయ్యాడు. మాడుగల నియోజకవర్గంలో లంకవానిపాలెం గ్రామంలో టిడిపికి మెజారిటీ వచ్చిందని చంకలు గుద్దుకుంటున్న చాలా మందికి తెలియాల్సిన విషయం ఏమిటంటే ఆకార్యకర్త మీద వున్న సానుభూతిమ అంతటి మెజారిటీ అందించింది. కానీ అటువంటి కార్యకర్తను టీడీపీ విస్మరించింది. ఇప్పటి వరకు తనకు ఆ పరిస్థితి వచ్చినా తన స్నేహితుల ద్వారా సహాయం అందింది తప్పా ఏ నాయకుడు కనీసం పలకరించిన పాపానపోలేదు. అతను ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో మంచం మీద వున్న దృశ్యాలు సమస్త ప్రజానీకాన్ని కన్నీటి పర్యంతం అయ్యేలా చేస్తున్నాయి పార్టీ కష్ట కాలంలో తన సొంత భూమిని అమ్మి పార్టీకి పర్యంతం అయ్యేలా చేస్తున్నాయి పార్టీ కష్టకాలంలో తన సొంత భూమిని అమ్మి పార్టీకి తన సేవలను అందించాడు అప్పులు పాలు అయ్యాడు ప్రస్తుత పరిస్థుతులలో కనీసం వైద్యానికి కూడా డబ్బులు లేక దుర్భర స్థితిని అనుభవిస్తున్నారు. తన భూమిని అమ్మి అప్పులు పాలు అయ్యి పార్టీ కోసం తరపు నుంచి గాని నాయకుల నుంచి గాని ఎటువంటి సహాయం అందింది లేదు. కానీ ఇప్పటికీ కూడా సదరు కార్యకర్త తన ప్రాణం ఉన్నంత వరకు తాను టీడీపీ తోనే వుంటాననీ చెప్పడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. దయచేసి పార్టీ పెద్దలు సదరు కార్యకర్త పరిస్థితిని పరిశీలించి అతనికి తగిన సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## 33వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

రాక్షస పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రజలు విముక్తి పొందారని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 33వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై మాట్లాడుతూ వెంకటేశ్వరమెట్ట , అస్సాం గార్డెన్స్ , కుమ్మరి వీధి, బండారుమెట్ట, పూతివారిమాన్యం, ఎల్లమ్మతోట, ప్రాంతాల్లో సమస్యలను త్వరలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పాలనకు కూటమి ప్రభుత్వం పాలనకు తేడాలను ప్రజలు అతి తక్కువ రోజుల్లో తెలుసుకున్నారని తెలిపారు. వంద రోజులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమం గురించి కూలంకుశంగా వివరించారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం స్టికర్లు అంటించి , కరపత్రాలు ప్రజలకు అందించారు. ఈకార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గంటీడీపీ ఇన్చార్జ్ పెద్దలు సుధాకర్ , జనసేన పార్ట పాయిర్ట్ ఆఫ్ కాంట్రాక్ట్ , శివప్రసాద్‌రెడ్డి, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటన్ వసంతలక్ష్మి, జి కె కూటమి వార్డు అధ్యక్షులు సత్యనారాయణ ఆకుల రాజు,పార్టీ శ్రేణులు విల్లూరి చక్రవర్తి దంపతులు జి కె రమేష్‌రెడ్డి, జోన్ 4 కమిషనర్ మల్లయ్యనాయుడు, ఏపిడి పుణ్యవతి, జనసేన టీడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గంటాను కలిసిన సింహాచలం ఈవో

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన వేండ్ర త్రినాధరావు ఆదివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సింహాచలం దేవస్థానం అభివృద్ధికి భక్తులకు సౌకర్యాల కల్పనకు కృషి చేయ్యాలని ఈసందర్భంగా ఇ.ఓ కు గంటా సూచించారు. సింహాచలం దివ్యక్షేత్రం ప్రణాళికపై దృష్టి సారించాలన్నారు. ప్రసాదాల తయారీకి ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నాయంగా విశాఖ డెయిరీ నెయ్యి ని శనివారం సీజ్ చేసిన నేపథ్యంలో ప్రసాదాల తయారీకి ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నాయంగా విశాఖ డెయిరీ నెయ్యి వాడుతున్నామని గంటాకు త్రినాధరావు వివరించారు. కార్పొరేటర్ పి వి నరసింహం , ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ఏఈఓలు ఎన్ ఆనంద్‌కుమార్ రమణమూర్తి, ఈఈ శ్రీనివాస్ రాజు, డీఈలురాంబాబు, హరిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మేనేజ్‌మెంట్‌లో 20 నెలల యంగ్ లీడర్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

2001లో ప్రారంభమైనప్పటి నుంచి మేనేజ్‌మెంట్ విద్యలో కొత్త బెంచ్ మార్క్‌లను నెలకొల్పడానికి ప్రసిద్ధి చెందిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రపంచానికి భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంలో మరో సంచలనాత్మక మార్గాన్ని 20నెలల ఐఎస్‌బి యొక్క పిజిపి వైఎల్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార దృశ్యం సాంకేతిక అంతరాయాలకు ప్రతిస్పందనగా రూపొందించబడిన వినూత్న అత్యాధునిక పాఠ్యాంశాల ద్వారా సమగ్ర అభ్యస అనుభవాన్ని అందిస్తుంది. ఎంట్రీలెవల్ నిపుణుల కోసం పిజిపివైఎల్ ప్రోగ్రామ్‌ను రూపొందించాము వారిని కార్యాలయంలో అసాధారణమైన సమస్యపరిష్కారాలు ఆవిష్కర్తలుగా మార్చడానికి పిజిపివైఎల్ ప్రోగ్రామ్‌ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు చేయడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు వారి విద్యార్థులు పని అనుభవం వివరాలతో పాటు చెల్లుబాటు అయ్యే జీఎంఏటి గ్రీ లేదా సిఏటి స్కోర్‌ను సమర్పించాలి. హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.ఐఎస్‌బి.ఈడు/ఈన్ఃస్టడీ-ఐఎస్‌బి/పోస్ట్-గ్రాడ్యూయేట్‌ప్రోగ్రామ్స్ /పిజీపివైఎల్.హెచ్‌టిఎంఎల్ కు లాగిన్ చేయండి.షార్ట్‌లిస్ట్ చేయబడిన విద్యార్థులను ప్రముఖ పరిశ్రమ అభ్యాసకులు, విద్యావేత్తలు సీనియర్ స్థానాల్లోని ఐఎస్‌బి పూర్వవిద్యావిద్యార్థులతో కూడిన ప్యానెల్ ఇంటర్వ్యూ చేస్తుంది.

## రంగిరీజు వీధి పట్టణ ఆరోగ్యకేంద్రం సందర్శన

మధురవాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



రంగిరీజు వీధి పట్టణ ఆరోగ్య కేంద్రం ను సందర్శించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను పర్యవేక్షించి వాక్సిన్ పోటెన్సియల్ గురించి , వ్యాక్సినేషన్‌కు ముందుగా, ప్రణాళిక వేసుకోవడం గురించి తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పిజగదీశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతీ ఒక్క ఎన్ఎం కూడా ముందుగా లబ్దిదారుల జాబితా వాక్సినేషన్ రోజున దగ్గర ఉంచుకోవాలని సూచించారు. రంగిరీజు వీధిలో గల 190సచివాలయంలో జరుగుతున్న వాక్సినేషణ్ కార్యక్రమాన్ని సందర్శించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేసారు. వారందరికీ అభయాప్‌లో ఐడిలు శతశాతం క్రియేట్ చేయాలని తెలియజేశారు. తదుపరి 1టౌన్ ప్రాంతంలో గల 1టౌన్ పట్టణ ఆరోగ్య కంద్రాన్ని సందర్శించి అక్కడ సిబ్బంది అందరికీ ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని సమయపాలన, పాటించాలని లీవ్ రిజిస్టర్ మూవ్మెంట్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ఆక్టివ్ సర్వేలేన్స్ ఆఫ్ మలేరియా డెంగ్యూకేసలు ఉన్నవో లేవో అని సర్వేలేన్స చేయలని తెలిపారు. నీటిని త్రాగాలని దోమలు లేకుండా నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని మురికి కాల్వలు ఎప్పటి కప్పుడు శుభ్రత చేయించుకోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలని ఆరోగ్య సిబ్బందికి , ప్రజలకు తెలియజేశారు. ఈసందర్శనలో బి నాగేశ్వరరావు, డెమో, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 'ఐఎఎస్ వన్' మోకాళ్ళ ఆర్థోస్కోపి సదస్సు

జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ఇండియన్ ఆర్థోస్కోపి సొసైటీ (ఐఎస్) వన్ మోకాళ్ళ ఆర్థోస్కోపి సదస్సును నగరంలోని నోవాటెల్‌లో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన డాక్టర్ అమీన్‌రజని (ముంబై),డాక్టర్ సందీప్ బిరరిస్ (ముంబై) డాక్టర్ ప్రహ్లాద్‌కుమార్ సింఘి (మధురై) మూడు విధాలుగా (ఏసిఎల్, మెనిస్కస్ మోకాళ్ళ ఆపరేషన్స్ లైవ్ సర్జరీస్‌ను నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన ఈ మోకాళ్ళ ఆపరేషన్స్‌లను మెడికవర్ హాస్పిటల్స్ నుంచి హోటల్ నోవాటెల్‌కు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వైద్యులకు అవగాహన కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు విభాగాలుగా విభజించి నిర్వహించిన ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 150 మంది ఆర్థోపెడిక్ వైద్యులు, 'ఐఎస్ వన్' ప్రతినిధలు, మెడికవర్ హాస్పిటల్స్ ఎపి రీజినల్ డైరెక్టర్ ఎస్.పద్మజ, సెంట్రల్ హెడ్ డాక్టర్ అరుణ్‌కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేంద్రబెండి పాల్గొన్నారు.'ఐఎస్ వన్' ఆర్గనైజింగ్‌కమిటీ డాక్టర్ పి.శివానంద, డాక్టర్ అస్లాం ఆరిఫ్, డాక్టర్ శ్రీధర్ గంగవరపు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ఆశిష్‌కుమార్ ఈ సదస్సును అత్యంత ఘనంగా నిర్వహించారు.

## అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యోగులందరికీ శిక్షణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి సంకేతం కావాలి అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవాన్ని పురుస్కరించుకుని కెఎఫ్‌సి హాస్పిటాలిటీ పరిశ్రమలో ఒక స్మారక అడుగు వేస్తోంది ఎందుకంటే ఇది వంద శాతం ఉద్యోగులకు సంకేత భాషా శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన భారతదేశంలో మొదటి క్యూఎస్ఆర్ 1200ప్లస్ రెస్టారెంట్లలో 240ప్లస్ నగరాల్లో విస్తరించి ఉన్న మొత్తం 17, ప్లస్ కెఎఫ్‌సి ఉద్యోగులు అలాగే బ్రాండ్ కార్పొరేటర్ కార్యాలయంల్లో పని చేసేవారు. ఈశిక్షణ కెఎఫ్‌సి ఇండియా క్షమత కార్యక్రమంలో భాగంగా ఉంది. రెస్టారెంట్లలో ప్రసంగం వినికిడి లోప ఉన్నవారికి సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది. 2026 నాటికి ప్రసంగం వినికిడి లోపం ఉన్న ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేయలని లక్ష్యంగా పెట్టుకుంది. సైన్ని ఉపయోగించి బ్రాండ్‌లు వంటకాల్లోని వ్యక్తులకు ఇష్టమైన ఆహార పదార్థాలను ఆర్డర్ చేయడం నేర్చుకునేలా చేస్తుంది. ఈ చొరవ గురించి కెఎఫ్‌సి ఇండియా పార్ట్‌నర్ కంట్రీస్ జనరల్ మేనేజర్ మోక్ష్‌చోప్రా మాట్లాడుతు మా కెఎఫ్‌సి క్షమత కార్యక్రమం ద్వారా వినికిడి లోపం ఉన్న కమ్యూనిటీకి సంభావ్య. అంతర్జీతీయ సంకేత భాషా దినోత్సవం సందర్భంగా వినియోగదారులు 54ప్రత్యేక దేనికైనా సందర్శించవచ్చు ఐఎస్ఎల్ లో కమ్యూనియేషన్ ప్రోత్సహిస్తున్నందున బృంద సభ్యులతో స్పీక్‌సైన్ నేర్చుకోవచ్చు అని ఆర్డర్ చేయడం ఎలాగో తెలుసుకోవడానికి ప్రత్యేక సంకేత భాష బకెట్‌లు సంకేత భాషా మెనులు కూడ సృష్టించబడ్డాయి.

## 27 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద పండుగ అమేజాన్ ఇండియన్ ఫెస్టివల్ సెప్టెంబర్ 27నుంచి ప్రారంభమవుతుంది. ప్రైమ్ సభ్యులకు ఇది 24 గంటలకు ముందుగా అందుబాటులో ఉంటుంది. అమెజాన్ డాట్ ఇన్ పై 25వేలుకి పైగా కొత్త ఉత్పత్తి విడుదలలు గోప్ప డీల్స్ భారీ రాయితీలు అందిస్తున్నారని ఆ సమస్త ప్రతినిధి చెప్పారు. శామ్‌సంగ్ రియల్మీనర్జో, వన్ ప్లస్, ఐక్యూ ఇంటెల్, సోనీ ప్లే స్టేషన్ హిందుస్తాన్ యూనిలీవర్ పి జి లోరియల్ టిసిఎల్ ఏసర్, గ్జియోమి ఐఫ్ బి ఉపకరణాలు ఫెర్రెరో, ఏరియల్ కుబేర్ ఇండస్ట్రీస్ , యురేకా ఫోర్బ్స్ సహా బ్రాండ్స్ నుంచి ఉత్తేజభరితమైన ఆఫర్ల కోసం కస్టర్లు ఎదురుచూడవచ్చు ఇంకా ఈ పండుగ సీజన్‌లో ఆమేజాన్ చిన్ని వ్యాపారాలకు ప్రత్యేకమైన డీల్స్ మరియు ప్రత్యేకంగా కూర్పు చేసిన ఎంపికపమై 70శాతం వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంటాయన్నారు. బ్యాంక్ ఆఫర్లు అమేజాన్ పే, ఎస్‌బిఐ డెబిట్, క్రెడిట్ కార్డ్స్ తో కస్టమర్లు పదిశాతం తక్షణ డిస్కౌంట్ ను పొందవచ్చునని తెలిపారు.

## క్రోంచెట్ స్క్వేర్స్ తయారీలో మహిళా మనోవికాస్‌కి మూడవసారి గిన్నిస్ రికార్డు

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మహిళా మనోవికాస్ వ్యవస్థాపకురాలు మాదవి సూరిభట్ల నేతృత్వంలో 450మంది అన్ని వయసుల చిన్నారులు యువతులు, మహిళలు వృద్దులతో కలిసి అతితక్కువ సమయంలో 58,112 క్రోంచెట్ స్క్వేర్స్ మహిళలు ధరించే నూలు వస్త్రం ను తయారు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. ఈసందర్భంగా నగరంలో ని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 58,112 క్రోచెట్ స్వేర్స్‌న్ను ప్రదర్శించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లండన్ ప్రతినిధి స్వప్నిల్ దంగారికర్ పరిశీలించ లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రొంచెట్ స్క్వేర్స్ గా గిన్నిస్ వరల్డ్ రికార్డును ధృవీకరించారు. అనంతరం ఏర్పటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధి ఇంటెక్ విశాఖ మాజీ కన్వీనర్‌మయక్‌కుమారి డియో, గౌరవఅతిధి క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ సెక్రటరీ డా.రేణుకరాణి, స్పెషల్ గెస్ట్ హెరిటేజ్ నారేటర్ వైజాగ్ జయశ్రీ హతన్గడి తో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేశారు. అనంతరం మాధవికి ధ్రువపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిన్నిస్ రికార్డు కోసం సాధారణంగా 20వేల క్రోంచెట్ స్క్వేర్స్ తయారి చేసి అతిపెద్ద ప్రదర్శనలను ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారని బృందాన్ని ప్రశంసించారు. వీటిని స్వెర్టర్స్ షాల్స్ తయారు చేసి నిరుపేదలు అనాథలకు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.తనకు వ్యక్తిగతంగా 8వ సారి , బృందానికి 3వ సారి గిన్నిస్ వరల్డ్ రికార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యసేవల లక్ష్యంతో గ్యాస్ట్రో ఇనిస్టిట్యూట్ ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో విశాఖలో డాక్టర్ మోహన్ వంశీ, మేనేజింగ్ డైరెక్టర్ నాగి (నార్త్ ఆంధ్రా గ్యాస్ట్రో ఇనిస్టిట్యూట్) గ్యాస్ట్రో ఇనిస్టిట్యూట్ స్థానిక జిల్లాపరిషత్ జంక్షన్, కృష్ణమందిరం దరిలో ఘనంగా ప్రారంభించారు. ఈ నాగి ఇనిస్టిట్యూట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా పద్మభూషణ్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి, వ్యవస్థాపకులు మరియు చైర్మన్, ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి డా.నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విశాఖలో తన శిష్యుడు గ్యాస్ట్రో ఇనిస్టిట్యూట్ పెట్టడం ఎంతో సంతోషం అని అన్నారు. నాగి డాక్టర్ మోహన్ వంశీ, మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ క్షణం తీరిక లేకుండా బిజీగా ఉండే డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తమ హ్యాస్పిటల్ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఆయన వారికి ప్రత్యేక కృతజ ఒతలు తెలిపారు. అన్ని ఆధునిక పరికరాల డయాగ్నస్టిక్, థెరపీటిక్, ఎండోస్కోపీ, కోలోనోస్కోపి, సిడియాట్రిక్ ఎండోస్కోపి తదితరవి కలిగి ఉందన్నారు. విశాఖలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా లండన్ ఐవిఎఫ్ సెంటర్ వార్షికోత్సవ సంబరాలు

### -కృతజ్ఞతలు తెలిపి ఆనందాలు పంచుకున్న తల్లిదండ్రులు

జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త





విశాఖపట్నంలోని లండన్ ఐవిఎఫ్ సెంటర్ 2015లో ప్రారంభమయ్యింది. ప్రారంభించిన అనతికాలంలోనే సంతానోత్పత్తి సంరక్షణ నిర్వహణలో పేరొందిన ప్రముఖ సంస్థగా రాణిస్తుంది.ఈ సెంటర్ తమ 9వ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా ఆదివారంనిర్వహించారు. ఈ వార్షికోత్సవ సంబరాల్లో లండన్ ఐవిఎఫ్ సెంటర్ యొక్క డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ అనన్య తోపాటు లండన్ ఐవిఎఫ్ సెంటర్ అందించిన చికిత్సలు ద్వారా సంతానం పొందిన తల్లిదండ్రులు వారి నవజాత శిశువులు నుండి 8 సంవత్సరాల వరకు వయసున్న వారి పిల్లలను తీసుకుని హాజరై తమ ఆనందానుభూతులను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా లండన్ ఐవిఎఫ్ సెంటర్ వారిచే' బేబీ ఫ్యాషన్ షో' వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ అనన్యతోపాటు గౌరవ అతిధిగా పాల్గొన్న డాక్టర్ టి.ఆర్.ధనలత లండన్ ఐవిఎఫ్ క్రానికల్స్ త్రైమాసిక మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ మాధవిలత, డాక్టర్ స్నేహలత,డాక్టర్ ఎన్.భూలక్ష్మి,డాక్టర్ మాధవిలత, డాక్టర్‌జి.తనూజ, డాక్టర్ మహాలక్ష్మి తదితరులు పాలుపంచుకున్నారు.పిల్లలు కలగాలని తపించిన తమ కలలను సాకారంచేసినందు పలువురు తల్లిదండ్రులు డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ అనన్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింహాచలం కార్యనిర్వహణధికారిగా బాధ్యతల స్వీకరణ

సింహాచలం, ప్రభాతవార్త:

సింహాచలం ఆలయ కార్యనిర్వహణధికారిగా నియమితులైన వాంద్రం త్రినాధ్‌రావు అప్పన్న స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇన్‌చార్జ్ ఈవో సుజాత సహాయ కార్యనిర్వహణధికారులు ఆనంద్‌కుమార్ రాజేంద్రకుమార్ రమణమూర్తి పిల్లా.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికి ముందుగా కప్పస్థంబం ఆలింగనము తదుపరి బేడా ప్రదక్షణ చేయించి స్వామివారి దర్శనము అనంతరం వేదపండితులచే వేద ఆశీర్వచనము చేయించారు. వీరికి స్వామివారి ప్రసాదాలను ఆలయ సహాయకార్యనిర్వహణధికారి ఆనంద్‌కుమార్ అందించారు. స్వామి వారి దర్శనంఅనంతరం దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ సుజాత ,ద్వారక తిరుమల కార్యనిర్వహణధికారిగా పనిచేసిన వెంద్రం త్రినాధ్‌రావు ఆదివారం సింహాచలంలో చార్జ్ తీసుకున్నారు. డిప్యూటీ కమిషనర్‌ఇన్‌చార్జ్ ఈవో సుజాత భాద్యతలు అప్పగించారు. అనంతరం ఆలయ అధికారలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు వైదిక సిబ్బంది ఆలయ పర్యవేక్షకులు రమణ పాలూరి నర్సింగరావు ఆలయ పిఆర్‌ఓ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## 65 డబ్బాల నెయ్యి సీజ్

సింహాచలం, ప్రభాతవార్త:

సింహాచలం దేవస్థానం స్టోర్స్ ప్రసాదాల్లో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు నేపథ్యంలో 65 డబ్బాలు నెయ్యిని ఆహార అధికారలు సీజ్ చేశారు. గంట.శ్రీనివాసరావు దేవస్థానం తనిఖీలు నిర్వహించిన అధికారలు పై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే ఈ మేరకు దేవస్థానం స్టోర్‌లో ఉన్న నెయ్యి శాంపిల్స్ సేకరించి డబ్బాలు సీజ్ చేశారు. ప్రస్తుతం దేవస్థానం వద్ద సుమారు 70 వేల లడ్డు ప్రసాద్ నిలువ ఉంది. మరో రెండు రోజులు వరకు ఇబ్బంది లేదని అధికారలు వెల్లడించారు. దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న విశాఖ డైరీ నుండి 100 డబ్బాలనీ కోనుగోలు చేసేందుకు దేవస్థానం సిద్ధమైంది.ఇందుకు సంబందించిన దస్త్రంపై ఈవో త్రినాధ్‌రావు తొలి సంతకం చేశారు.

## చండీ సహిత సుదర్శన యాగంలో పోలీస్ కమిషనర్

ఆరిలోవ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



నగరంలోని ఆరిలోవ తోటగరువు ఎర్ని దుర్గామాంబ ఆలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న సుదర్శన యాగంలో ఆదివారం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనను చండీ సహిత సుదర్శన యాగం నిర్వాహకులు పూర్ణ కలశతో ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితుల వేదమంత్రాలతో యాగంలో చండీమాతకు పూజలు చేశారు. అనంతరం బాలబాను అర్చక మరియు పురోహిత సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోశ్యుల కామేశ్వర శర్మ, మావుడూరు కిషోర్ కుమార్ శర్మ, వ్యవస్థాపకులు వెంకటరమణ శర్మ పోలీసు కమిషనర్‌ను ఘనంగా సత్కరించారు.

## ఏం సాధించిందని ..ఇది మంచి ప్రభుత్వం నిర్వహణ





పాడేరు, సెప్టెంబర్22,ప్రభాతవార్త:

రాష్ట్రంలో టిడిపి,బిజెపి,జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతున్న సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అంటూ సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం మంచిదా చెడ్డదా ఏం చేస్తుందని చెప్పాల్సింది ప్రజలని మనం డబ్బా కొట్టుకోవడం కాదని పాడేరు మాజీ ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు.ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడారు.కూటమి ప్రభుత్వం ఏరకంగా మంచి ప్రభుత్వంగా ఉందని వైసిపి తరుపున ప్రశ్నిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అని చెప్పి అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వంపై బురద జల్లి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పధకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏ హామీ నెరవేర్చిందని భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రసాదం లడ్డులో నాణ్యతలోపించిందనే దానిపై సిబిఐ చేత విచారణ చేయించాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి సీదరి మంగ్లన్నదొర,సర్పంచులు రాంబాబాబు ఎంపిటిసిలు,వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు చెల్లించాలని కార్పొరేటర్లకు వినతి

ఆరిలోవ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



జీవీయంసీ మంచి నీటి సరఫరా, ఇంజనీరింగ్ విభాగం పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు కౌన్సిల్ తీర్మానం ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని జీవీయంసీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 9వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ స్వాతిదాస్, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్, 13 వార్డు కెల్ల సునీత సత్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు గతంలోవలె ఎస్ఎస్ఆర్, ఎస్ఎంఆర్ రేట్లు ప్రకారం వేతానాలు చెల్లించేవారని, కానీ గత నాలుగెళ్ళగా నీటి సరఫరా, ఇంజనీరింగ్ సెక్షన్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.810/ లు మాత్రమే జీతం పెరిగిందన్నారు. ప్రస్తుతం రూ.15 వేలు జీతంలో ఈపీఎఫ్, ఈఎస్ఐసి మినహా చేయుగా చేతికి 13 వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఆకాశాన్ని తాకుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో కుటుంబ సభ్యులతో కలిసి రెండు పూటల భోజనానికి సరిపోని పరిస్థితి ఉందని వాపోయారు. జీవీయంసీ కార్పొరేటర్లు ఇప్పటికైనా స్పందించి కౌన్సిల్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, బొట్ట రాజేష్, శ్రీను, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


## వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, MUNJETI VISHALAXHI W/o PILLA NAREEN KUMAR, R/o 14-161, VIDYA NAGAR, CHINAMUSHIDIWADA, VIZAG changing my name from MUNJETI VISHALAXHI to PILLA VISHALAKSHI W/O PILLA NAREEN KUMAR henceforth being called as **PILLA VISHALAKSHI** for all purposes. (Ro.No.24810)

★ I, BATTULA NAGESWARA RAO S/o BATHULA KRISHNA MURTHY, R/o 2-192, KAJULURU CENTRE, GOLLAPALEM, EAST GODAVARI, changing my name from BATTULA NAGESWARA RAO to BATHULA NAGESWARA RAO S/o BATHULA KRISHNA MURTHY henceforth being called as **BATHULA NAGESWARA RAO** for all purposes. (Ro.No.24815)

★ I, BATTULA RAMAKRISHNA S/o BATHULA NAGESWARA RAO, R/o 5-19, KAJULURU CENTRE, GOLLAPALEM, EAST GODAVARI, changing my name from BATTULA RAMAKRISHNA to BATHULA RAMAKRISHNA S/o BATHULA NAGESWARA RAO henceforth being called as **BATHULA RAMAKRISHNA** for all purposes. (Ro.No.24818)

★ I, BATTULA SOWJANYA W/o BATHULA RAMAKRISHNA, R/o 5-19, KAJULURU CENTRE, GOLLA PALEM, EAST GODAVARI, changing my name from BATTULA SOWJANYA to BATHULA NAGA SOWJANYA W/o BATHULA RAMAKRISHNA henceforth being called as **BATHULA NAGA SOWJANYA** for all purposes. (Ro.No.24819)

### FOR SALE

★ **2 BHK (940 sft)** Flat in 4th Floor, West Facing, Sector 9, MVP Colony for Sale. 5 year old. Genuine Buyers only. Contact: **6309119453.** Brokers Excuse. (Ro.No.24646)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 23 సెప్టెంబరు, 2024


## 3000 మందికి స్వీట్ బాక్సుల పంపిణీ

- సూర్య పవర్ ట్రీ పీపుల్ సోలార్ సంస్థ అధినేత ఎం. చంద్రబోస్ ఆధ్వర్యంలో..
- హాజరైన తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు


6లో

## రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యం


9లో

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

## 33వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

- పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


6లో

## మారేడుమిల్లి పర్యాటకంలో విషాదం

- జలతరంగిణి జలపాతం వద్ద ఐదుగురు మెడికల్ విద్యార్థుల గల్లంతు

9లో



## ప్రజల ఆకాంక్షలు అందుకునేలా పాలన

- మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- 8 వ వార్డు ఎండాడలో ఇది మంచి ప్రభుత్వం నిర్వహణ


6లో

## కంబాలకొండ ట్రెక్కింగ్ పార్కులో స్వచ్ఛత హీ సేవ

- విశాఖపోర్టు అథారిటీ ఆధ్వర్యంలో
- ఉత్సాహంగా పాల్గొన్న పోర్ట్ సిబ్బంది క్రీడా విభాగం, వివిధ క్రీడా పాఠశాలల విద్యార్థులు, జిల్లా అటవీశాఖ సిబ్బంది


6లో

## ప్రాణం ఉన్నంత వరకు టిడిపితోనే..

- లంకవానిపాలెం గ్రామ టిడిపి అధ్యక్షుడు దేముడుబాబు
- నడవలేని స్థితిలో ఉన్నా .. కనీసం పట్టించుకోని ఏ నాయకుడు


6లో

## గంటాను కలిసిన సింహాచలం నూతన ఈవో


6లో

## దెబ్బతిన్న ఇళ్లకు రూ. 10 వేలు సాయం

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- తహసీల్దార్, ఎంపిడివోల దృష్టికి తేవాలని ఆదేశం


9లో

## చాపరాయికి పర్యాటకుల తాకిడి


8లో

## చింతూరులో మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా ర్యాలీ


9లో

## నేడు అల్పపీడనం... భారీ వర్షాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 22,

ప్రభాతవార్త

అల్పపీడనం...సోమవారం భారీ వర్షాలు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది దీని ప్రభావంతో సోమ, మంగళ వారాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది మన్యం, అల్లూరి ఎన్టీఆర్, ఏలూరు, పల్నాడు రాయలసీమ, ప్రకాశంలో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. విజయనగరం శ్రీకాకుళం, వైజాగ్, కోనసీమ, కృష్ణా, బాపట్ల , నెల్లూరు జిల్లాలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది.




## జివిఎంసిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- నగర మేయర్ హరి వెంకటకుమారి, కమిషనర్ సంపత్ కుమార్


8లో

## ఇసుక అక్రమ తరలింపు

- పట్టుబడిన వాహనాలు, జరిమానా విధింపు


9లో

## ఎసైన్డ్ ' ఫ్రీ ' హెూల్డ్ భూముల విచారణకు అధికారిక బృందాలు

**గత ప్రభుత్వం సమీకరించిన భూములు పైన ఆరా**
**నేడు ఆనందపురంలో విచారణ బృందాలు పర్యటించే అవకాశం**

ఆనందపురం, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



వివాదస్పదమైన అసైన్డ్ ఫ్రీ హెూల్డ్ భూములు, కాలనీ ఇల్లు కోసం సమీకరించిన భూముల వ్యవహారములో వాస్తవాలను వెలికి తీయడానికి కూటమి ప్రభుత్వం తాజాగా ఉన్నతాధికారులతో కూడిన విచారణ బృందాలను ఏర్పాటు చేసింది. సీ సీ ఎల్ ఏ ఆదేశాల మేరకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాలో 8 విచారణ బృందాలను ఏర్పాటు చేయగా ఆనందపురం మండలానికి మూడు పద్మనాభ మండలానికి రెండు చొప్పున బృందాలను కేటాయించారు. గత ప్రభుత్వం హయాంలో అధికార పార్టీ నేతలు' ఫ్రీ హెూల్డ్ ' ముసుగులో డి పట్టా భూములను పేదల వద్ద కారు చౌకగా కొట్టేసారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో తాజాగా విచారణ జరపాలని నిర్ణయించారు. డి పట్టా భూములను ఫ్రీ హెూల్డ్ చేయడంతో నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీంతో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములకు క్రయ విక్రయాలు జరుపుకునే అవకాశం కలిగింది. దీంతో అప్పటి ప్రభుత్వం లోని కొంత మంది నాయకులు రైతులు వద్ద తక్కువ ధరకు ముందస్తు ఒప్పందాలు చేసుకొని ఫ్రీ హెూల్డ్ అయిన వెంటనే రిజిస్ట్రేషన్లు చేయించుకొని భూములను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ బృందాలు ఆనందపురం మండలంలో పర్యటించే అవకాశం ఉందని అధికారులు తెలిపాయి. ఆనందపురం మండలంలో రామవరం, గోరింట, ముకుందపురం, వెల్లంకి, కనమాం గ్రామాలలో 140.49 ఎకరాల డీ పట్టా భూములను ఫ్రీ హెూల్డ్ చేశారు. గండిగుండం, చందక-1, చందక-2, ఎన్ జి ఆర్ పురం, దబ్బంద, గిడిజాల-2, గిడిజాల -3 రెవెన్యూ గ్రామాలలో 35 . 12 ఎకరాల భూములను కాలనీ ఇళ్ల కోసం సమీకరించారు. వీటి పై విచారణ జరపడానికి విఎంఆర్ డిఏ ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డిని నియమించారు. అలాగే ఆనందపురం, కోలవానిపాలెం, పందలపాక, చందక, పేకేరు గొట్టిపల్లి, గిడిజాల, శొంఠ్యం మామిడిలోవ గ్రామాలలో 134.06 ఎకరాలకు ఫ్రీ హెూల్డ్ చేశారు. తంగుడిబిల్లి గ్రామంలో 59 . 24 ఎకరాలను సమీకరించారు. వీటిపై విచారణకు విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ నియమించారు. అలాగే గండిగుండం, భీమన్నదొర పాలెం గ్రామాల పరిధిలో 133. 21 ఎకరాలకు ఫ్రీ హెూల్డ్ చేశారు. రామవరం, గొట్టిపల్లి, జగన్నాధపురం, బాకురుపాలెం, మామిడిలోవ, గిడిజాల గ్రామాలలో 42 .22 ఎకరాలను సమీకరించారు. వీటిపై విచారణకు వి ఎం ఆర్ డి ఏ కార్యదర్శి కీర్తిని నియమించారు. అలాగే పద్మనాభ మండలంలోని అయినాడ, బుడ్డివలస అగ్రహారం, నరసాపురం, తిమ్మాపురం గ్రామాల పరిధిలో 74 . 81 ఎకరాలకు ఫ్రీ హెూల్డ్ చేయగా తునివలస, రెడ్డిపల్లి, తుని వలస-2 గ్రామాలలో 27. 73 ఎకరాలను సమీకరించారు. వీటిపై విచారణ చేయడానికి దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి మాధవి ని నియమించారు. అలాగే కోరాడ, కొవ్వాడ, పెంట, మద్ది, పాంద్రింకి, తునివలస గ్రామాలలో 70 . 93 ఎకరాలను ఫ్రీ హెూల్డ్ చేశారు. నేరెళ్ళవలస, రెడ్డిపల్లి -1 గ్రామాలలో 25 . 81 ఎకరాలను సమీకరించారు. వీటిపై విచారణకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీతారామమూర్తిని విచారణ అధికారిగా నియమించారు. ఈ బృందాలు నేరుగా భూములు పొందిన రైతులను కలిసి వారి వద్ద నుంచి పలు వివరాలు సేకరిస్తారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి భూములు ఎవరి వద్ద ఉన్నాయి అన్న విషయాలను సేకరించి పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదికలను అందజేస్తారు.

## వెంకటాపురంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

ఆనందపురం, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త




ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిధి వెంకటాపురం గ్రామంలో ఆదివారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ద్వారా స్వచ్ఛభారత్ మిషన్ కి ప్రచారం చేస్తామని తమ ఇళ్లను, వీధులను, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేష్ బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ చిట్టి బాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం పొందుతామని భావించే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు మండల స్థాయి అధికారులు సిబ్బంది వారి వారి కార్యాలయాలను శుభ్రం చేసుకున్నారు నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో సీఐ కె కుమారస్వామి ,ఎస్సై సన్నిబాబు, ఎండిఓ వి .శ్రీనివాసరావు ,ఈవో పి ఆర్ డి సత్యనారాయణ ,ఏవో దెందుకూరు సీతారామరాజు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జిలాని బేగం ,ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాలలో వారి ఆధ్వర్యంలో శుభ్రం చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఆయా గ్రామాల్లో కార్యదర్శి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితోపాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పి శెట్టి,వెంకటేష్ పలువురు సర్పంచులు ,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో స్వచ్ఛత హీ సేవ..

నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త




స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలంలో గల అన్ని పాఠశాలలలో స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పాఠశాలలోని తరగతి గదులను ,పాఠశాల పరిసరాలను ,ఆఫీస్ గదిని, ల్యాబ్ గదులను, లైబ్రరీ గదులను చక్కగా శుభ్రపరిచారు. పాఠశాల ఆవరణలో గల పిచ్చి మొక్కలను, వ్యర్థాలను తొలగించి అందంగా తయారు చేసారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారిని బి. శకుంతల హాజరైనారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొడిచెర్ల లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని .పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసిరి. ప్రత్యేక అవసరాల గల విద్యార్థులతో సమావేశమై వారితో సంభాషి%%చి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారు పరీక్షలను ధైర్యంగా రాయడానికి తగు సూచనలు చేసినారు. ప్రత్యేక అవసరాల విద్యను బోధించే ఉపాధ్యాయిని షేక్ యాస్మీన్ మెయింటెన్ చేస్తున్న రిజిస్టర్లు అన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నరేష్ , వేమగిరి నూకరాజు , గొడిచెర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నక్కపల్లిలో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ తాసిల్దార్ అంబేద్కర్

నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

జిల్లాలో నక్కపల్లి మండలం లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ సోమవారం నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తాసిల్దార్ అంబేద్కర్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ జయరాం ఈనెల 23న ఉదయం 10-00 గంటలకు నిర్వాసితుల నుంచి వినతుల స్వీకరించడం జరుగుతుందని ఇవి నక్కపల్లిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని, భూమిసేకరణలో నష్టపరిహారం అందని రైతులు వారి వద్ద ఉన్న పూర్తి డాక్యుమెంట్ ఆధారాలతో హాజరు కావాలని తాసిల్దార్ కోరారు. సోమవారం ఉదయం 10-00 గంటల నుండి, జెడ్.ఎమ్.,ఏపీఐఐసీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

మండలంలోని కించుమండ(గ్రామానికి చెందిన కిరిసాని రామారావు శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం బొర్రా గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్ఎం గా పనిచేస్తున్న రామారావు విధులు ముగించుకుని ఇంటికి వచ్చి నిద్రిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించగా ఆయన మృతికి పలువురు ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

## పాడేరులో బీజేపీ సభ్యత్వ నమోదు ముమ్మరం :

**బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర సభ్యత్వ సహ ప్రభావారి రవికుమార్ పెనుమాక :**

పాడేరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



పాడేరు లో బీజేపీ సభ్యత్వం ముమ్మరం చేసినట్టు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బీజేపీ మైనారిటీ మోర్చా సభ్యత్వ రాష్ట్ర సహ ప్రముఖ్ రవికుమార్ పెనుమాక తెలిపారు, ఆదివారం పాడేరు మండల సభ్యత్వ ప్రముఖ్ లు కుదుముల వెంకట రమణ, లకే అబ్బాయి దొర లతో కలిసి పాడేరు మండలం ,దోకులూరు, బర్సింగి, బురుగుపుట్టు,గుజ్జెలి రాములపుట్టు,ఎం మోదా పుట్టు లో బీజేపీ ఆఫ్ లైన్ ,ఆన్లైన్ సభ్యత్వం చేశామని రవి కుమార్ తెలిపారు, గిరిజన ప్రాంతాలలో అన్ని వర్గాలకు బీజేపీ సముచితమైన స్థానం ఇస్తుంది అన్ని ఆయన తెలిపారు.

## జివిఎంసిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి. - జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్.**

విశాఖపట్నం,సెప్టెంబర్, 22, ప్రభాతవార్త




మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ )కార్యక్రమం" సెప్టెంబర్ 23 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## అర్ధరాత్రి చోరీలు-లబోదిబో అంటున్న బాధితులు

గాజువాక, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



తాళం వేసిన ఇళ్లను,చీకటి ప్రదేశాలను టార్గెట్ చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా బంగారాన్ని,ఇంటి బయట ఉన్న వాహనాలను,విలువైన వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరిస్తున్నారు. అర్ధరాత్రి అయితే చాలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడుతున్నారు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి పారిశ్రామిక ప్రాంతంలో మల్కాపురం,ప్రకాశనగర్, శ్రీహరిపురం,జనతాకాలనీ, గుల్లల పాలెం వుడాకాలనీ,ఎక్ససర్వీస్ మెన్ కాలనీ లలో తరచూ చోరీలు జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఫిర్యాదులు చేసిన స్పందన కరువవడంతో దొంగలు మరింత రెచ్చి పోతున్నారు. అవగాహన కల్పించక పోవడం, నిఘా అధికారులు అటుగా చూడకపోవడంతో యాదేచ్ఛగా దొంగలు రెచ్చి పోతు సవాల్ విసురుతున్నారు. కొన్ని చోట్ల అర్ధ రాత్రి వరకు పాన్ షాప్ లు తెరిచి ఉండడంవలన అక్కడ గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ మాటు వేస్తూ అనంతరం చోరీ లకు తెగబడుతున్నారని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుల్లల పాలెం లోని ప్రభుత్వ మీ సేవ కార్యాలయంలో విలువైన వస్తువులు కంప్యూటర్స్, ఏసీలు, ఫర్నిచర్,ఇన్వెర్టర్స్ తదితర వస్తువులు దొంగలు పాలైన కనీసం విచారణ సైతం పక్కన పెట్టేసారు. ప్రస్తుతం అది బూతుబంగ్లా తయారై ఆక తాయులకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. హైమావతి నర్సింగ్ హెూమ్ డాక్టర్ సతీమణి వద్ద దొంగలు 3తులాల బంగారం చోరీ కి పాల్పడిన ఇంతవరకు రికవరీ జరగలేదు. మల్కాపురంలో ఇంటిముందున్న వాహనాలు సైతం దొంగలు తస్కరించిన,వాహనాలలో పెట్రోల్ దొంగిలించిన అతి గతి లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనతా కాలనీ లో ఒక స్కూల్ మాస్టర్ ఇంటిలో 30తులాల బంగారాన్ని దొంగలు చోరీకి పాల్పడిన ఇంతవరకు జాడలేదని బాధితులు ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. ఆగష్టు 12వ తేదీన ఎక్ససర్వీస్ మెన్ కాలనీలో ద్విచక్ర వాహనం ఏపీ 29 ఎస్ జెడ్ 3483 వాహనం చోరీ కి గురైందని భాదితుతుడు వెంకటరమణ ఆగష్టు 14వ తేదీన మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఆచూకీ కనిపెట్టకపోవడంతో బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. స్టేషన్ పరిధిలో ప్రతీ రోజు ఏదొక చోట దొంగలు సవాల్ విసురుతున్న అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. తాజాగా శనివారం అర్ధరాత్రి శ్రీహరిపురం గుల్లలపాలెం వుడాకాలనీ ఎం ఐ జి 1/132 ఇంటి ముందు బైక్ నెం ఏ పి 04యు 4296 2లక్షల విలువైన పల్సర్ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. దింతో వాహన యజమాని జుత్తు సోమేశ్వరరావు లబోదిబో అంటూ పోలీసులను ఆశ్రహించాడు.రాత్రి అయితే ఎం ఐ జి వాసులు బిక్కు బిక్కు మంటూ ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. నేరం జరిగిన తరవాత అధికారులు అడావిడి తప్ప,ముందుగా నేర నియంత్రణ కు తగు చర్యలు చేసిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్టేషన్ పరిధిలో పలు చోట్ల ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు సైతం నిద్రపోతున్నాయని, ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన కొన్ని ఆకాశం దిక్కు చూస్తున్నాయని బాధితులు విమర్శిస్తున్నారు. స్టేషన్ లోనే నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయని ఇక స్థానికులకు రక్షణ ఎలా ఉంటాదని కొంతమంది వాపోతున్నారు. ఇప్పటికైనా నేర నియంత్రణ విభాగం అధికారులు నిఘా పెట్టాలని,నేరాలను నియంత్రించాలని బాధితులకు అండగా నిలవాలని, న్యాయం చేయాలని స్థానికులు,పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## గుండెపోటుతో మృతిచెందిన హెచ్‌సి కంఠ శ్యామసుందర్రావు 1990 బ్యాచ్ ఆర్థిక సహాయం:

పాడేరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



1990 బ్యాచ్ హెచ్ సి 1136. కంఠ శ్యామసుందర్రావు గుండెపోటుతో పాడేరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే.పాడేరు పోలీస్ స్టేషన్ లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తున్న కంఠ శ్యామసుందర్రావు పార్థివ దేహాన్ని తన స్వగ్రామమైన అరకు ప్రాంతానికి అంత్యక్రియలు నిమిత్తం తలించారు.ఈ అంత్యక్రియలకు 1990 బ్యాచ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బ్యాచ్ చెందిన శ్యామసుందర్రావు పార్థివా దేహాన్ని 1990 బ్యాచ్ చెందిన హెచ్ సి లు టి. బాబురావు,సి హెచ్ సింహాచలం,వల్లభ నాయుడు, మోహన్, జలంధర్,ఎస్ఐ సింహాచలం సందర్శించి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. శ్యామసుందర్రావు మరణం తీరని లోటన్నారు.అనంతరం మృతిని భార్యకు 1990 బ్యాచ్ 14 మంది హెచ్ సి లు కొంత ఆర్థిక సహాయం అందజేశారు.

## చాపరాయికి పర్యాటకుల సందడి

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి కుటుంబ సమేతంగా పర్యటకులు తరలివచ్చారు. పర్యాటక ప్రాంతాలు అంజోడా సిల్క్ ఫారం, చాపరాయి జలపాతం తిలకించేందుకు రావడంతో పర్యాటకులతో సందడి నెలకొంది. దీంతో ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులు హార్దిక ఆసరా లభించింది. గిరిజనులు వేస్తున్న దింసా నృత్యాలను పర్యటకులు చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. వారితోపాటు పర్యటకులు కూడా దింసా నృత్యాన్ని చేపట్టారు.

## తప్పుదోవ పట్టించేందుకే 'కూటమి'లడ్డు రాజకీయం...!

**జగన్ దిష్టిబొమ్మ దగ్ధం అవగాహనా లోపమే- ఎంపీపీ బడుగు రమేష్**


కొయ్యూరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



అధికారంలోనికి వచ్చి వంద రోజులు గడుస్తున్నాసరే ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే టీటిడి లడ్డు రాజకీయాన్ని తెరపైకి తెచ్చిందని ఎంపీపీ బడుగు రమేష్ ఆరోపించారు. హిందువులు పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు లో కల్తీ జరిగిందంటూ సీఎం చంద్రబాబు కొత్త వాదన తెరపైకి తెచ్చి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఎంపీపీ బడుగు రమేష్ ఎద్దేవా చేశారు. జూలై 9న లడ్డు శాంపిల్స్ పరీక్షకు పంపి, 23న రిజల్ట్ వస్తే ఇంతవరకు నిజనిర్ధారణ కమిటీ వేయకుండా కూటమి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ఎంపీపీ ప్రశ్నించారు. లడ్డును సాంప్రదాయబద్ధంగా ఒక ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన వ్యక్తులే తయారు చేస్తారని దానిలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండబోదని కూటమినేతలకు తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. లడ్డులో ఆవు నెయ్యికి బదులు గొడ్డు కొవ్వు, చేపనూనెతో అవినీతి జరిగితే టీటీడీ నుంచి రావాల్సిన ప్రెస్ నోట్, టిడిపి కార్యాలయం నుంచి రావడం ఏమిటని? ఆయన అనుమానం వ్యక్తం చేశారు. లడ్డులో జరిగిన కల్తీపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేస్తూనే, దీనిపై అవగాహన లేని కొంతమంది అవగాహన లేని కూటమినేతలు మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డులో కల్తీ జరిగితే జగన్ ప్రమేయం ఎలా ఉంటుందని, ఆ మాత్రం కూడా టిడిపి నేతలకు తెలియదా? అని ఎంపీపీ ప్రశ్నించారు.తాము తలుచుకుంటే మండలంలోని గ్రామ గ్రామంలో సీఎం చంద్రబాబు దిష్టిబొమ్మలు దగ్ధం చేయాలని పిలుపునియ్యగలమని ఎంపీపీ బడుగురమేష్ హెచ్చరించారు.

## కాశింకోటలో కుమ్మరి శాలివాహన ఆత్మీయ సభ

కసింకోట సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో జరిగిన అనకాపల్లి జిల్లా కుమ్మరి శాలివాహన సోదరి సోదరీమణుల ఆత్మీయసభ ఆదివారము జరిగింది.ఈ సమవేశంలో ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు పెద్దలు కొణతాల రామకృష్ణ గారు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు , బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు గారు పాల్గొన్నారు.ఈ సంధర్బంగా చేతి వృత్తుల వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కుమ్మరి శాలివాహన సంఘ భవనం నిర్మాణం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారికి మట్టి గ్లాసును బహుమతిగా అందజేశారు.వారిని సంఘం నాయకులు సత్కరించారు.

## మామిడిలోవలో 70 మంది రక్తదానం

ఆనందపురం, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త




భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని మామిడిలోవలో రక్తదాన శిబిరం నిర్వహించారు . శ్రీ సత్యసాయి సేవా సంస్థలు (విశాఖపట్నం జోన్-4) ఆధ్వర్యంలో సాయి భక్తులు బలిరెడ్డి పెంటయ్య, బలిరెడ్డి అప్పల రాము, కోరుకొండ సంతోష్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో ముగ్గురు యువతులతో సహా 70 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర సేవాదళ్ జాయింట్ కో-ఆర్డినేటర్ డి. రాఘవ రావు మాట్లాడుతూ రక్తదానం వలన ఎంతోమందికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని చెప్పారు. దాతలు నుంచి రక్తాన్ని ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ డాక్టర్ ఎస్ దివ్యవాణి బృందం సేకరించింది. ఈ కార్యక్రమంలో జోన్ -4 కో-ఆర్డినేటర్ మానాపురం సత్యసాయి కుమార్, సేవా సంస్థలు జిల్లా మెడికల్ కో-ఆర్డినేటర్ బి. సాయికుమార్, వివిధ భజన మండళ్ల కన్వీనర్లు, దేవుడు బాబు, అప్పలరాజు, కోరాడ తమ్ము నాయుడు, ఆనందపురం భజన మండలి సేవాదళ్ కోఆర్డినేటర్ కొట్యాడ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఏం ఒరగబెట్టారో...?

**ఎంపీపీ బడుగు రమేష్‌కి కూటమినేతల సూటి ప్రశ్న**

కొయ్యూరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



వైసీపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఏం ఒరగపెట్టారో ? ఎంపీపీ బడుగు రమేష్ చెప్పగలరా? అని మండల కూటమినేతలు, టీడీపీ నేత తోట దొరబాబు, బిజెపి నేత మెడిబోయిన చక్కర్రావు ప్రశ్నించారు. ఆదివారం వారు టిడిపి నేత బేతాళ అప్పారావుతో కలిసి మాట్లాడుతూ-వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఏం చేశారు? మోసం మోసం చేయలేదా? అని ప్రశ్నించారు. 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రూ.200 పెన్షన్ రూ.2000లకు పెంచిన విషయం గుర్తు చేశారు. వైసీపీ మాత్రం 2019లో మాయ మాటలు చెప్పిరూ.2000 పెన్షన్ని రూ. 3వేలు చేయడానికి 5 సంవత్సరాలు పట్టిందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.3000 పెన్షన్ నీ ఒకేసారి రూ.1000 పెంచి ఫస్ట్ తారీఖునే ఇంటి వద్ద పంపిణీ చేస్తుంటే కనబడలేదా? అన్నారు. వైసీపీ అధికారంలోకి రావడానికి ముందు ఇద్దరు పిల్లలకు అమ్మఒడిస్తానని చెప్పి, ఒక్కరికే ఇచ్చిన మాట వాస్తవం కాదా? అని ఎద్దేవా చేశారు వైసీపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజా వేదికనే కూల్చారన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడు రూ. 5లకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ని కూల్చేశారన్నారు.మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 100 అన్న క్యాంటీన్లు పెట్టి ప్రతి పేదవాడికి రూ. 5లకే భోజనం పెడుతున్నామన్నారు.అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ మీద పెట్టడం ఒక చరిత్ర అని తెలుసుకోవలన్నారు. ఎంపీపీ గా ఉండి ఈ మూడు సంవత్సరాల్లో ఏమి అభివృద్ధి చేశారో? బడుగు రమేష్ చెప్పాలని కూటమినేతలు డిమాండ్ చేశారు.

## వరద పరిహారం అందరికీ ఇవ్వాలి బీజేపీ డిమాండ్



చింతూరు, సెప్టెంబర్, 22 ప్రభాతవార్త

వరదపరిహారం అందరికీ అందేలా చూడాలని బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల బీజేపీ అధ్యక్షులు రమణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓలు చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి పాలన పోయినా ఇంకా ఆ మబ్బు వీడని అధికారులు జిల్లా కలెక్టర్ ను,ఐటిడిఏ పిఓ ను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. చింతూరు మండలంలో గత జులై నుండి ఇప్పటివరకు శబరి నది పరివాహక ప్రాంతంలో మూడుసార్లు వరదల సంభవించి రైతులు పంటలు నష్టపోయారు. వందరోజుల పని లేక, చేయడానికి కూలి లేక, ఆటో కార్మికులు చింతూరు చుట్టూ నీరు చేరడంతో ఆటోలు నడవక,సంతకు వెళ్లాల్సిన చిరు వ్యాపారులు వ్యాపారాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యారు. చింతూరులో కొంతమందికి మాత్రమే రాశారని, చింతూరు ఊరు మొత్తంలో ఉన్న ప్రజలకు జీవనభృతి, ప్రభుత్వం నుంచి రావలసిన,ఆర్థిక సహాయం 10 వేలు నష్టపరిహారాన్ని అందరికీ అందేటట్లు చూడాలని కోరారు. అందరికీ అందకపోతే తాము ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్తామని, అధికారులు వైసిపి పార్టీ మబ్బు వీడి ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు. విషయంలో తాము ఐటీడీఏ పీఓకి సమస్యను వివరించామని తెలిపారు. ఇందుకు విరుద్ధంగా చేసే అధికారులపై తాము ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

ఆనందపురం, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



మండలంలోని బోయిపాలెం, గంభీరం గ్రామాల్లో ఆదివారం త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక (విజయరాంపురం) కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత పై ప్రచారం నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలపై ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుందని అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు త్రినాధ రావు, సభ్యులు సురేష్ , శ్రీనివాసరావు, రాజు, సంతోష్, లక్ష్మి, బంగారు నాయుడు పాల్గొన్నారు.

## ఉద్దండపురం జాతీయ రహదారిపై యువకుడు మృతి..



నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై శనివారం అర్థ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. వివరాలలో ఉన్నాయి ఉద్దండ పురం గ్రామానికి చెందిన ఆవాలు దుర్గారావు రోడ్డు దాటుతుండగా అదుపుతప్పిన కారు అతి స్పీడ్ గా వచ్చి బలంగా ఢీకొట్టింది. గాయపడిన దుర్గారావును చికిత్స నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందినట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు స్థానిక విలేకరులకు తెలిపారు. సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో హెచ్ సి వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం పాలన అద్భుతం..

**జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి "బోడపాటి"**

నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 రోజుల ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం పాలన అద్భుతమ ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎన్ డి ఎ ప్రభుత్వం 100 రోజు లు పూర్తి చేసుకున్న సందర్భంగా జన సైనికులు ఏర్పాటు చేసిన కేకు ను శివదత్ కట్ చేసారు. ఈ సందర్భంగా శివదత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సామాజిక పెన్షన్ల పెంపు, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశా రన్నారు. దేశ చరిత్ర లోనే గ్రామ పంచాయ తీలకు 2 వేల కోట్లు విడుదల చేసి పంచాయితీలకు పునరుజ్జీవం కల్పించిన ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు శివదత్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పవన్ నిర్వహిస్తు న్న పంచాయతీరాజ్ శాఖ ద్వారా రాష్ట్రం లోని 13, 326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచం రికార్డు సాధించటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పోల వరంకు 12,500 కోట్ల రూపాయలు, రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి తీ సుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వాని కి దక్కుతుందన్నారు. ఇప్పటికే 3 వేలు వున్న సామజిక ఫించన్ల ను వెయ్యి రూపా యలు పెంచి నాలుగు వేలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు 16 వేల టీచర్ పో స్టుల భర్తీ కి నోటిఫికేషన్ విడుదల చేయ టం, ఉచిత ఇసుక పంపిణీ తమ కూటమి ప్రభుత్వం సాధించిన ఘనతగా శివదత్ తెలిపారు. ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు శివ దత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనకా పల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పాము గణేష్, పిక్కి స్వామి, యలమంచిలి చంద్రరావు, దవరసింగ్ రాజా, బత్తిన గోవింద్ , ఒమ్మి మురళీ కృష్ణ, బల్లా బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి టపాసులు షాపుల కోసం అనుమతి తప్పనిసరి

### చింతూరు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, ఐపీఎస్



చింతూరు, సెప్టెంబర్, 22 ప్రభాతవార్త

చింతూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా బాణ సంచా ట పాసులను ఇళ్లల్లో, షాపులలో, జన సముదాయాల మధ్య గోడౌన్‌లలో స్టాకు అనుమతి లేకుండా నిల్వలు చేసిన లేదా లైసెన్సు లేకుండా అనధికార విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని చింతూరు ఏ. ఎస్. పి. పంకాజ్ కుమార్ తెలిపారు. బాణాసంచా విక్రయించే దుకాణదారులు పోలీసులు సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించకపోయినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫైర్ సేఫిటి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు.

## జనసేన మహిళల సంక్షేమానికి కృషి "బోడపాటి"

నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



జనసేన పార్టీ మహిళల సంక్షేమానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు అన్నారు. నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న 11వ రోజు పాయకరావుపేట నియోజకవర్గ జనవాణి కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ పలువురు నుంచి వినతుల స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళాలకి అండగా జనవాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ అర్జీని పరిశీలించి పరిష్కరిస్తున్న జనవాణి కమిటీ సభ్యులు వాటిని పార్టీ రాష్ట్ర కార్యాలను పంపిస్తామని చెప్పారు. అర్జీలు అందుకున్న వారిలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, దవరసింగ్ రాజా, జగన్నాధరావు, గిరీష్, బంగారి రాజు, సుంకర సాయి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చింతూరులో మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా ర్యాలీ



చింతూరు, సెప్టెంబర్, 22 ప్రభాతవార్త

మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా చింతూరులో గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి నెల వారం రోజులకు పైగా బంద్ లు నిర్వహిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారని గిరిజన హంతకులు మావోయిస్టులనీ గిరిజన ద్రోహులను కఠినంగా శిక్షించాలి అని అభివృద్ధి కి మావోయిస్టుల అడ్డంకులుగా మారుతున్నారని నినాదాలు చేశారు. గిరిజనులను బెదిరించి మావోయిస్టులు వారి పనులకు వాడుకుంటూ, గిరిజనలను చంపడం అపరా అని గిరిజనుల ప్రాణాలు మీకు లెక్కలేదా అని మీకు దాహంగా ఉంటే నీళ్లు తాగండి కానీ మా అడవి బిడ్డల నెత్తురు కాదని , గిరిజనుల అభివృద్ధి కోసమే మా పోరాటం అని మేము ప్రయాణించే బస్సులను తగల బెడుతున్నారు అని ప్లేకార్డ్స్, బ్యానర్లు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. మేము నడిచేందుకు రోడ్లు వేస్తున్న యంత్రాలను కాల్చేస్తున్నారు అని అన్నారు. ఈ ర్యాలీ లో వివిధ గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## సమ్మెలోనే ప్రభుత్వ వైద్యులు... కిందిస్థాయి సిబ్బంది వైద్యసేవలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిల్లో వైద్యులు సమ్మె కారణంగా వైద్య సేవలకు అందుబాటులో లేకపోవడంతో క్రింది స్థాయి వైద్యసిబ్బంది ప్రాథమిక వైద్యసేవలను అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలు ఆధారంగా వస్తున్న రోగులకు వైద్యాధికారులు లేక ఇబ్బందులు పడుతున్నారు. రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, లాగరాయి, జడ్డంగి మూడు పి.హెచ్.సి.లు ఉన్నాయి. ప్రతీ రోజూ ఒక్కో పి.హెచ్.సి లో 100 మంది రోగులు వైద్యసేవలు పొందటానికి వస్తుంటారు. వచ్చినవారికి స్టాఫ్ నర్స్ లు, యం.ఎల్.హెచ్.పి లు వైద్య పరీక్షలు చేసి మందులను ఇస్తున్నారు. వైద్యులు లేకపోవడంతో ప్రవేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. మలేరియా, టైపాయిడ్ వంటి వ్యాధులు బారినపడితే చాలా ఇబ్బందులు పడుతున్నారు. బి.పి., షుగర్ వంటి వ్యాధులకు వైద్యులు పరీక్షలను బట్టి మందులను ఇవ్వాల్సి ఉంటుంది. వైద్యులు సమ్మె నుండి ఎప్పుడు విధుల్లోకి వస్తారాని రోగులు ఎదురుచూస్తున్నారు.

## నేడు దివంగత అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు 6వ వర్ధంతి

పాడేరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



దివంగత అరకుఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు 6వ వర్ధంతిని పురస్కరించుకుని పాడేరు కెఎస్ఆర్ ఘాట్ వద్ద కుమారుడు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి సంస్మరణ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. కెఎస్ఆర్ ఘాట్ వద్ద కీ. శే. సర్వేశ్వరరావుకు పలువురు నివాళులు అర్పించనున్నారు. కీ.శే. సర్వేశ్వరరావు 6వ వర్ధంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీనాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు పలువురికి మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ సమాచారం అందించారు.

## జాతీయ రహదారికి ఇరుపక్కల వీధి దీపాలు ఏర్పాట్లు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

రంపచోడవరం డివిజన్ ఐ. పోలవరం నుండి రాజవొమ్మంగి మండలం మీదుగా 516 ఈ జాతీయ రహదారి పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. జాతీయ రహదారికి ఇరుప్రక్కల విద్యుత్ వీధిదీపాలు వేయడానికి గోతులు తీసి పతి గోతుల మధ్యలో కాంక్రీటు తో నాలుగు ఇనుప ఊచలను పెట్టి గోతులు పూడ్చి వేయడం జరుగుతోంది. జడ్డంగి గ్రామంలో ఈ పనులను చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వీధి లైట్లు వేయడం జరుగుతుందని ఏ. ఇ చక్రవర్తి అన్నారు. 70కి.మీ రహదారిలో 62 కి.మీ పూర్తి అయ్యిందన్నారు..ఒక లేర్ రోడ్ అయ్యిందని వివరించారు. 8 అటవీ ప్రాంతాలు కలిపి 6.2 కి.మీ అటవీశాఖ అనుమతులకు ఈనెల 19 న విజయవాడలో రీజినల్ ఎన్ పవర్ కమిటీ మీటింగ్ జరిగిందని ఏ. ఇ వివరించారు. 194 కల్వర్టులకు దాదాపుగా పూర్తి కానున్నాయని అన్నారు. జాతీయ రహదారి 20 గ్రామాల మీదుగా వెళుతుందని, ఈగ్రామాల్లో విద్యుత్ వీధిదీపాలు ఏర్పాటు జరుగుతుందని వెల్లడించారు. అక్టోబరు నెలాఖరు కు కల్వర్టులు , మేజర్ బ్రిడ్జి పనులు కూడా పూర్తి అవుతాయని తెలిపారు.

## అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన దాడి రత్నాకర్

కసింకోట సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



పండ్ల కేంద్రమైన కసింకోట లో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రులలో భాగంగా మారుతి ఉపాసకులు రేజేటి మారుతి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగుదేశం నాయకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. రత్నకరణం రేజేటి మారుతి సాదరంగా ఆహ్వానించి వరసిద్ధి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు అనంతరం సాలువా కప్పి సత్కరించారు. అనంతరం రత్నాకర్ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యకమంలో శ్రీమాన్ రేజేటి రామాచార్యులు, రేజేటి కన్నబాబు, వేగి వెంకట్రావు, వేగి పాపారావు, రెడ్డి త్రినాథ్, డాక్టర్ బుజ్జి సూర్య మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి వంద రోజుల పాలన ప్రజల హృదయాలను గెలుచుకుంది




- టిడిపి యువజన రాష్ట నేత నరేష్ కుమార్

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్.డి.ఎ కూటమి వంద రోజుల పాలన, అన్ని వర్గాల ప్రజల హృదయాలను గెలుచుకుందని,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్రా నరేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం నరేష్ కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం, అధికారం చేపట్టగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పై చేసి నిరుద్యోగుల పాలిట ఆరాధ్య దైవం అయ్యారన్నారు. ఇటీవల విజయవాడను వరదలు ముంచెత్తినప్పుడు చంద్రబాబు స్పందించిన తీరు, రాష్ట్ర ప్రజలనే కాకుండ దేశ ప్రజలందరిని ఆకట్టుకుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి సైతం నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కార కోసం నిరంతరం కృషిచేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాదిస్తుందని నరేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో,తమ కూటమి నేతలు ఇంటింటికి వెళ్తుంటే,ప్రజలు స్వాగతిస్తున్న తీరు ఆనందం కలిగిస్తుందని ఆయన అన్నారు.

## వేములవలసలో గణేష్ లడ్డూ వేలం

ఆనందపురం సెప్టెంబర్ 22 , ప్రభతవార్త



మండలంలోని వేములవలస లో వాయుపుత్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా 162 కేజీ లడ్డు వేలం పాటను ఆదివారం నిర్వహించారు. గణేష్ ఉత్సవాలు ముగింపు సందర్భంగా లడ్డూ వేలంపాట నిర్వహించగా వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అత్యధికంగా రూ.1,62,000 లకు పాట పాడి సొంతం చేసుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గిరిజన రైతులకు విత్తనాల పంపిణీ




చింతూరు, సెప్టెంబర్, 22 ప్రభాతవార్త

వరదలకు గురైన రైతులకు సాఫ్ట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 20 గ్రామముల నుండి 600 మంది రైతులకు జొన్నలు, పెసలు,మినుములు విత్తనములు ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సాపిడి సంస్థ డైరెక్టర్ మీరా ఖాదర్ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్ కే అహ్మద్ అలీ ఉర్మిదాస్ నాగరాజు లక్ష్మీ జానకి మేరీ లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బొలిశెట్టి మాతృమూర్తికి నివాళులు అర్పించిన బుద్ద

అనకాపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్, మాజీ చైర్మన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బొలిశెట్టి శ్రీనివాసరావు తల్లి సంజీవమ్మ (88) శనివారం రాత్రి వారి స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొని మాజీ శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు శ్రీనివాసరావు స్వగృహానికి చేరుకుని సంజీవమ్మ పార్ధవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.సంజీవమ్మ కు నివాళులర్పించిన వారిలో దేశం నాయకులు కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్, బొడ్డేడ మురళి, కర్రీ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇసుక అక్రమ రవాణ





నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పోలీసులకు పట్టు పడడంతో కేసు నమోదు చేసి జరిమానా విధించారు నక్కపల్లి సర్కిల్ సీఐ కుమార స్వామి అందిన సమాచారం మేరకు తన సిబ్బంది ఎస్సై సన్నిబాబు తో కలిసి వెళ్లి అక్రమ ఇసుక జరుగుతున్న డిఎల్ పురం గ్రామంలో రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఇది ఇలా ఉండగా రాజమండ్రి, రామేశ్వరం పేట వద్ద నుండి ఎక్కడకు ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ఏపీ 39 యు ఎక్స్ 4566 నెంబర్ గల లారీని ఉపమాక జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుకున్నారు, ఈ మేరకు సీఐ కుమారస్వామి స్థానిక విలేకరులకు పట్టుబడిన అక్రమ ఇసుక వాహనాలకు ఆదివారం జరిమానా విధించినట్లు తెలిపారు.

## పాడేరు మెయిన్ రోడ్డులో దశరా ఉత్సవాల పందిరి రాట

పాడేరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



పాడేరు మెయిన్ బజార్ దశరా ఉత్సవాలకు సంబంధించి పందిరి రాట ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవం కమిటీ సభ్యులు సత్యనారాయణ యాదగిరి శ్రీను పచ్చాబుజ్జి గంగ పూజారి శివ బూరెడ్డిరామునాయుడు, శ్రీ ఉమానీలకంతేశ్వర ఆలయధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,శ్రీ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కొటి బాబు నాయుడు,బొనంగి రమణ ధన్నేటిపలాసిరాము, బుద్ధా జ్యోతి కిరణ్ ,ముల్లంగి రామకృష్ణ ,కొమ్మోజు రమణ, మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## చెత్తబుట్ల పంపిణీ..



నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద తీనార్ల పంచాయతీ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణలో భాగంగా చెత్తబుట్లను పంపిణీ చేశారు. సచివాలయంలో ఆదివారం సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారు జిల్లా నాయకులు గోసల చిన్న తాతారావు ఉన్నారు.

## మారేడుమిల్లి పర్యాటకంలో విషాదం

### మారేడుమిల్లి జలతరంగని వద్ద ఐదుగురు మెడికల్ విద్యార్థులు గల్లంతు

రంపచోడవరం సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

రంపచోడవరం అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ మారేడుమిల్లి జలతరంగని జలపాతం వద్ద ఐదుగురు విద్యార్థులు గల్లంతు అయ్యారు. వీరు ఏలూరు ఆశ్రమ మెడికల్ కళాశాలలో యంబిబిఎస్ చదువుతున్నారు. ఆదివారం కావడంతో ఏలూరు నుండి 13 మంది విద్యార్థులు వచ్చారు. వీరిలో 10 మంది అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు ఉన్నారు. గల్లంతైన వారిలో ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఆచూకీ లభ్యం వారి ముగ్గురి నీ రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గల్లంతయి దొరికిన క్షతగాత్రులు చింత. హరి, దాడి. పుష్ప. సిహెచ్.హరిదిప్, గల్లంతైన ఇద్దరూ కె.సౌమ్య బి.అమృత. ఆచూకీ తెలియాల్సి ఉంది. రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి చేరుకొని ప్రమాదం పై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకుంటున్నారు. అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వీరిలో ఒక అమ్మాయిని మెరుగైన వైద్యానికి రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు.మారేడుమిల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేసి గాలింపు చర్యలు చేస్తున్నారు.

## రాజవొమ్మంగి ఆటవీశాఖాధికారి బదిలీ

రాజవొమ్మంగి సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఆటవీశాఖాధికారి మడకం.అబ్బాయిదొర చింతూరు డివిజన్ కు బదిలీ అయ్యారు. తాను ఐదు సంవత్సరాలు పాటు రాజవొమ్మంగి ఆటవీశాఖాధికారి గా పనిచేయడం జరిగిందని అబ్బాయిదొర ప్రభాతవార్త కు తెలిపారు. అడ్డతీగల లాగింగ్ నుండి ఉషా రాణి రాజవొమ్మంగి రేంజర్ గా రానున్నారు.

## నేడు పేటలో మంత్రి "అనితమ్మ" పర్యటన



**( నక్కపల్లి: ప్రభాతవార్త)** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా ఎస్ రాయవరం మండలం ధర్మవరం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం స్థానిక విలేకరులకు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గుర్రం రామకృష్ణ ,నల్లల వెంకటరాజు ఉన్నారు

## బాస్కరబట్ల సత్యప్రసాద్ శర్మకి నంది అవార్డు



-అభినందనలు తెలిపిన కేఎన్ఆర్

గాజువాక, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో ఆదివారం వేధ పండితులు బహుముఖ ప్రజ్ఞాశాలి బాస్కరబట్లకి అభినందన సభ జరిగింది. గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు సాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ తెలుగు బాషా దినోత్సవం సందర్బంగ ఇటీవల విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో గాజువాకకు చెందిన బాస్కరబట్ల సత్యప్రసాద్ శర్మకి నంది అవార్డు వచ్చిందని అన్నారు. ఎన్నో యేల్లుగా సంగీతం,భక్తి గీతాలాపన, భవద్గీత ప్రవచనం వంటి ఆత్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని పలు అవార్డులు పొందారని అన్నారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణకై కంకణం కట్టుకొని నిరంతరం భక్తులకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ మంచి నీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని వినతి

గాజువాక, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



జీవీఎంసీ మంచి నీటి సరఫరా,ఇంజనీరింగ్ విభాగాలలో పని చేస్తున్న సుమారు 1500 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రస్తుతం వేతనాలు పెంచే విధంగా జీవీఎంసీ కార్పొరేటర్లు చొరవ తీసుకోవాలంటూ అవుట్ సోర్సింగ్ కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివారం వార్డ్ కార్పొరేటర్లు బొండాజగన్, బొడ్డు నరసింహపాత్రుడు, భూపతిరాజు సుజాత, రాజాన రామారావు,దల్లి గోవిందరెడ్డి లను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చేతికి వస్తున్న రూ"13,000/-లు జీతంతో కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగాఉందని, నిత్యావసర ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను దృష్టిలో ఉంచుకొని జీతం పెంచాలని డిమాండ్ చేసారు. జీవీఎంసీ లో కాంట్రాక్టులకు,గుత్తేదారులకు చెల్లిస్తున్న రేట్లను మంచి నీటి సరఫరా, ఇంజనీరింగ్ సెక్షన్లలో పనిచేయుచున్న అవుట్ -సోర్సింగ్ కార్మికులకు కూడా వర్తింపజేసి, కౌన్సిల్ తీర్మానం నెం. 597/2023, తే"25-07-2023ది షెడ్యూల్ ఆఫ్ రేటు ప్రకారం అన్ -స్కిల్డ్ వారికి రూ"25,140/-లు, సెమి-స్కిల్డ్ వారికి రూ"29,610/-లు వేతనాలు చెల్లించి మంచి నీటి సరఫరా మరియు ఇంజనీరింగ్ సెక్షన్ల అవుట్ -సోర్సింగ్ కార్మికులను, వారి కుటుంబాలను ఆదుకోవలసిందిగా కోరుతూ గాజువాక లో ఉన్న వార్డ్ కార్పొరేటర్ కలిసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఈ కజివిఎంసి కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు దుగ్గపు దానప్పలు, సాగి సునీల్, గోవిందా, భాస్కర్ రాజు, రాఘవ, చిట్టి,అప్పలస్వామి,శెట్టి శ్రీను, అప్పలరాజు,ఈశ్వరరావు, శ్రీను, సుధీరు తదితరులు ఉన్నారు.

## పాడేరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయానికి ఇత్తడి గంటలు వితరణ

పాడేరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమా నీలకంతేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయానికి ఇత్తడి గంటలు (30)కేజీలు పాడేరు వాస్తవ్యులు బైరం వెంకట గణపతి రాసి దంపతులు మరియు బైరం అప్పారావు నాగలక్ష్మి దంపతులు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ ప్రధాన అర్చకులు రామం లకు వితరణగా అందజేశారు. ఈ గంటలను శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మహాశివునికి,శ్రీ అయ్యప్ప స్వామి వారి ముఖ ఆలయానికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్ట గుల్లి,సింహాచలం నాయుడు ,ప్రధాన అర్చకులు రామం,రత్నం,ముందరావు, కొండలరావు, శ్రీనివాస్,రాజబాబు పోతురాజు, ప్రభాకర్, మూర్తి, పొట్నూరి రవి శంకర్ , సదా శివ వర్మ,మహిళా ఆధ్యాత్మిక సేవ బృంద సభ్యులు జ్యోతి రమాదేవి, గాయత్రి దేవి ,భాగ్యలక్ష్మి, వేణునమ్మ, శివాలయం వీధి మహిళలు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న ఇళ్లకు పదివేల రూపాయలు : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



పాడేరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

ఇటీవల జిల్లాలోసంభవించిన వరదలు, వర్షాలకు దెబ్బతిన్న గృహాలకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందజేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన నష్టపరిహారం వివరాలు, మూడు ఐటీడీఏల పరిధిలో గల అన్ని సచివాలయాలలో ఆదివారం ప్రకటించడం జరిగిందని లబ్ధిదారులు గమనించి వాటిపై అభ్యంతరాలను, క్లైములను ఆయా మండల తాసిల్దార్ లేదా ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వివరించారు.

### నీట మునిగిన గ్రామాల ప్రజలకు జీవనభృతి:-

అదేవిధంగా చింతూరు ఐటీడీఏ పరిధిలో గల ముంపు మండలాలలో ఇటీవల సంభవించిన వరదలు, వర్షాలకు నీట మునిగిన గ్రామాల ప్రజలు జీవనోపాధి కోల్పోయినందున ఆయా కుటుంబాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవన భృతి చెల్లించడానికి ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారు. అయితే ఈ ముంపు గ్రామాలు చింతూరు ఐటీడీఏ పరిధిలో మాత్రమే ఉన్నందున ఆయా ముంపు గ్రామాలకు మాత్రమే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జీవనోపాధి కోల్పోయినందున జీవన భృతికి సంబంధించిన వివరాలు చింతూరు ఐటీడీఏ పరిధిలోగల అన్ని సచివాలయాలలో ఆదివారం ప్రకటించడం జరుగి%శీ%దని లబ్ధిదారులు గమనించి వాటిపై అభ్యంతరాలను, క్లెయిములను ఆయా మండల తాసిల్దార్ లేదా ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వివరించారు.

## రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటమే కూటమి లక్ష్యం

### రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

గాజువాక, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



గత వైకాపా ప్రభుత్వంలో దగా పడిన ఆంధ్రప్రదేశ్ ప్రజల విశాల ప్రయోజనాలు కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం 69,70,71 వార్డుల్లో కుటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగింది వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది ప్రజా ప్రభుత్వం-మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో అన్ని వార్డుల్లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తు. చ. తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. వైకాపా పాలనలో ఏపీ కుట్రలు కుతంత్రాలకు వేదిక మారిందని అన్నారు. పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తమ అవనీతికి వేదికగా మార్చుకున్నారని అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించి లడ్డులో వాడే పవిత్రమైన నెయ్యిని కూడా కల్తీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ జెడ్సీ బి ఆర్ సి శేషాద్రి,డిప్యూటీ కలెక్టర్ పద్మావతి,ఇ ఇ ఎంఆర్ఎఫ్ అప్పారావు వార్డ్ కార్పొరేటర్లు కాకి గోవిందరెడ్డి,రాజాన రామారావు, జనసేన నేతలు కోన తాతారావు,గడసాల అప్పారావు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో రూ. 20వేలు చోరీ..?



కొయ్యూరు, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలోని ఓ క్లినికల్ ల్యాబ్ లో రూ. 20వేలు చోరీకి గురైనట్టు ఆలస్యంగా వెలుగు చూసింది. నడింపాలెం గ్రామానికి చెందిన షేక్ షాజహాన్ మన యువకుడు రాజేంద్రపాలెంలో గత కొంతకాలంగా క్లినికల్ ల్యాబ్ నిర్వహిస్తున్నారు. అయితే ఈనెల 20న సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో షాజహాన్ ల్యాబ్ తలుపులు దగ్గరకు వేసి, బయటకు వెళ్ళి, కేవలం కొద్ది నిమిషాల్లో తిరిగి వచ్చి చూడగా ల్యాబ్ లోని రూ. 20వేలు చోరీకి గురైనట్టు గుర్తించాడు. ఈ మేరకు బాధితుడు కొయ్యూరు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా వారం రోజుల క్రితం రాజేంద్రపాలెం గ్రామంలోని ఓ సెలూన్ షాపులో కూడా చోరీ జరిగి రూ. 7వేలు అపహరణకు గురైనట్టు విశ్వసనీయంగా తెలిసింది.

## రాజవొమ్మంగిలో వినాయకుని ఊరేగింపు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

ఆదివారం రాజవొమ్మంగి లో వినాయకుని విగ్రహ ఊరేగింపు కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్వరంలో జరిగింది. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద భక్తులు నుండి పూజలను అందుకొన్న గణేశ్వరుని ఊరేగింపు అనంతరం శాంతినగర్ కాలువలో నిమజ్జనం చేశారు. రాజవొమ్మంగి మండలంలో అన్ని గ్రామాలు కలిపి 97 విగ్రహాలను ఏర్పాటు చేశారు. గాంధీ బొమ్మ సెంటర్ విగ్రహం ఆఖరున కార్యక్రమం పూర్తి అయ్యింది.. రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు పర్యవేక్షణలో ఎస్.ఐ. నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## వేంపాడులో టిడిపి ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం



నక్కపల్లి, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చంద్రబాబు ప్రతిభ అంటూ వేంపాడు గ్రామంలో ఇంటింటికి టిడిపి నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ నాయకత్వంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు అధికారులతో కలిసి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ గోడపై స్టిక్కర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అయినంపూడి అప్పలరాజు, కుంచే మధు, పల్లా రాంబాబు, నాగరాజు, కల్లేపల్లి వరహాల రాజు ,వెంకటపతి రాజు, అయినంపూడి రవిరాజు ,శ్రీను రాజు తదితరులు ఉన్నారు.

## కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో భారీగా "శ్రమ ధానం"

గాజువాక, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డ్ పరిధి తుంగలం గ్రామంలో శ్రమ ధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం బి సి మాజీ చైర్మన్, 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6 గంటల నుండి హిందూ స్మశాన వాటికలో సుమారు 300 మంది గ్రామ పెద్దలు యువకులు నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున భారీ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. స్మశాన వాటికలో పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి అనంతరం వేప, బాదం తదితర పర్యావరణ హితమైన వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో నిర్మించే వాటిని ప్రజలే కాపాడుకోవాలని తద్వారా పది కాలాలు పాటు నిలుస్తాయని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ నిధులతో శిదిలావస్థ కు చేరుకున్న స్మశాన వాటికను ఆధునీకీకరణ చేపట్టామని ప్రజలను భాగస్వాములను చేస్తూ భారీ ఎత్తున శ్రమ ధానం కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలని,భావి తరాలకు అవి ఉపయోగపడే విధంగా ప్రజలు రక్షణగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగలం, కాపు తుంగలం చుక్కవానిపాలెం గ్రామ పెద్దలు యువకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సోంబాబు ఆధ్వర్యంలో వడ్లపూడిలో బీజేపీ సభ్యత్వ నమోదు



గాజువాక, సెప్టెంబర్, 22, ప్రభాతవార్త

గాజువాక బీజేపీ కోకన్వీనర్ సోంబాబు 87వ వార్డు అధ్యక్షులు సురేష్ ఆద్వర్యంలో ఆదివారం వడ్లపూడిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుక్కా జరిగింది. ముఖ్య అతిథిగా గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ నెల ఇరవై ఐదవ తేదీ వరకు మొదటి విడత సభ్యత్వ నమోదు జరుగుతుందని అన్నారు. ఇప్పటికే నియోజవర్గంలో ముప్పై మంది నాయకులు వంద మందికి పైగా సభ్యత్వం పూర్తి చేసారని అన్నారు. ఈ సందర్బంగ వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కనకరాజు , అప్పారావు ,రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పోస్టింగుల్లో దళిత ఉద్యోగులకు వివక్షత



**( విశాఖ క్రైమ్- ప్రభాత వార్త):** ఇటీవల జరిగిన పోలీసు పోస్టింగుల్లో దళిత ఉద్యోగులకు వివక్షత చూపించారని భీమసేన వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు రవి సిద్ధార్థ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం నగరంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు ఏ స్థానాల్లో ఉన్న కులం కారణంగా వివక్షత ఎదుర్కొంటున్నారన్నారు. దేశంలోని రాష్ట్రపతి హోదా నుంచి కింద స్థాయి ఉద్యోగం వరకు దళిత ఉద్యోగులు వాళ్ల వాళ్ల స్థాయిలో వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. విశాఖ రేంజ్ నుండి 60 నుండి 70 స్థానాల్లో ఒకరిద్దరూ తప్ప దళిత ఆదివాసి ఉద్యోగులకు సిఐల పోస్టింగులు కల్పించలేదని విమర్శించారు. విశాఖ సిటీ పరిధిలోనే 16 మంది ఎస్సీ ఎస్టీ ఇన్స్పెక్టర్లు పోస్టింగ్స్ లేక రిజర్వులో ఉన్నారని తెలిపారు. సమావేశంలో సంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో పేదరిక నిర్మూలనకు కృషి



## - ఎమ్మెల్యే బేబి నాయన

రామభద్రపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక మండల పరిధిలో కొట్టక్కి గ్రామంలో జరిగిన మాది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రజలు అదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, పింఛన్ నాలుగు వేలు, దివ్యాంగులకు ఆరు వేలు చేయడమే కాకుండా ప్రతీ నెలా ఒకటో తేదీన అందిస్తున్నారని, ఆ రోజు శెలవు అయితే ముందు రోజే ఒక ప్రణాళిక ప్రకారం ఇస్తున్నారని అన్నారు. బిసీలకు యాభై ఏళ్ళకే పింఛన్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. పేదలకు ఆకలి తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించారని అన్నారు. మహిళలకు ఉచిత సిలిండర్లు దీపావళి నుంచి ప్రారంభిస్తారని ఉచిత బస్సు ప్రయాణం హామీపై కూడా సానుకూలంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నించడం ఉద్యోగస్తులపై వేదింపులు లేకుండా వారి చేత పని చేయిస్తూ ముఖ్యమంత్రి కూడా ఓ ఉద్యోగిలా పని చేస్తున్నారన్నారు. వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యేలను గ్రామాల్లోకి పంపి ఈ నెల 20నుంచి 26వ తేదీ వరకు మంచి ప్రభుత్వం కార్యక్రమం అధికారులతో కలిపి వెళ్ళి ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తెంటు లక్ష్మునాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, రాష్ట్ర పార్టీ నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, క్రోతు తిరుపతిరావు, మండల స్థాయి అధకిఆరులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు దాడిలో 23 గొర్రె పిల్లలు మృతి



గుర్ల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : మండలంలో చోడవరం గ్రామంలో ఆది వారం కుక్కలు దాడిలో గొర్రెపిల్లలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన నక్క చిన్నయ్య తమ గొర్రోలను ప్రతీ రోజూ గొర్రె పిల్లలను దడిలో ఉంచి గొర్రెల మేతకు తీసుకెళ్తాడు. ఆది వారం కూడా గొర్రెలను మేతకు తీసుకెళ్ళాడు. పిల్లలను వలలో ఉంచాడు. ఎవరూ లేకపోవడంతో కుక్కలు దాడి చేసి చంపేశాయి. సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లడంతో రైతు బోరున విలపిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# జీవో నెంబర్ 85 రద్దు చేసే వరకు పోరాటం



పార్వతీపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : జీవో నెంబర్ 85 రద్దు చేయాలని పిహెచ్‌సిలకు సంబందించి వైద్యులు అందరూ జిల్లా కార్యదర్శి డాక్టర వినోద్ ఆధ్వర్యంలో జిల్లా భవన సముదాయం నుంచి పాత బస్టాండ్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా శాంతియుతంగా మన్యం జిల్లా డాక్టర్లు ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తున్నామని అన్నారు. ఈ జివో 85 ప్రకారం పిజి ఇన్ సర్వీస్ కోటాను 30 శాతం నుంచి 15 శాతంకి కుదించడం వలన, సేవలు కేవలం కొన్ని బ్రాండ్‌లకు మాత్రమే పరిమితంగా ఉండటం వల్ల మా భవిష్యత్ అవకాశాలు, ప్రజా ఆరోగ్య వ్యవస్థలో స్పెషలిస్టు వైద్యసేవలు రెండూ దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. తమ భవిష్యత్ అవకాశాలను, ప్రజా ఆరోగ్య వ్యవస్థలో స్పెషలిస్టు వైద్య సేవలపై మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లాకు సంబందించిన పిహెచ్‌సి డాక్టర్లు పాల్గొన్నారు.

# ఖోఖో పోటీలకు డీవీఎల్ విద్యార్థులు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : మండలంలోని భవానీ నగర్ డాక్టర్ వరలక్ష్మి స్కూల్ విద్యార్థులు హైదరాబాద్‌లో సబిఎస్‌ఈ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖోఖో పోటీలలో పాల్గొనేందుకు బయటుదేరి వెళ్ళారు. అండర్ 14,17కు చెందిన మొత్తం 30 మంది విద్యార్థులు ఖోఖో పోటీలలో పాల్గొనున్నారు. స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు గొర్లె రాము విద్యార్థులకు ఖోఖో పోటీలలో శిక్షణ ఇచ్చారు.

# టీడీపీ ద్రోహులను కఠినంగా శిక్షించాలి : మాజీ విప్



చీపురుపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం లడ్డూలో కల్తీకి పాల్పడిన ద్రోహులను కఠినంగా శిక్షించాలని మాజీ విప్ గద్దే బాబూరావు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు గద్దే తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆపద మొక్కులవాడు కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామికే ఇంటి అపచారం, అపవాదు, కష్టం కలిగితే ఇంకే భగవంతుడికి చెప్పుకోవాలని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా ఇంతటి ఘోరం జరిగిందని ఆయన అన్నారు. ఏఆర్‌డైరీ వారు రివర్స్ టెండరింగ్ పేరుతో నెయ్యిని తక్కువ ధరకు సరఫరా చేయడానికి అంగీకరించినపుడే పాలకమండలి అనుమానాలించాల్సిన అవసరం ఉందన్నారు. దేవునితో ఆటలాడితే పుట్టగతులు ఉండవన్నారు. ప్రసాదం లడ్డూలో కల్తీలకు పాల్పడి టీటీడీ దేవస్థానాన్ని అపవిత్రం చేశారన్నారు. ఇంతటి అక్రమాలకు పాల్పడిన వారిపైన ప్రపంచ స్థాయిలో ప్రతి ఒక్కరూ మెచ్చుకునే విధంగా కఠిన స్థాయి శిక్షణ అమలు చేయాలని ఈ సందర్భంగా గద్దేబాబూరావు డిమాండ్ చేశారు.

# ఘనంగా వాకాడ జన్మదిన వేడుకలు



గరివిడి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : గరివిడి మండలం జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఆది వారం గరివిడిలో ఘనంగా జరిగాయి. సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు ప్రతినిధులు ఇ.సత్యశ్రీనివాస్, బమ్మిడి కార్తీక్, బడిగంటి సీతారాం, బి.శంకరరావు, పి.కుమార్, వైకాపా నాయకులు బొంపల్లి వెంకటరావు, శివుకు కాంతారావు తదితరులు ఆధ్వర్యంలో వేడుకగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్త్రీ,శివు సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పాఠశాలలో విద్యార్థులు మధ్య కేకు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. వాకాడ అనేక మందికి శుభాకాంక్షలు తెలిపారు. రుషికేష్ పర్యటనలో ఉన్న జడ్పీటీసీ దంపతులకు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కాగా ఫేకర్ ఉన్నతాధికారులు, వికలాంగ పాఠశాల యాజమాన్య ప్రతినిధులు టి.కమలాకరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



దత్తిరాజేరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : పవిత్రమైన తిరుమల తిరుపతి దేవాలయంలో లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన వారిని కఠినంగా శిక్షించాలని అంతర్జాతీ మానవ హక్కుల కమిటీ జిల్ల కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళు నుంచి భక్తుల మనోభావాలను దెబ్బతీసే ప్రజాధనాన్ని దోచుకున్నారని లడ్డులో వాడేది కల్తీ నెయ్యి అని నిపుణులు అన్నారు. నెయ్యి సరఫరా చేసిన కంపెనీ యాజమాన్యాలను శిక్షించాలని భవిష్యత్‌లో ఇటువంటి సంఘటన జరగకుండా దోషులను కఠినంగా శిక్షించడానికి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు, చట్టాలను పనుదు పెట్టాలన్నారు.

# టోర్నమెంట్‌కు సెలక్షన్స్

మెరకముడిదాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సూచనలు మేరకు 2024-25కి సంబందించి ఈ నెల 24,25 తేదీల్లో గర్భాం జిల్లా పరషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో టోర్నమెంటుకు సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని మండ గేమ్ అండ్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.పార్ధసారధి తెలిపారు. మండలంలో ఉన్న ప్రధాన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు గేమ్స్‌లో ప్రతిభ ఉన్న విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు.

# వంద రోజుల్లోనే మంచి ప్రభుత్వం కార్యక్రమం : ఎమ్మెల్యే



కొత్తవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ప్రజలచేత వంద రోజుల్లో మంచి ప్రభుత్వమని ప్రజలచే మన్ననలు పొందుతున్న పార్టీ కూటమి ప్రభుత్వం మని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. ఆదివారం మండలం లోని అప్పన్నపాలెం, ఉత్తరాపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గన్న ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, ఎమ్మెల్యేకి కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, ప్రభుత్వం అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాలంలో ఎనిమిదిసార్లు కరెంటు చార్జీలు పంచారని కూటమి ప్రభుత్వంలో చార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే దీపావళి నుంచి ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గత పాలకులు తిరుపతి దేవస్థానాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, ప్రదాన కార్యదర్శి కె.శివ, బొబ్బిలి అప్పారావు మాస్టర్, మాజీ జడ్పీటీసీ కోళ్ళ శ్రీను, విశాఖ పార్లమెంటు రైతు విభాగం అధ్యక్షులు తిక్కాన చినదేముడు, బీసీ అయ్యారక సమితి అధ్యక్షుడు బంగారు రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జి రతానజీ, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ధృవపత్రాలపై

# గళమెత్తనున్న ఆదివాసీ ఐక్య గిరిజన సంఘాలు



కురుపాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్నటువంటి సుమారు 250 మంది నకిలీ ధృవ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిపై న్యాయ స్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరితగతిగా పూర్తి చేయాలని దీనికి జిల్లాలో ఉన్న అన్ని గిరిజన సంఘాల సమాయత్తం కావాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం కురుపాంలో ఆదివాసీ గిరిజన సంఘాల సమావేశం జరిగింది. పీసా గ్రామ సభ కమిటీ స్వయం పాలన ఎన్నికలను 218 గిరిజన పంచాయతీలో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ వాటిలో కేవలం 77 పంచాయతీలో మాత్రమే నిర్వహించడం దారుణమని అన్నారు. కాబట్టి 216 గిరిజన పంచాయతీ పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించి వాటిలో విద్యావంతులతో నియామకం చేపట్టాలని కోరారు. సాలూరు మండలంలో ఈ మధ్య ఒక మహిళా ఎంపిటిసి సీతారాంపై జరిగిన భౌతిక దాడి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేటి ప్రభుత్వ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా జీవో నెంబర్ 3ని పునరుద్దరించాలని, దాని స్థానంలో కొత్త జివోని పాసు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవాధ్యక్షుడు నిమ్మక జయరాజ్, ఆరిక నీలకంఠం, జెసీ సభ్యులతో పాటు ఆదివాసీ వికాస్‌పరిషత్, గిరిజనాభ్యుదయ సంఘం, ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ టీచర్ అసోసియేషన్, గిరిజన సమాఖ్య గిరిజన ఉద్యోగులు సంఘం షెడ్యూల్ ఏరియా ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వరిలో పోటాష్, బోరాన్ కోసం జిల్లేడే ద్రావణం తయారీ




బలిజిపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : మండంలో బర్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గుల్లిపల్లి అప్పలనాయుడు, ఎంపిటిసి శారద సమక్షంలో ఎం.సి.ఆర్.పి లక్ష్మి తిరుపతిరావులు 400 లీటర్లు జిల్లేడు ద్రావణం తయారు చేశారు. ఈ జిల్లేడు ద్రావణం తయారీ కోసం ఒక డ్రమ్ము నీటిలో 20 కేజీలకు తగ్గకుండా జిల్లేడు ఆకు, పది నుంచి 20 లీటర్ల దేశీ ఆవు మూత్రం నాలుగు రోజులు మురగెయ్యాలి తరువాత తయారైన ద్రావణాన్ని పది లీటర్ల నీటిలో 1 నుంచి 2 లీటర్లు కలుపుకుని స్ప్రేచేసినట్లయితే పైరకు కావాల్సిన పోటాష్‌తో పాటు బోరాన్ కూడా లబిస్తుందని, ఈ విధంగా ఒక డ్రమ్ము పోటాష్ ద్రావణం సుమారు ఎనిమిది ఎకరాలకు వస్తుందని వివరించారు. కాబట్టి రైతులు తక్కువ ఖర్చుతో పోటాస్ వినియోగానికి ఈ పద్దతి సరైనదని, దీనిని అనుసరించి రైతులు ఆరోగ్యంతో పాటు ఆర్థిక లబ్ది పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పీ గంగమ్మ, రైతులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ లారీ ఢీకొని వ్యక్తి మృతి



పాచిపెంట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : మండలంలోని కోటికిపెంట పంచాయతీ పరిధిలో గల గోగాడ వలస గిరిజన గ్రామానికి చెందిన కోట పోలిరాజును (37) లారీ ఢీ కొని మృతి చెందినట్లు పాచిపెంట ఎస్.ఐ వెంకట సురేష్ తెలిపారు. పాచిపెంట పోలీసులు వివరాలు ప్రకారం తమ గోగాడవలస గ్రామ సమీపంలో ఉన్న కుడుమురు జంక్షన్ వద్ద ఆదివారం సాయంత్రి మట్టి రోడ్డు గుండా నడిచి వెళుతుండగా గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు చేపడుతున్న లారీ, పోలీరాజును నడుస్తూ వెనుక నుంచి ఢీ కొట్టడంతో తీవ్ర గాఅలు పాలై అక్కడికక్కడ మృతి చెందినట్లు తన సోదరుడు కోట లక్ష్మణరావు ఫిర్యాదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. మృతుడు వ్యవసాయ కూలి పనులు చేసి జీవనం చేస్తుంటారని అతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

## - సెంచూరియన్ విసి ప్రొఫెసర్ మహంతి




నెల్లిమర్ల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరగాలంటే వారిలో పోటీతత్వం అలవడాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి పిలుపునిచ్చారు ఆది వారం విశ్వవిద్యాలయంలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ పరిశ్రమల్లో విద్యార్థులు ఎంపిక కావాలంటే వారిలో సామర్థ్యాలు, నైపుణ్యాలు పెరగాలన్నారు. అందుకు అనుగుణంగా ఇక్కడ విద్యార్థులకు బూట్ క్యాంప్, హెక్తాన్‌లుతో పాటు వారికి అవసరమైన శిక్షణలు ఇస్తున్నామని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల మరింత శ్రద్ద వహించాలని అన్నారు విద్యార్థులు ఎలా చదువుతున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ సన్నిడియోల్,డీన్ డాక్టర్ పుష్పలత, ఐక్యూఎసి హెచ్‌ఓడి ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, విశ్వవిద్యాలయంలో అమలు చేస్తున్న కోర్సుల గురించి వివరించారు డిప్యూటీరిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, గ్రామ్ తరంగ్ సిఇఒ బాబుశంకర్,డీన్ విజయ్‌బాబు, ప్రొఫెసర్ పిఎస్ వి రమణారావు, డాక్టర్ దీపక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విరాళం



విజయనగరం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం టిడిపి నాయకుడు అవనాపు విజయ్, అవనాపు భార్గవి యాభై వేల రూపాయల చెక్కును విరాళంగా ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు అందజేశారు.

# శ్రీ సూర్య పీఠంలో ఘనంగా చండీ హెూమాలు



పార్వతీపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : శ్రీసూర్యపీఠంలో అంబికాదేవికి ప్రీతికరంగా సౌరదీక్షలో శ్రీచక్రపూజ జరిపి అనంతరం చండీ హోమం నిర్వహించారు. పీఠంలో వేంచేసి ఉనన రమా సత్యనారాయణస్వామి, లక్ష్మీగణపతి స్వామి, ఉమా మృత్యుంజయేశ్వరస్వామి, గాయత్రి సావిత్రీ సవితృమాతృకా సహిత మిత్ర రవి సూర్యభాను ఖగ, పూషహిరణ్యగర్భ, మరీచి, అదిత్య సవిత్రృఅర్క బాస్కరుల మూలమంత్ర హవనములు చేశారు. ఈ కార్యక్రమం ఆశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో జరిగింది. వేమకోటి వివేకానంద, రామకృష్ణ శర్మ, వైదిక సహకారాన్ని అందించారు.

# నెల్లిమర్ల ఎస్ఐగా గణేష్ బాధ్యతల స్వీకరణ



నెల్లిమర్ల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : నెల్లిమర్ల ఎస్ఐ గా గణేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన డి.రామగణేష్ విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా నూతన ఎస్ఐ గణేష్ విలేకర్లతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు నిషేదిత గుట్కా, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం గాని, రవాణా గాని, అమ్మకాలు, కొనుగోళ్లు గాని చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని స్పష్టం చేశారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను చెట్టుకు పూజలు



విజయనగరం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాల్లో వినియోగించే చెట్టు సాక్షాత్కరమైంది. ఈ చెట్టును పట్టణ శివారు పెదతాడివాడ గ్రామంలో ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు గుర్తించారు. ఈ మేరకు దేవస్థానం ఆధ్వర్యంలో ఈఓ డివివి ప్రసాదరావు పర్యవేక్షణలో వేద పండితులు తాతా రాజేష్‌శర్మ, సాయి కిరణ్ శర్మలు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ వృక్షాలకు నూతన వస్త్రాలు అలంకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎమ్మెల్యే లోకం మాధవితో పాటు గ్రామస్తులు ఆ చెట్టుకు పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. ఈ నెల 28న ఆ చెట్టుకు అధికారికంగా శాస్త్రోక్తంగా పూజలు జరిపి అదేరోజున విజయనగరం తీసుకొచ్చి సిరిమానుగా మలచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కోణంలో మాట్లాడడం తగదు : మంత్రి కొండపల్లి



గజపతినగరం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : వైకాపా నాయకుడు, మాజీఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య తిరుపతి లడ్డూ కల్తీ అంశాన్ని రాజకీయ కోణంలో మాట్లాడడం తగదని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మాజీ ఎంఎల్ఏ అప్పలనర్సయ్య తమపై చేసిన విమర్శలకు ప్రతిగా ఆయన స్పందించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డూ కల్తీ విషయాన్ని అంగీకరించకుండా దాన్ని రాజకీయం చేయడం సరైనది కాదని అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా వైకాపా ప్రభుత్వం నాడు చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నానా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు వంద రోజుల తమ ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందల లభిస్తుందన్నారు దీన్ని చూసి ఓర్వలేక విమర్శలుచేస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం చేసిన అరాచక అవినీతి పాలనను దారిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. అలాగే వెలుగు సంఘాల్లో ఎంబికెల మార్పు అక్కడ సంఘాలమెజార్టీతో ఎన్నుకోవడం జరుగుతుందని ఇందులో తమ ప్రమేయం లేదని అన్నారు. ఇది తెలియక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, కొండపల్లి కొండలరావు, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, రాష్ట్ర నాయకులు పివి గోపాలరాజు, వైకుంఠం ప్రదీప్‌కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలేయ వ్యాధిగ్రస్తుడుకు రూ.50 వేలు ఆర్థిక సాయం

## - శ్రీకాకుళం స్వచ్ఛంద సంస్థ ఉదారత



నెల్లిమర్ల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : మండలంలోని సారిపల్లి గ్రామానికి చెందిన కాలేయ వ్యాధిగ్రస్తుడు కిలారి కాంతారావుకు శ్రీకాకుళానికి చెందిన స్వచ్ఛంద సంస్థ 'గ్రేస్ హెల్పింగ్ హేండ్స్' వ్యవస్థాపకురాలు దాశెట్టి హేమ, సంస్థ ప్రతినిధి కె.తేజేశ్వర్‌కుమార్ ఆపన్న హస్తం అందించారు. గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మజ్జి రామారావు (రాంబాబు) కాంతారావు దీన పరిస్థితిని ఆ స్వచ్ఛంద సంస్థ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి ఆదివారం సారిపల్లి గ్రామానికి చేరుకుని 50వేల రూపాయిలు వితరణగా అందజేశారు. జనసేన నాయకుడు చనమల్లు వెంకటరమణ, మజ్జి రామారావుల సమక్షంలో ఈ సొమ్మును వారు బాధితుని కుటుంబీకులకు అందజేశారు. అలాగే చనమల్లు వెంకటరమణ కూడా అక్కడి కక్కడే స్పందించి తన వంతు సాయంగా ఐదు వేల రూపాయిలను వితరణగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో మజ్జి రాంబాబు, సారిపల్లి సూర్యభాస్కరరావు, మజ్జి గణపతి, గిడిజాల నాగేష్ పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న గజపతినగరం సర్పంచ్ కొండమ్మ

## - కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కొండపల్లి



గజపతినగరం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : వైకాపా పార్టీకి చెందిన గజపతినగరం మేజర్ పంచాయతీ సర్పంచ్ నరవ కొండమ్మ ఆదివారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆమె తన అనుచరులతో కలిసి స్తానిక తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమెకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.సర్పంచ్ కొండమ్మతో పాటు మరో 13 మంది వైకాపా కార్యకర్తలు టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు. వీరందరికి కూడా మంత్రి కొండపల్లి పార్టీ కండువాలు వేశారు. అలాగే బొండపల్లి మండలంలోని ముద్దూరు , తమటాడ గ్రామాలకు చెందిన పలు కుటుంబాలుకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు. వీరికి కూడా పార్టీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, రాష్ట్ర నాయకులు పివివి గోపాలరాజు,వైకుంఠం ప్రదీప్‌కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3,000 మందికి అన్న సమారాధన



గజపతినగరం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : గజపతినగరం వినాయక ఆలయం వద్ద కమిటి నిర్వాహకులు ఆదివారం చేపట్టిన అన్న సమారాధన కార్యక్రమానికి సుమారు 3000 మంది భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి ఏటా గణనాధుని నిమజ్జనం అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టడం ఆనవాయితీగా వస్తున్నది.

# చీపురుపల్లి కేంద్రంగా బియ్యం మాఫియా



చీపురుపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ప్రతి పేదవాని కడుపునకి పట్టెడు అన్నం అందించి ఆకలి తీర్చాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి చీపురుపల్లి కేంద్రంగా తూట్లు పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జాతీయ ఆహార భద్రత పథకం బియ్యం పక్కదారి పట్టడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజలకు అందాల్సిన చౌక ధరల బియ్యం, వ్యాపారస్తులు మాఫియా కారణంగా పక్కదారి పడుతుండటంతో కోట్లాది రూపాయలు విలువ చేసే బియ్యం సరిహద్దులు దాటి వెళ్ళిపోతుంది. చీపురుపల్లి ప్రదాన కేంద్రంగా కొంతమంది మిల్లర్లు జరుపుతున్న ఈ అక్రమ వ్యాపారం పట్ల అటు పాలకులు గాని ఇటు ప్రభుత్వం గాని దృష్టి సారించకపోవడంతో ఇప్పటికే కోట్లాది రూపాయలు బియ్యం వ్యాపారాలు జరిగేనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో గల కొంతమంది రైస్‌మిల్లర్లు కూడా బియ్యం మాఫియాకు సహకరిస్తుండటంతో ఈ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతుందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల మెరకముడిదాం మండలం గర్భాం, బిల్లలవలస మద్యలోని జగన్న కాలనీలో కొర్లం సమీపంలో గల ఓ షెడ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 74.4బియ్యం బస్తాలు విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఘటన ఒక్కసారిగా ఈ బియ్యం మాఫియా వ్యాపారుల గట్టును రట్టు చేసిది. ఉమ్మడి జిల్లా కేంద్రమైన పార్వతీపురం నుంచి కాకినాడ పోర్టునకు లారీలో తరలిస్తున్న సుమారు 139 క్వింటాల బియ్యాన్ని గజపతినగరం వద్ద విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వమించి పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు మీద కేసులు కూడా నమోదు చేసినప్పటికీ బియ్యం మాఫియా ఆగడాలకు అదుపు లేకుండా పోతుంది. తాజాగా గుర్ల మండలం చోడవరం చెందిన ఓ వ్యాపారి నుంచి 67 క్వింటాళ్ళ పిడిఎప్ బియ్యాన్ని ఒడిశా తరలిస్తుండగా విజిలెన్స్ పట్టుకోవడం బియ్యం మాఫియా ఆగడాలకు ఈ ప్రాంతంలో నిదర్శనంగా నిలిచింది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి, పాలకుల పైరవీలు ప్రాధాన్యత నివ్వకుండా పేదలకు అందాల్సిన బియ్యాన్ని సక్రమ మార్గంలో అందజేసి అక్రమార్కుల పైన కేసులు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక నూతన కార్యవర్గ ఎన్నిక



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** మండలం, మున్సిపాలిటీ నూతన కార్యవర్గ సభ్యులతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరా టంలో భాగంగా ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, మండలస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం చేశారు. స్థానిక ఎల్లమ్మతల్లి గుడి వద్ద నియోజకవర్గ అధ్యక్షుడు సల్ల దేవరాజు, కార్యదర్శులు వెంకటరావు, లోకేష్ ఆధ్వర్యంలో ఈ కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బర్రు తులసిరావు (గౌరవ అధ్యక్షులు) బాగా మోహనరావు (గౌరవ సలహాదారుడు) మండల కమిటీ కార్యవర్గంలో కొప్పల హేమంత్ (అధ్యక్షుడు), నందూరి శ్రీను (ప్రధాన కార్యదర్శి), నందూరి రవి (ఉపాధ్యక్షులు), బడియా గణేష్ (ఉపాధ్యక్షులు), దడ్డ చంద్రశేఖర్ (సహాయ కార్యదర్శి), నందూరి చలపతి (సహాయ కార్యదర్శి), తలగాన మోహనరావు (ఉపాధ్యక్షుడు), చుక్క మోహనరావు (క్రియాశీలక సభ్యులు)గా ఎన్నుకున్నారు. దీపాల ధనలక్ష్మి (మహిళా అధ్యక్షురాలు), దడ్డ రుక్మిణమ్మ (మహిళ ప్రధాన కార్యదర్శి)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను తమ పోరాటం ద్వారా అడ్డుకుంటామన్నారు.

# కంపు కొడుతున్న ఆమదాలవలస పట్టణం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ఆమదాలవలస మున్సిపాలిటీలో పలు వార్డుల్లోని కాలువల్లో పూడిక తీయడానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేయడంతో కాంట్రాక్టర్లు పూడికతీత పనులు చేపడుతున్నారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా కాలువల్లో పూడికతీత రోడ్డుకు అడ్డంగా ఎక్కడపడితే అక్కడ పడేయడంతో పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒక క్రమ పద్ధతిలో పూడికతీత పనులు చేయకపోవడంతో ప్రజలు అవస్థలు వర్ణణాతీతం. అంతే కాకుండా షాపుల ముందు, ఇంటి ముందు ఉన్న కాలువల్లో ఆయా ఇంటి యజమానులు దగ్గరుండి సొంత ఖర్చులతో పనులు చేసుకుంటున్నారు. ఇంటి యజమానులకు కాంట్రాక్టర్లు మేము తీస్తే పలకలు బద్దలు కొడతామని, అందువల్ల మీరే తీసుకుంటే మరల కాలువ మీద ఆ పలకలు వేసుకోవచ్చని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు చెప్పడంతో ఇంటి యజమానులు తమ సొంత ఇంటి ముందున్న సిమెంట్ పలకలను సొంత ఖర్చులతో పూడికతీత పనులు చేసుకుని మరల వారే పలకలు వేసుకుంటున్నారు. కాలువల్లో తీసిన పూడికతీతను వెంటనే ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించకుండా గత మూడు రోజులు నుంచి రోడ్లు మీదే పడి ఉండడంతో దుర్వాసన రావడంతో ప్రయాణీకులతో పాటు పట్టణ ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లవల్సి వస్తోందని పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో కాలువల్లో పేరుకుపోయిన చెత్తను బయటకు తీయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ బయటికి తీసిన చెత్తను అక్కడే చాలా రోజుల నుంచి ఉంచడంతో దుర్వాసన వెదజల్లుతుందని దీని వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల నుంచి పూడికతీత పనులు చేపట్టకపోవడంతో బయటికి తీసిన చెత్త వల్ల దుర్వాసనను భరించలేకపోతున్నామని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తొలగించిన చెత్తను వెంటనే తొలగించి ప్రజలను పలు వ్యాధుల బారిన పడకుండా చూడవల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు అంటున్నారు.

# సంతబొమ్మాళిలో స్వచ్ఛతా హి సేవ ర్యాలీ




**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** మండల కేంద్రం సంతబొమ్మాళిలో నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలతో సంతబొమ్మాళిలో ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక కేజీబీవీ పాఠశాల నుంచి సంతబొమ్మాళి వలంటీర్‌ల ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి పరిసరాల పరిశుభ్రతలో భాగస్వామయ్యం అయ్యి అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞను విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తెలుగు యువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని మన ఇళ్లను శుభ్రపర్చుకునే విధంగా మన గ్రామాన్ని కూడా శుభ్రపర్చుకోవాలని తద్వారా స్వచ్ఛ భారత్‌లో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ కొయ్యాన మధు, రేవతిలతో పాటు గ్రామ యువకులు దూబ భాస్కర్, కల్లూరి శాంతారావు, కొన్న హరికృష్ణ, రాము, మన్మధ, మోహన్ తదితర యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**రాజాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** రాజాం మండల పరిధిలో ఉన్న అంతకాపల్లి గ్రామ సమీపంలో ఉన్న టేకు తోటలో ఆదివారం ఉద్దవోలు గ్రామానికి చెందిన మరడాన శివ (25) అనే యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ లభించిన ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయాన్ని మృతుడు కుటుంబ సభ్యులకు పోలీసులు తెలియపర్చగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు విషయంలో ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తలతంపరలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



**కంచిలి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** కంచిలి మండలం తలతంపర గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ కార్యక్రమం నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాళం అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని వంద రోజుల పాలనలో చేసిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించి వివిధ సమస్యలపై వినతులు తీసుకుని వాటి పరిష్కార మార్గాలను సదరు శాఖ యొక్క మండల స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, ఎంపీడీఓ, వివిధ ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, తలతంపర సచివాలయం ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం



**సరుబుజ్జిలి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రస్తుతం వంద రోజుల్లోనే ప్రజలకు సంతృప్తికర పాలన అందుతుందని కొత్తకోట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంబాల రాంబాబు మరియు రొట్టవలస గ్రామాల్లో మాజీ ఎంపీటీసీ తాడేల వెంకటరమణమూర్తి ఆదివారం ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రానికి సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్నారని తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలో సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి వంద రోజుల్లోనే మంచి ప్రభుత్వం అని ప్రజల్లో అనిపించుకుంటున్నారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేసి కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేతితో తయారు చేసిన రగ్గులలో
# 'జైపూర్ రగ్స్' ప్రపంచంలో అతి పెద్దది

**టెక్కలి, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త :** చేతితో తయారు చేసిన రగ్గుల తయారీలో జైపూర్ రగ్స్ ప్రపంచంలోనే అతిపెద్దదని, 'రగ్ ఉత్సవ్ 2024' తో మళ్లీ మీ ముందుకు వస్తున్నామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. ఇది గ్రామీణ భారతీయ హస్తకళాకారుల కళాత్మకతకు ఒక వేదిక అన్నారు. చేతితో తయారు చేసిన తివాచీలు, రగ్గులు ఈ ఉత్సవంలో ఉంటాయన్నారు. ఢిల్లీ, ముంబై, పూణే, జైపూర్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, సూరత్తో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో కలవన్నారు. గత ఏడాది ఉత్సవం అత్యుత్తమ విజయాన్ని సాధించిందన్నారు. ఆన్‌లైన్‌తో సహా భారతదేశంలోని అన్ని జైపూర్ రగ్స్ స్టోర్‌లలో పదిహేను కోట్ల విక్రయాలు చేశామన్నారు. ఈ ఏడాది యాభై కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. జైపూర్ రగ్స్ రూ. 975 కోట్ల టర్నోవర్‌తో ఉందన్నారు. పూణె, లండన్‌లలో కొత్త స్టోర్‌లను విజయవంతంగా ప్రారంభించిన అద్భుతమైన ఆర్థిక సంవత్సరం నుంచి తాజాగా జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ స్ఫూర్తితో మరోసారి హృదయాలను దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# స్వచ్ఛ భారత్‌లో మేము సైతం

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు





**వీరఘట్టం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** స్వచ్ఛ భారత్‌లో మేము సైతం అంటూ యూనియన్ బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది ముందుకు వచ్చి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ సేవా నిరతిని చాటుకున్నారు. ఆదివారం డివిజన్ కేంద్రమైన పాలకొండలో వీరఘట్టం, పాలకొండ, సీతంపేట, కొత్తూరులకు చెందిన బ్రాంచీల ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా డివిజన్ కేంద్రం పాలకొండలో అందరూ సంయుక్తంగా పలు దేవాల యాల్లో మొక్కలు నాటారు. అలాగే దేవాలయాలను వారే స్వయంగా శుభ్రపరిచారు. అంతే కాకుండా స్వచ్ఛ భారత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా ర్యాలీని కూడా చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అంటు రోగాలకు దూరంగా ఉండవచ్చునంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. వీరు బ్యాంకు ద్వారా లావాదేవీలు జరిపి ప్రజలకు సేవ చేయడమే కాకుండా స్వచ్ఛంద కార్యక్రమాల్లో కూడా పాల్గొని ప్రజల్లో స్వచ్ఛభారత్‌పై లోతుగా అవగాహనపర్చడంపై పలువురు బ్యాంక్ సిబ్బందిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రష్మీరేఖ మొహంతి, వీరఘట్టం బ్యాంక్ మేనేజర్ వృధానంద ప్రధాన్, సీతంపేట బ్యాంక్ మేనేజర్ వి.మధుబాబు, కొత్తూరు బ్యాంకు మేనేజర్ ఎ.అశోక్‌కుమార్‌తో పాటు యూనియన్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాల గోడపత్రికను ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు జరగనున్న కోటబొమ్మాళి శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తమ్మతల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించుదామని, దానికి కావల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**జలుమూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** శ్రీముఖలింగేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి ఎస్.సుబ్బారెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకున్నట్లు ఆలయ ఈఓ ప్రభాకరరావు తెలిపారు. వారితో పాటు కోట బొమ్మాళి జడ్జి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, ఎస్సై అశోక్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లికార్జున కాలనీలో భారీగా అన్నదాన కార్యక్రమం



**రాజాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** రాజాం పట్టణంలో స్థానిక మల్లికార్జున కాలనీలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భారీగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 2వేల మంది భక్తులు విచ్చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాలనీలో ఉన్న పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని పెద్దఎత్తున విజయవంతం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఉత్సవ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# చికిటి ఎమ్మెల్యేతో కలిసిన రైలు యూజర్ కమిటీ సభ్యులు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన్ సామంత్రాయ్‌ని రైలు యూజర్స్ కమిటీ ఆదివారం రాత్రి స్టేషన్‌లో కలిసింది. ఇచ్ఛాపురంలో ట్రైన్ల హాల్ట్‌కి సహకరించాలని ఇచ్ఛాపురం చికిటి నియోజకవర్గ ప్రజలకు మేలు కలుగుతుందని వివరించారు. రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగితే ఒడిషా ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. సుమారు 80 గ్రామాల ప్రజలు ఇచ్ఛాపురంస్టేషన్‌పై ఆధారపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాష్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అలీమ్‌ఖాన్, ఉల్లి రాజు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు ద్వారా
# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదం పెంచాలి



**జలుమూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** శ్రీకాకుళంలోని యూటిఎఫ్ భవన్‌లో జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల సన్నాహక సమావేశం జె.వి.వి జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రజా సైన్స్ ఉద్యమం (ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ కాంగ్రెస్) జాతీయ కమిటీ సభ్యులు జి.మురళీధర్ పాల్గొని ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జేవివి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 25న పాఠశాల స్థాయిలో జరగనున్న చెకుముకి సైన్స్ సంబరాల్లో జిల్లాలోని 30 మండలాలలో అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల్లో 25 వేల మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులతో జిల్లా విద్యాశాఖ సహకారంతో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అంతా సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్.సాయి శ్రీనివాస్, రామకృష్ణ, ఏపీ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి గోవిందరావు, ఏపీ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, చెకుముకి జిల్లా కన్వీనర్ పి.కూర్మారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు, బొడ్డేపల్లి జనార్ధనరావు, చెకుముకి సైన్స్ సంబరాల మండల కన్వీనర్లు పాల్గొన్నారు.



## 100 డేస్ ఫ్లాప్ షో...
# సూపర్ సిక్స్ తుస్

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** కూటమి వంద రోజుల పాలన ఫ్లాప్‌షోగా మిగిలిపోయిందని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ధ్వజమెత్తారు. వంద రోజుల పాలనలో అభివృద్ధి ఆరు అడుగులు వెనక్కి వెళితే అవినీతి మూడు అడుగులు ముందుకొచ్చిందని టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్‌లు విమర్శించారు. వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన వైఫల్యాలను ఎండగట్టారు. ప్రభుత్వానికి వంద రోజులు ప్రజలకు పంగనామాలనీ మంచి ప్రభుత్వం కాదని మాయా ప్రభుత్వమని, తప్పుడు హామీలతో గద్దెనెక్కిన బాబు పింఛను మినహా చేసింది ఏమీ లేదని, బుడమేరు వరద సహాయంలో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్‌లో ఒక్క పింఛన్ మినహా అమలు చేసిన రెండవ పథకం ఏదో తెలపాలన్నారు. ఖరీఫ్‌లో రైతు భరోసా 20వేలు ఇచ్చారాయని, ఉచిత ఇసుక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి ఇచ్చారాయని ప్రభుత్వాన్ని ఎండగట్టారు. చెప్పిన వాగ్దానాలను నెరవేర్చకపోగా ప్రజలను పక్కదారి పట్టించడంలో భాగంగా తిరుపతి లడ్డులో కల్తీ ఉందని డైవర్షన్ పాలిటిక్స్ చేసి హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైకాపా నాయకులు అన్నెపు రామారావు, నూక సత్యరాజు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, దుక్క రామకృష్ణ, మట్ట సింహాచలం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని వందరోజుల్లో గాడిలో పెట్టాం

## - ఇచ్చిన హామీలన్నీ అంచెలంచెలుగా నెరవేర్చుతున్నాం : మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ఐదేళ్లలో ధృతరాష్ట్ర పాలనతో 30 సంవత్సరాలు వెనక్కి తీసుకు వెళ్లి వెంటిలేటర్లపై వదిలేసిన రాష్ట్రాన్ని వంద రోజుల్లో వ్యవస్థలను గాడిలో పెట్టామని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం మండలం కొత్తపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే విపత్తులు తోడయ్యాయని వాటిని పరిష్కరిస్తూ అవాంతరాలను దాటుతూ 20 రోజులు పాటు అతలకుతలమైన విజయవాడను యధాస్థితికి తెచ్చామన్నారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి అప్పుల పాలు చేశారని, ప్రభుత్వం ఏర్పడినప్పటికీ రూ.12లక్షల కోట్లు అప్పు చేశారని, దానికి యేటా రూ.20వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు బిల్లు 1600కోట్ల రూపాయలు పెండింగ్ ఉండగా ఇటీవల వాటిని విడుదల చేశామని ఇక నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో బిల్లులు చెల్లించే కార్యక్రమం చేపడతామన్నారు. ఇక నుంచి అందరికీ సమ న్యాయం చేస్తామని సంక్రాంతి లోపల రైతులకు తమ ఖాతాల్లో పెట్టుబడి సొమ్ము జమ చేస్తామని, డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీలకు రుణాలు అందజేస్తామని, సుజలధార పథకం ద్వారా ఇంటింటికి కుళాయిలు ద్వారా మంచినీటిని అందిస్తామని, గత తెలుగుదేశం పాలనలో అమలు చేసే అన్ని పథకాలను మరల అమలులోకి తెచ్చి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డిఓ సుదర్శనదొర, మండల ప్రత్యేక అధికారి గడ్డెమ్మ, తహశీల్దార్ అప్పలరాజు, ఎంపీడీఓ ఫణీంద్రకుమార్, దేశం నేతలు శిమ్మ సింహాచలం, కోరాడ సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, వెలమల కామేశ్వరరావు, కర్రి అప్పారావు, నంబాళ రాజశేఖర్, నౌపడ రామారావు, దుబ్బ శివాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ఆమదాలవలస రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ సమీపంలో పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్‌రెడ్డి ఆదేశాల ప్రకారం గంజాయి అక్రమంగా తరలిస్తున్నారని ముందస్తు సమాచారంతో బరంపురం టు కొచ్చి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో తనిఖీలు నిర్వహించుకుని పొందూరు వరకు పోలీసులు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎస్సై కె.వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన
# 'ఎర్రన్న విద్యా సంకల్పం' గ్రూప్-2 మాక్ టెస్ట్

## - గత రెండేళ్లుగా నిర్విరామంగా కొనసాగుతున్న ప్రక్రియ
## - గ్రూప్స్ అభ్యర్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న కేంద్ర మంత్రి



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రతిభ కలిగిన గ్రూప్స్ అభ్యర్థులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రారంభించిన ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమం గత 2 ఏళ్లుగా నిర్విరామంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే వివిధ పోటీ పరీక్షలు, ఉచిత కోచింగ్ నిర్వహిస్తుండగా అభ్యర్థులు ఎప్పటికప్పుడు తమను మెరుగుపర్చుకోవడానికి మాక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నగరంలోని విద్యాధరి డిగ్రీ కళాశాలలో ఎర్రన్న విద్యా సంకల్పం గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థులకు 3వ మాక్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. ఇందులో శ్రీకాకుళం, పలాస, టెక్కలిలో నిర్వహించిన పరీక్షకు దాదాపు 250 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ 1 ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించారు. పోటీ పరీక్షల బోధనలో అపార అనుభవం కలిగిన ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి బోధన, పరీక్షల నిర్వహణలో తన వంతు సహకారం అందిస్తున్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి : కేంద్ర మంత్రి**

ఎర్రన్న విద్యా సంకల్పం గ్రూప్ 2 మాక్ టెస్ట్3 నిర్వహణ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు స్పందించారు. ఈ మేరకు ఢిల్లీ నుంచి ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు తనవంతు సహకారం ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

## దుర్గమ్మ ఘటోత్సవంతో ప్రారంభమైన
# రాజాం సారది గ్రామ దేవత సంబరాలు



**రాజాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ప్రతి రెండేళ్లకి ఒకసారి జరిగే రాజాం గ్రామదేవత సంబరాలు ఆదివారం దుర్గమ్మ ఘటోత్సవంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నెల రోజుల పాటు జరుగుతాయి. ప్రతి ఆది, మంగళ వారాల్లో దుర్గమ్మ, పురటల పోలమ్మ అమ్మవారు ఘటాలు తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తుంటారు. ఆదివారం ఉదయం 6.13 గంటలకు ముహూర్తం సమయానికి కుమ్మరివీధిలో గల అమ్మవారి వీధిలో గల అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘటం తిరువీధి ప్రారంభమైంది. ఆ సమయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణంలోని అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. పెద్ద శానాపతి దాసరి నారాయణరావు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాలవలస శ్రీనివాసరావు, నల్లా శ్రీనివాసరావు, మిగతా శానాపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఘటం తిరిగేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీంతో రాజాం పట్టణంలో గ్రామ దేవతల ఉత్సవాలు మేళ తాళాలతో భాజా భజంత్రీలతో పండగ శోభ సంతరించుకుంది. పలు వీధుల్లో పట్టణవాసులు ముగ్గులు, వేప తోరణాలు, విద్యుత్ కాంతులతో ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు.

# రికార్డుల నిర్వహణపై అప్రమత్తంగా ఉండండి : ఏపీఎం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** మహిళా స్వయం శక్తి సంఘాలు పంచ సూత్రాలు అమలులో భాగంగా అతి ముఖ్యమైన రికార్డుల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. ఆదివారం కొర్లకోట మరియు నిమ్మతొర్లాడ గ్రామాల్లో మహిళా సంఘాల పనితీరు, బుక్ కీపింగ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. తీసుకున్న పొదుపు రుణాలను సక్రమంగా చెల్లిస్తుంది లేనిది పుస్తకాలలో పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించి ప్రతి ఏడాది తప్పనిసరిగా ఆడిట్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ మామిడి చంద్రరావు, వీఓఏ వనజాక్షి, శారద తదితరులు పాల్గొన్నారు.

23-9pg10exET.qxd OK:23-9pg10exET.qxd 1/1/02 7:44 AM Page 1





# బంగ్లాదేశ్‌పై భారత్ విక్టరీ

## తొలి టెస్ట్‌లో 280 పరుగులతో ఘన విజయం

### 27 నుండి కాన్పూర్‌లో రెండో టెస్ట్ మ్యాచ్

**ఢిల్లీ:** సొంత గడ్డ మీద తొలి టెస్టులో బంగ్లాదేశ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. చెన్నైలోని చెపాక్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 280 పరుగుల తేడాతో టీమిండియా చేతిలో బంగ్లాదేశ్ చిత్తుచిత్తుగా ఓటమిని చవిచూసింది. ఆదివారం 515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా జట్టు 234 పరుగలకు ఆలౌట్ అయి వెనుదిరిగింది. దీంతో భారత్ 280 పరుగుల ఆధిక్యంతో విజయం కైవసం చేసుకుంది. ఇక బంగ్లాదేశ్ కెప్టెన్ షాంట్ 82 పరుగలతో హాఫ్ సెంచరీ సాధించగా, టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు పడగొట్టాడు రవీంద్ర జడేజా 3 వికెట్లు, బుమ్రా 1 వికెట్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన టీమిండియా ఆలౌ రౌండర్లు అశ్విన్, జడేజా చెలరేగి ఆడటం వల్ల 376 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత భారత్ పేసర్ల ధాటికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగలకే కుప్పకూలింది. తర్వాత శుభమన్ గిల్, రిషబ్ పంత్‌లు సెంచరీలతో కదం తొక్కడడంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌ను 4 వికెట్లు నష్టానికి 287 పరుగుల స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. రెండు టెస్టుల సిరీస్‌లో రోహిత్ సేన 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆరంభంలో కొంచెం వెనకంజ వేసినట్లు కనిపించిన టీమిండియా అద్భుతంగా పుంజుకుని కేవలం మూడున్నర రోజుల్లోనే టెస్టు మ్యాచ్‌ను ముగించింది. 515 పరుగులు భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ భారత్ స్పిన్నర్ల ధాటికి 234 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 158 పరుగలతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేవ్ మరో 76 పరుగులు జోడించి మిగిలిన 6 వికెట్లను కోల్పోయింది. నాలుగో రోజు ఆట ఆరంభంలో బంగ్లాదేవ్ పతనాన్ని షకీబ్ అల్ హాసన్‌తో కలిసి కెప్టెన్ షాంటో కాసేపు అడ్డుకోగలిగాడు. వీరిద్దరూ 5 వికెట్‌కు 48 పరుగులు జోడించారు. అశ్విన్ రాకతో బంగ్లాదేశ్ పని అయిపోయింది. సెంచరీతో బంగ్లాను దెబ్బ తీసిన అశ్విన్ బంతితోనూ చుక్కలు చూపించాడు. ఇక బాంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ షాంటో 82 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. జాకీర్ హసన్ 33 పరుగులు, షాద్మన్ 35 పరుగులు, షకీబ్ అల్ హసన్ 25 పరుగులు చేశారు. అటు బ్యాట్‌తోను, మరోపక్క బంతితోనూ అదరగొట్టిన అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా రెండో టెస్టు ఈ నెల 27వ తేదీ నుండి కాన్పూర్ వేదికగా జరగనుంది.

## సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ కీలక విజయం

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్‌లీగ్ (ఐఎస్ఎల్)-2024 లోర్నీలో జెంషెడ్‌పూర్ ఎఫ్‌సీ కీలక విజయాన్ని నమోదు చేసింది. జెంషెడ్‌పూర్‌లో జరిగిఇన మ్యాచ్‌లో జెంషెడ్ పూర్ ఎఫ్‌సీ జట్టు 3-2గోల్స్ తేడాతో ముంబై సిటీ ఎఫ్‌సీని ఓడించింది. జెంషెడ్ పూర్ తరపున 36వ నిముషంలో జె ముర్రే, 44వ, 50వ నిముసాల్లో జేవీ హెర్నాండెజ్ గోల్స్‌నమోదుచేశారు.ముంబై ఆటగాళ్లలో ఎస్ కరేలిస్ 18వ నిము షంలో, వాన్‌నీఫ్ 77వ నిముషంలో గోల్స్‌సాధించారు. ఇకకోల్‌కతాలో మొహమ్మ దాస్ స్పోర్టింగ్ క్లబ్, ఎఫ్‌సీ గోవా మధ్య జరిగిన మరో మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. మొహమ్మదాస్ తరపున 66వ నిముషంలో పెనాల్టీ ద్వారా ఎ గోమెజ్ గోల్ కొట్టగా, గోవా ఆటగాళ్లలో ఎ సాధికు 90+4తో ఏకైక గోల్ సాధించాడు.

## హాంగ్జౌ, చెంగూ టెన్నిస్ టోర్నీల్లో సెమీ ఫైనల్స్‌కు భారత్

**ఢిల్లీ:** టెన్నిస్ టోర్నీల్లో భారత్ దూసుకెళుతోంది. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటీపీ) టోర్నీ హాంగ్జౌ ఓపెన్ టెన్నిస్ డబుల్స్‌లో సెమీస్‌లోకి అడుగు పెట్టింది. హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్లో నెడుంజెళియన్-ప్రశాంత్ 6-7 (4/7), 7-6 (8/6), 10-8తో రెండో సీడ్ బ్రిటన్‌కు చెందిన జులియన్ కాశ్-లాయిడ్ గ్లాస్‌పూల్ జోడీపై చెమటోడ్చి గెలిచారు. మ్యాచ్ ప్రారంభం నుండి పోటాపోటీగా జరిగిన ఈ పోరులో టై బ్రేక్‌కు దారి తీసిన తొలి సెట్‌ను భారత్ ద్వయం కోల్పోయింది. తర్వాత రెండో సెట్‌లో తమ కన్నా మెరుగైన ర్యాంకు జంటతో ధీటుగా పోరాటం చేసింది. వరుసగా ఈ సెట్ కూడా టై బ్రేక్ వరకూ వెళ్లినా భారత్ జోడీ ఈ సెట్‌లో ఎలాంటి పొరపాట్లకు తావ్వికుండా గెలిచి పోటీలో నిలిచింది. నిర్ణయక మూడో సెట్‌లోనూ ఇరు జోడీలు ఏ మాత్రం తగ్గ లేదు. నువ్వానేనా అన్నట్లు ప్రతీ పాయింట్ కోసం శ్రమించాయి. చివరకు భారత్ ద్వయం 10-8తో గెలిచి ఊపిరి పీల్చుకుంది. రెండు గంటల పాటు ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. సెమీస్‌లో మూడో సీడ్ ఉరుగ్వేకు చెందిన ఎరియెల్ బెహర్-అమెరికాకు చెందిన రాబర్ట్ గెలొవే జంటతో భారత్ ద్వయం తలపడనుంది. కాగా ఎటీపీ టోర్నీ చెంగ్డూ ఓపెన్‌లో మరో భారత్ డబుల్స్‌నఆటగాడు యూకీ బాంబ్రీ సెమీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. యూకీ బాంబ్రీ-ఫ్రాన్స్ ప్లేయర్ అల్బానో ఒలివెట్టి జోడీ చక్కని పోరాట పటిమతో తమకన్నా మెరుగైనా ర్యాంకింగ్ ప్లేయర్లను ఖంగుతినిపించింది.

పురుషుల డబుల్స్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ-ఒలివెట్టి జంట 5-7, 6-3, 12-10తో ఈక్వెడార్‌కు చెందిన గాంజూలో ఎస్కోబార్-డీగో హిదాల్గో జోడీపై చెమటోడ్చి గెలిచింది. ఆరంభ సెట్‌లో వెనకబడిన భారత్-ఫ్రాన్స్ ద్వయం రెండో సెట్‌లో అసాధారణ ఆటతీరుతో ఈక్వెడార్ జంటకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా సెట్‌ను కైవసం చేసుకుంది. కీలకమైన ఆఖరి సెట్ ఊహించని విధంగా సాగింది. ఇరు జోడీలు ధీటుగా ఆడటంతో ప్రతీ పాయింట్ కోసం పెద్ద పోరాటం తప్ప లేదు. చివరకు 12-10తో యూకీ బాంబ్రి జోడీ సెట్‌తో పాటు, మ్యాచ్ గెలిచింది. ఇక సెమీ ఫైనల్లో భారత్-ఫ్రాన్స్ జోడీ రెండో సీడ్ క్రోయేషయాకు చెందిన ఇవాండ్ డొడిగ్-బ్రెజిల్‌కు చెందిన రాఫెల్ మాటోస్ జంటను ఎదుర్కొంటుంది.

# ప్రత్యర్థులకు సెంచరీల టెర్రర్

## దడ పుట్టిస్తున్న టీమిండియా

### 74 పాయింట్లతో భారత్ మొదటి స్థానం!



**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు ఎంతో దూరంలో లేదు. తాజాగా టీమిండియా ఫైనల్స్‌కు చేరుకునేందుకు సొంత గడ్డపై బాంగ్లాదేశ్‌తో పోరాడుతోంది. ఇందులో టిమిండియా బ్యాటర్లు సెంచరీలతో ప్రత్యర్థులకు దడ పుట్టిస్తోంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి సంబంధించిన పాయింట్ల పట్టికలో టీమిండియా 74 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. భారత్ ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, అందులో 6 గెలిచి, 2 ఓడిపోగా, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025ఫైనల్‌ను ఆడాలనుకుంటే, అది నిరంతరం బాగా రాణించాల్సి ఉంటుంది. ఈక్రమంలో బ్యాట్స్‌మెన్స్ నుండి సెంచరీ ఇన్నింగ్స్‌లు కూడా ఆశిస్తున్నారు. ఇప్పటి వరకూ ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్‌లోఓ అత్యధిక సెంచరీలు చేసిన ఐదుగురు టీమిండియా బ్యాటర్ల గురించి తెలుసుకుంటే రోహిత్ శర్మ ముందున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున త్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నిలిచాడు. 2019 నుండి ఇప్పటి వరకూ 33 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 56 ఇన్నింగ్స్‌ల్లో 9 సెంచరీలు సాధించాడు. అతను 48.35 సగటుతో 2563 పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై సెంచరీ చేసిన తర్వాత, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, మయాంక్ అగర్వాల్ కంటే శుభ్‌మన్ గిల్ ముందున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 5 సెంచరీలు సాధించి రెండో స్థానానికి చేరుకున్నాడు. 2020 నుండి గిల్ 26 మ్యాచ్‌లలో 48 ఇన్నింగ్స్‌లలో 37.46 సగటుతో 1611 పరుగులు చేశాడు. ఈ ఏడాది ఐదు సెంచరీల్లో మూడు సెంచరీలను శుభ్‌మన్ సాధించాడు. అలాగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో మయాంక్ అగర్వాల్ మూడో స్థానంలో ఉన్నాడు. మయాంక్ 2019 నుండి 2022 వరకూ భారత్ తరపున 4 సెంచరీలు చేశాడు. ఈ కాలంలో అతను 19 మ్యాచ్‌లు ఆడాడు. అతను వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రికార్డుల్లో 39.18 సగటుతో 1293 పరుగులు చేశాడు. అయితే పేలవమైన ఫామ్ కారణంగా టీమిండియాలో స్థానం కోల్పోయాడు. కాగా బంగ్లాదేశ్‌పై సెంచరీ చేయడంలో రిషబ్ పంత్ ఈ జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. 2019 నుండి ఇప్పటి వరకూ 25 టెస్టులు ఆడిన రిషబ్ 43 ఇన్నింగ్స్‌ల్లో 1723 పరుగులు చేశాడు. అతని పేరిట 4 సెంచరీలు నమోదయ్యాయి. చాలా కాలం తర్వాత పంత్ టీమిండియా తరపున టెస్టుల్లోకి వచ్చాడు. కాగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించాడు. కోహ్లీ 37 మ్యాచ్‌లు ఆడిన 62 ఇన్నింగ్స్‌ల్లో 4 సెంచరీలతో సహా 2258 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని వ్యక్తిగత స్కోరు 254 పరుగులుగా నిలిచింది. టీమిండియా తరపున వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో అత్యధిక సెంచరీలు సాధించిన వ్యక్తుల జాబితాలో కోహ్లీ ఐదో స్థానంలో ఉన్నాడు.



# ఫిడె చెస్ ఒలింపియాడ్‌లో భారత్‌కు స్వర్ణం

## దేశానికి తొలిసారి స్వర్ణం అందించిన గుకేశ్ టీం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్-2024లో భారతన స్వర్ణ చరిత్ర లిచంచింది. ఒలింపిక్స్ తరహాలో జరిగే ఫిడె చెస్ ఒలింపియాడ్‌లో దేశానికి తొలిసారి స్వర్ణం అందించారు. హంగేరీలోని బుడా పెడాపెస్ట్‌లో ఆదివారం జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్ ఓపెన్ విభాగంలో భారత బృందం పసిడి కాంతులు విరజిమ్మింది. నల్ల పావులతో ఆడిన గ్రాండ్ మాస్టర్ డి గుకేశ్ రష్యా ఆటగాడు వ్లాదిమిర్ ఫెడోసీవ్‌పై అద్భుత విజయంతో దేశానికి బంగారు పతకం సాధించి పెట్టాడు. ఈ టోర్నీలో గుకేశ్‌తో పాటు, ఎ అర్జున్, ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతీ, పి హారికృష్ణ, శ్రీనాథ్ నారాయణన్ (కెప్టెన్)లతో కూడిన బృందం అద్భుతంగా రాణించింది. రెండేండ్లకు ఒకసారి జరిగే ఈ టోర్నీలో 2022లో కాంస్యంతో సరిపెట్టుకున్న భారత్‌కు ఈ సారి స్వర్ణం దక్కడం గమనార్హం. 2014లోనూ ఇండియా కంచు పతకాన్ని సాధించింది.2014లోనూ ఇండియా కంచు పతకాన్ని దక్కించుకుంది. కాగా భారత్ గ్రాండ్ మాస్టర్లు ఏళ్ల తరబడి పోటీ పడుతున్నా అందని ద్రాక్షగానే ఉన్న బంగారు పతకం ఎట్టకేలకు దక్కే అవకాశం వచ్చింది.ఈ చెస్ ఒలింపియాడ్‌లో ఆరంభం నుండి అద్భుత ప్రదర్శన కనపరుస్తున్న భారత్ పురుషుల జట్టు 10 రౌండ్ల తర్వాత అజేయంగా అగ్రస్థానంలో నిలిచింది. గ్రాండ్ మాస్టర్ అర్జున్ కీలకమైన ఆఖరి పోరులో విజయం సాధించాడు. దీంతో అర్జున్, దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతి, హారికృష్ణలతో కూడిన భారత్ బృందం మరో రౌండ్ మిగిలి ఉండగానే పసిడి దిశగా మరో అడుగు ముందుకు వేసింది. ఇప్పటి వరకూ ఆడిన 10 రండ్లలో 9 రౌండ్లలో విజేతగా భారత్ నిలిచింది. ఒక్క 9వ రౌండ్‌లో మాత్రం ఉజ్బెకిస్థాన్ భారత్ టీమ్‌ను డ్రాలతో నిలువరించింది. దీంతో ఈ మ్యాచ్ 2-2తో టై గా ముగిసింది. తాజాగా జరిగిన 10వ రౌండ్‌లో భారత్ ఆటగాళ్లు 2.5-1.5తో అమెరికాను ఓడించారు. గుకేశ్ ఫాబియానో కరువానాపై గెలిచి మంచి ఆరంభం ఇచ్చాడు. కానీ తర్వాత మ్యాచ్‌లో ప్రజ్ఞానంద, వెస్లి సో చేతిలో ఓడిపోవడంతో స్కోరు సమమైంది. ఈ దశలో విదిత్ గుజరాతి లెవాన్ అరోనియన్‌తో గేమ్ డ్రా చేసుకోవడంతో మరోసారి 1.5-1.5 వద్ద మళ్లీ స్కోరు టై అయింది. కీలకమైన నాలుగో మ్యాచ్‌లో బరిలోకి దిగిన అరుజన్, లినియార్ పెరెజ్‌పై గెలుపొందడంతో భారత్ ఈ టోర్నీలో 9వ విజయాన్ని సాధించింది. ఇక 10 రౌండ్ల తరార్వత 19 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో నిలవగా చైనా ప్రస్తుతం 17 పాయింట్లతో ఉంది. చివరి రౌండ్‌లో భారత్ గెలవడంతో స్వర్ణ పతకం లభించింది.

# ఈ వారం మార్కెట్ మంత్రాంగం


**ముంబై, సెప్టెంబర్ 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం ఎలా ఉంటాయనే అనుమానాలు దేశీయ ఇన్వెస్టర్లలో కొనసాగుతోంది. వాస్తవానికి దేశీయంగా ఎలాంటి పెద్ద పరిణామాలు లేక పోయినా, ఈ వారం స్టాక్ మార్కెట్ల దిశను గ్లోబల్ ట్రెండ్, విదేశీ ఇన్వెస్టర్ల కార్యకలాపాలు నిర్ణయిస్తాయి. నెలవారీ డెరివేటివ్స్ కాంట్రాక్టుల సెటిల్‌మెంట్ కారణంగా ఈ వారం మార్కెట్లో కొంత ఒడుదుడుకులు కనిపించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గతవారం యుఎస్ సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ



రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన భారతీయ స్టాక్ మార్కెట్లు గత వారం రికార్డుస్థాయిలో పెరిగాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త రికార్డు స్థాయిలకు చేరుకోవడంతో పాటు ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.6 లక్షల కోట్లు పెరిగింది. చారిత్రాత్మకంగా అమెరికాలో వడ్డీరేట్ల తగ్గింపు వర్ధమాన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపిందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెచ్ సంతోష్ మీనా అన్నారు. ప్రపంచ ఇన్వెస్టర్లలో భారత్ ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా అవతరించిందన్నారు. ఈ వారంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దూకుడుగా కొనుగోళ్లు జరిపారన్నారు. గడచిన శుక్రవరం ఒక్కరోజునే భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐలు రూ.14వేల కోట్లకుపైగ పెట్టుబడులు పెట్టారు. ఈ వారం మార్కెట్లకు మార్గనిర్దేశం చేసే ప్రధాన ఈవెంట్స్ లేనప్పటికీ, యుఎస్ స్థూల ఆర్థికడేటా మార్కెట్‌కు ముఖ్యమైనదిగా ఉంటుంది. దేశీయ సంస్థాగత ప్రవాహాలను కూడా నిశితంగా పరిశీలించడంతో పాటు, భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు ఒక ముఖ్యమైన అంశంగా కొనసాగుతాయని మీనా అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మార్కెట్‌పై భౌగోళిక రాజకీయ ప్రమాదాల ప్రభావం కనిపించనప్పటికీ ఇది మార్కెట్‌కు పెద్ద ముప్పును కలిగిస్తుందని మీనా పేర్కొన్నారు. డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ కారణంగా మార్కెట్లో అస్థిరత ఉండవచ్చని అన్నారు. మార్కెట్ నెమ్మదిగా పురోగమిస్తోందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ్ ఖేమ్కా పేర్కొన్నారు. బలమైన ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు, ఆరోగ్యకరమైన దేశీయ స్థూల కారకాలు, యుఎస్ ఆర్థికవ్యవస్థలో మందగమనం గురించి తగ్గుతున్న ఆందోళనల కారణంగా ఈ వారం సానుకూల మొమెంటమ్ కొనసాగుతుందని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం కదలికలు, అంతర్జాతీయ చమురు బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ ధరల్లో హెచ్చుతగ్గులు కూడా మార్కెట్ దిశను ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

## మార్కెట్లో ఐపిఒల సందడి..

**ముంబై, సెప్టెంబర్ 22:** ఐపిఒల సందడి వచ్చే వారం కూడా కొనసాగనుంది. 11 ఐపిఒలు వచ్చే వారం సబ్‌స్క్రిప్షన్‌కు రానుండగా, 14 కంపెనీలు స్టాక్ ఎక్చేంజీల్లో లిస్ట్ కానున్నాయి. ఈ 11కంపెనీలు మార్కెట్ నుంచి రూ.900 కోట్లను సమీకరించనున్నాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన మన్బా ఫైనాన్స్ రూ.151 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపిఒకు వస్తోంది. సెప్టెంబర్ 23న ప్రారంభమై 25న ముగుస్తుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ధరల శ్రేణి రూ.114-120గా కంపెనీ నిర్ణయించింది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.45.25 కోట్లను సమీకరించింది. ఐపిఒద్వారా రూ.1.25 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది. కెఆర్ఎన్ హీట్ ఎక్చేంజర్ అండ్ రిఫ్రిజిరేటర్ సైతం 342 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు వస్తోంది. సెప్టెంబరు 25న ప్రారంభమై సెప్టెంబర్ 27న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.209-220గా కంపెనీ నిర్ణయించింది. డబ్ల్యూఒఎల్ త్రిడి ఇండియా ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభం కానుంది. 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.142-150గా కంపెనీ నిర్ణయించింది. త్రిడి ప్రింటింగ్ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన ఈ కంపెనీ, రూ.25.6 కోట్ల నిధులను సమీకరించనుంది. రాపిడ్ వాల్వ్స్ ఐపిఒ సెప్టెంబర్ 23-25 తేదీల్లో సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. రూ.3041 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.210-222. టెక్ఎరా ఇంజినీరింగ్ రూ.31కోట్లు, యునిలెక్స్ కలర్స్ అండ్ కెమికల్స్ రూ.15.09 కోట్లు, థింకింగ్ హ్యాట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సొల్యూషన్స్ రూ.15.09 కోట్లు ఐపిఒలు సెప్టెంబర్ 25న ప్రారంభం కానున్నాయి. ఇక ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో సాజ్ హోటల్స్ రూ.27.63 కోట్లు ఐపిఒ సెప్టెంబర్ 27న ప్రారంభం కానుంది.




## వాణిజ్యం

## భారత్‌లో పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** యుపిఐ ఐడిలు లేదా ఫోన్ నంబర్‌ల వంటి ప్రత్యేక ఐడెంటిఫైయర్‌లను ఉపయోగించి వినియోగదారులు డబ్బును బదిలీ చేయగల మొబైల్-ఫస్ట్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. బిల్లు చెల్లింపులు, క్యూఆర్ కోడ్ ఆధారిత లావాదేవీలు, థర్డ్-పార్టీ యాప్‌లతో అనుసంధానం చేయడంతో సహా కేవలం డబ్బు పంపడమే కాకుండా అనేక రకాల ఆర్థిక సేవలకు యుపిఐ మద్దతు ఇస్తుంది. ఐఎంపిఎస్ గ్రహీత ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఉపయోగించి బ్యాంకు ఖాతాల మధ్య డబ్బును బదిలీ చేయడానికి ప్రాథమికంగా రూపొందించారు. ముఖ్యంగా యుపిఐ పీర్-టు-పీర్ లావాదేవీల కోసం సులభంగా ఉంటుంది. నగదు బదిలీకు ఖాతా నంబర్లు లేదా ఐఎఫ్ఎస్‌సి కోడ్‌ల వంటి సంక్లిష్ట వివరాలను నమోదు చేయాల్సిన అవసరం లేదు. డబ్బు బదిలీకు ఐఎంపిఎస్ మరింత అధికారికం, తరచుగా వివరణాత్మక సమాచారం అవసరం. సాధారణంగా యుపిఐ ప్రతి లావాదేవీకి రోజువారీ లావాదేవీ పరిమితి రూ.లక్ష వరకు ఉంటుంది. అయితే ఐఎంపిఎస్ రోజువారీ లావాదేవీ పరిమితులు సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. ఐఎంపిఎస్ ద్వారా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు బదిలీ చేయవచ్చు. యుపిఐ ఐడీలన్నీ ప్లాట్‌ఫారమ్‌లు, బ్యాంక్‌లలో పని చేస్తాయి. అంటే వినియోగదారులు గ్రహీతకు సంబంధించిన బ్యాంకు ఖాతా నంబర్ తెలుసుకోవాల్సిన అవసరం లేదు. ఐఎంపిఎస్ బదిలీలు నిర్దిష్ట బ్యాంకు ఖాతాకు మాత్రమే చేస్తారు. అందువల్ల ఐఎంపిఎస్ ద్వారా నగదు బదిలీకు బ్యాంకు వివరాలు అవసరం. యుపిఐ లావాదేవీల్లో చాలా వరకు ఉచితంగా లేదా వ్యాపారులకు తక్కువ ఛార్జీలతో ఉంటాయి. అయితే ఐఎంపిఎస్ లావాదేవీలకు బ్యాంకు, లావాదేవీ మొత్తాన్ని బట్టి ఛార్జీలు సాధారణంగా తక్కువగా ఉండవచ్చు.



## ఎఫ్‌డి పెట్టుబడిదారులకు అలర్ట్..

**ముంబై, సెప్టెంబరు 22:** బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలకు ప్రజల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. డబ్బులు పెట్టుబడి పెట్టడానికి అత్యంత నమ్మకమైన మార్గాలుగా వాటిని భావిస్తారు. నిర్ణీత కాలానికి వడ్డీతో అసలు తీసుకునే అవకాశం, డబ్బులకు పూర్తి భద్రత ఉండడం దీనికి ప్రధాన కారణం. ఎఫ్‌డిలపై వడ్డీరేట్లు బ్యాంకుల వారీగా మారుతూ ఉంటాయి. సీనియర్ సిటిజన్లకు సాధారణ ఖాతాదారుల కంటే ఎక్కువ వడ్డీ అందిస్తాయి. అయితే ఎస్‌బిఐ, ఐడిబిఐ, ఇండియన్ బ్యాంకులకు సంబంధించిన ప్రత్యేక ఎఫ్‌డిలలో పెట్టుబడి పెట్టే గడువు సెప్టెంబర్ 30తో ముగియనుంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐడిబిఐ, ఇండియన్ బ్యాంకు అందించే ప్రత్యేక వడ్డీరేట్లు, నిర్దిష్ట కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీ. ఆ తర్వాత ఈ పథకాలను ఆపివేయనున్నారు. వీటి ద్వారా 300 నుంచి 444 రోజుల కాలవ్యవధిలో యేడాదికి 7.05 నుంచి 7.35 శాతం వరకు వడ్డీ లభిస్తుంది. సురక్షితమైన, రాబడి కోరుకునే వారికి ఇది మంచి అవకాశం. ఇవి సాధారణ వడ్డీరేట్ల కంటే ఎక్కువ ఆఫర్ చేస్తాయి. ఐడిబిఐ బ్యాంకులో ఉత్సవ్ ఎఫ్‌డి పథకం అందుబాటులో ఉంది. దీనిలో 300, 375, 444, 700 రోజుల కాలవ్యవధికి డబ్బులు ఇన్వెస్ట్ చేయవచ్చు. సీనియర్ సిటిజన్లకు యేడాదికి 7.55 నుంచి 7.85శాతం వడ్డీ లభిస్తుంది. సాధారణ, ఎన్ఆర్ఇ, ఎన్ఆర్వో కేటగిరీలో పెట్టుబడి పెట్టేవారు యేడాదికి 7.05 నుంచి 7.35 శాతం వడ్డీని పొందవచ్చు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో అమృత్ కలాష్ అనే ఎఫ్‌డి పథకం అమలవుతోంది. దీనిలో 400 రోజుల కాల వ్యవధిలో పెట్టుబడి పెట్టాలి. సీనియర్ సిటిజన్లకు 7.10 నుంచి 7.60 శాతం వరకూ వడ్డీ రేటు అందిస్తున్నారు. ఇండియన్ బ్యాంకులో ఐఎన్డీ సుప్రీం, ఐఎన్డీ సూపర్ అనే ప్రత్యేక ఎఫ్‌డిలు అమలవుతున్నాయి. సుప్రీం పథకంలో 300 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లకు 7.05 శాతం వడ్డీరేటును అందిస్తున్నాయి. సూపర్‌కు సంబంధించి 400 రోజుల కాలవ్యవధిపై 7.25 శాతం వడ్డీరేటు ఇస్తున్నారు.



## 'ఇవి' రంగంలోకి టాటా ఎంట్రీ..

**ముంబై, సెప్టెంబర్ 22:** ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో ఇటీవల కాలంలో కొత్త పుంతలు తొక్కుతుంది. ఈ నేపథ్యంలో అన్నికంపెనీలు తమ హవా చూపేందుకు ఇవి రంగంలో అడుగుపెడుతున్నాయి. అయితే భారత దేశ కంపెనీ అయిన టాటా గ్రూప్ కూడా ఇవి రంగంలోకి అడుగుపెట్టనుంది. టాటా గ్రూప్ కంపెనీ స్ట్రైడర్ సైకిల్ వోల్టిక్ ఎక్స్, వోల్టిక్ గో అనే రెండు కొత్త ఎలక్ట్రిక్ సైకిళ్ల మోడళ్లను విడుదల చేసింది. ఈ రెండు సైకిళ్లపై ప్రస్తుతం 16శాతం వరకు తగ్గింపును అందిస్తుంది. వాయుకాలుష్యంతోపాటు పట్టణ ట్రాఫిక్‌రద్దీ నేపథ్యంలో ఈఇ-సైకిళ్ల కచ్చితంగా ప్రజలను ఆకట్టుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. టాటా స్ట్రైడర్‌కు సంబంధించిన వోల్టిక్ ఎక్స్ ప్రారంభ ధర రూ.31, 495. ఈ రెండు సైకిళ్లు 48వి స్ప్లాష్ ప్రూఫ్ బ్యాటరీతో వస్తున్నాయి. అందు వల్ల ఇ-సైకిళ్లు కేవలం మూడు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతాయి. అలాగే ఒక్కోఛార్జ్‌కు 40కిలోమీటర్ల పరిధిని అందిస్తాయి. ముఖ్యంగా ఈ సైకిల్ వోల్టిక్ జిఒ ఫ్రేమ్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. ఇది రైడర్‌లకు సౌకర్యాన్ని, సౌలభ్యాన్ని అందిస్తుంది. వోల్టిక్ ఎక్స్ మౌంటేన్ బైక్-శైలి డిజైన్‌తో వస్తుంది. ఇది పట్టణ ప్రయాణాలతో పాటు తేలికపాటి ఆఫ్-రోడ్ అడ్వెంచర్‌లకు అనువైనది. ఈ రెండు మోడళ్లలో డ్యూయల్ డిస్క్ బ్రేక్‌లు ఉన్నాయి. ఇ-బైక్‌ల జనాదరణ పెరగడంతో పాటు సాంప్రదాయ సైక్లింగ్ అనుభవాన్ని అందించే ఈ సైకిళ్లు పర్యావరణ అనుకూల రవాణా మార్గాన్ని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త ఇ-బైక్ మోడల్స్ వోల్టిక్ ఎక్స్, వోల్టిక్ గో సైకిళ్లు పట్టణ ప్రయాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించామని టాటా ప్రతినిధులు చెబుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.